25-12Pg1exHNMWJQEB.qxd:25-12Pg1exHNMWJQEB.qxd 1/1/02 6:21 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం




fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 324 పేజీలు: 16 వెల: 6.50

# ఆర్డీఎస్ఎస్ పనులు ముమ్మరం



వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యం

ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి,డిసెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడీసీఎల్ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లో వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యతనివ్వాలని ఎస్పీడీసీఎల్ సిఎండి శివ శంకర్ లోతేటి సూచించారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 45 వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేయడం జరిగిందని, ఈ డిసెంబర్ 31వ తేదీలోగా మరో 5 వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులను విడుదలచేయడం ద్వారా 50 వేల సర్వీసుల మార్కును చేరుకోవాలని అధికారులకు సూచించారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డిఎస్ఎస్) పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద అభివృద్ధి పనులను త్వరితగతన పూర్తి చేయడం ద్వారా వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా రూఫ్ టాప్ సోలార్ సిస్టంపై వినియోగదారుల్లో అవగాహనను పెంపొందించాలని శివశంకర్ సూచించారు. కేవలం ఎస్సీ,ఎస్టీ గృహ వినియోగదారులకు మాత్రమే కాకుండా, ఎస్సీ ఎస్టీయేతర వినియోగదా రులు కూడా సోలార్ విద్యుత్ వైపు మొగ్గు చూపే విధంగా అధికారులు ప్రణాళికను రూపొం దించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి. అయూబ్ ఖాన్, కే.గురవయ్య, కే. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, కె. ఆదిశేషయ్య, పీహెచ్ జానకిరామ్, ఎం. మురళి కుమార్, పి. సురేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.




## ఎల్‌వీఎం-3 ఎం6 రాకెట్‌ద్వారా నాలుగో ప్రయోగం కూడా సక్సెస్

### అమెరికాకు చెందిన ఉపగ్రహం రోదసిలోకి

### వాణిజ్య ప్రయోగాలకు రాచబాట వేసిన ఇస్రో

**సూళ్లూరుపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త:** ఇస్రో అంతరిక్ష ప్రయోగాల్లో మరో భారీ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించి సత్తా చాటింది. ఎల్‌విఎం3-ఎం6 రాకెట్‌ద్వారా అమెరికాకు చెందిన వాణిజ్య ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2ను నిర్దేశించిన కక్ష్యలోకి ప్రవేశపెట్టి మరోసారి గగనతలంలో కీర్తిపతాకం ఎగుర వేసింది. బుధవారం శ్రీహరి కోటలోని రెండవప్రయోగ వేదికనుంచి 8.55.30 నిమిషాలకు నిప్పులుచెరుగుకుంటూ ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ నింగికి ఎగిసింది. షార్‌లోని శాస్త్రవేత్తలు, సందర్శకుల కరతాళ ధ్వనుల మధ్య రాకెట్ గమ్యస్థానం వైపు దూసుకెళ్లింది. నింగిలోకి >>2

# పిపిపి విధానంపై ముందుకే

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు నాణ్యమైన మెడికల్ విద్యను, వైద్యాన్ని అందించే విషయంలో ఎక్కడా రాజీ పడేది, వెనక్కి తగ్గేది ఉండదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వైద్యా రోగ్యశాఖపై సచివాలయంలో బుధవారం సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా పీపీపీ విధా నంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశ వ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందు కువెళ్లాలని సీఎం అధి కారులకు సూచించారు.



పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

కేంద్ర మార్గదర్శకాల ప్రకారం విజిఎఫ్‌కు నిర్ణయం

ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం

వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

**పీపీపీలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్:** సమీక్ష సందర్భంగా పీపీపీ విధానంలో ఆసుపత్రులు, మెడికల్‌కాలేజీల నిర్మాణం, మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వ సూచనలను, మార్గదర్శకాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వశాఖ ద్వారా పలు విధానపరమైన ఆర్థికసహాయ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద సామాజిక-ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీపీపీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించే ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం సూచించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా వైద్యరంగంలో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఇచ్చే 60శాతం ఆర్థిక మద్దతులో చెరో 30శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. వీజీఎఫ్ >>2

## గ్రామాల్లోను అన్న క్యాంటీన్లు

### సంక్రాంతి నుంచి ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా ఏపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఒకేసారి 70 అన్న క్యాంటీన్లు ప్రారం భించనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం వివిధదశల్లో ఉన్న క్యాంటీన్ల నిర్మాణ పనులు జనవరి 10లోగా పూర్తి చేయనుండగా, జనవరి 13నుంచి 15మధ్య క్యాంటీన్లు ప్రారంభించే >>2

## గిరిజన ప్రాంత ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా మందులు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** మారుమూల గిరిజన ప్రాంతాలకు అత్యవసర వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ "రెడ్ వింగ్" సంస్థతో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా దూరప్రాంతాల్లోని ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా మందులు, >>2

## పాస్టర్లకు క్రిస్మస్ కానుక

### 8,418 మందికి రూ.50.50కోట్లు విడుదల

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూక్

**విజయవాడ డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్లకు కూటమి ప్రభుత్వం క్రిస్మస్ కానుకను అందించింది. మైనార్టీశాఖా మంత్రి ఫరూక్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.క్రైస్తవ సోదరులకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయం తెలుపుతూ క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పాస్టర్లకు నెలవారీ అందించే గౌరవవేతనాలను జమ చేసింది. 24వ తేదీ సాయంత్రంలోపు గౌరవ వేతనాలు చెల్లిస్తామని సెమీ క్రిస్మస్ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రంలోని 8,418 మంది పాస్టర్లకు గౌరవ వేతనం నిధులు బుధవారం విడుదలచేశారు. 2024డిసెంబర్ నుంచి ఈ ఏడాది నవం బర్‌వరకు మొత్తం రూ.50,50,80,000ను రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల ఖాతాలో వేసింది. >>2



25-12pg2exHMNWJQE.qxd:25-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1





రాకెట్ ప్రయోగం విజయవంతం అవడంతో ఆనందోత్సాహాలతో చైర్మన్ నారాయణ, ఇతర శాస్త్రవేత్తలు

# కక్ష్యలోకి 'బ్లూ బర్డ్'

>> ఎగిసిన అనంతరం 500 కిలోమీటర్ల దూరాన్ని 15 నిమిషాల 30 సెకన్లలో చేరుకుని అత్యంత బరువైన 610 టన్నుల ఉపగ్రహాన్ని లియో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది.

**రాకెట్ గమనం ఇలా..** రాకెట్ ప్రయోగాలలో గతంలో నాలుగు దశలు ఉండగా, ప్రస్తుత ప్రయోగం మూడు దశల్లో ముగిసింది. మొదటి దశలో స్ట్రాపాన్ బూస్టర్లలో ఉన్న 400 టన్నుల ఘన ఇంధనం మండుకుని 105.98 సెకన్ల పాటు రాకెట్‌ను నింగిలోకి తీసుకెళ్లాయి. అక్కడి నుంచి రెండో దశ ప్రారంభమైంది. 110 టన్నుల ద్రవ ఇంధనంతో రాకెట్ 301.70 సెకన్లపాటు మండుతూ రాకెట్‌ను మరింత ముందుకు తీసుకెళ్లింది. మూడో దశలో కీలకమైన క్రయోజెనిక్ దశ ప్రారంభమై 304.36 సెకన్ల పాటు రోదసిలోకి బ్లూబర్డ్ బ్లాక్2 ఉపగ్రహాన్ని లియో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. అమెరికాలోని టెక్సాస్ కేంద్రంగా ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో ఇండియాకు చెందిన ఎన్‌ఎస్‌ఐఎల్ చేసుకున్న వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఈ ప్రయోగం జరిగింది. రోదసి రంగంలో ప్రపంచ దేశాల్లో ప్రప్రథమంగా భారీ ఉపగ్రహ ప్రయోగం నిర్వహించి ఇస్రో మరో మైలురాయిని అధిగమించింది.

**భళారే బాహుబలి:** ఇస్రో బాహుబలి రాకెట్‌గా పేరొందిన ఎల్‌వీఎం3-ఎం6 అత్యంత బరువైన బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపి బాహుబలి పేరును సార్థకం చేసుకుంది. ఎల్‌వీఎం సిరీస్‌లో ఇప్పటికి 8 ప్రయోగాలు సక్సెస్ కాగా, 9వ ప్రయోగం అమెరికాకు చెందిన బ్లూబర్డ్ భారత ఉపగ్రహం కావడంతో కొంత ఉత్కంఠ నెలకొంది. ఈ ఉత్కంఠకు తెరదించుతూ ఆకాశంలోకి దూసుకెళ్లి ఈ ప్రయోగం విజయవంతమైంది. ఇస్రో శాస్త్రవేత్తల కృషికి మంచి ఫలితం అందినట్లయింది. ఇస్రోకు ఇది 104వ ప్రయోగం. ఈ ప్రయోగ విజయంతో వాణిజ్య ప్రయోగాలకు ఇస్రో రాచబాట వేసినట్లయింది. ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ద్వారా ఇప్పటివరకు మూడు వాణిజ్య ప్రయోగాలు జరిగి ఉన్నాయి. ప్రస్తుతం నాలుగవ ప్రయోగం కూడా విజయవంతం కావడంతో భవిష్యత్‌లో మరెన్నో ప్రయోగాలు ఇస్రో వాణిజ్యపరంగా చేసేందుకు ఈ ప్రయోగం దోహదపడుతుంది. ప్రపంచ దేశాల్లో భారీ ప్రయోగాలు చేసే సంస్థగా ఇస్రో గుర్తింపు తెచ్చుకుంది.

**ప్రయోగ విజయం స్ఫూర్తినిచ్చింది:ఇస్రో చైర్మన్ వి.నారాయణన్:** ఎల్‌వీఎం3-ఎం6 ప్రయోగ విజయం భవిష్యత్ ప్రయోగాల నిర్వహణకు నమ్మకంతో పాటు స్ఫూర్తినిచ్చిందని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. బుధవారం ఎల్‌వీఎం3-ఎం6 ప్రయోగ విజయం అనంతరం ఆయన శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్2 వాణిజ్య ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టామని తెలిపారు. చంద్రయాన్-4, 5తో పాటు వీనస్ మిషన్, మరెన్నో ప్రయోగాలు, గగన్‌యాన్, మానవరహిత ప్రయోగం, ఎయిర్ స్పేస్ స్టేషన్ ప్రయోగాలకు ఈ రాకెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగిన ప్రయోగం అత్యంత కఠినమైనదని, భారత భూభాగం నుంచి అత్యంత బరువైన ఉపగ్రహం రోదసిలోకి పంపడం ఇదే ప్రథమం అని చెప్పారు. నవంబర్ 2న చేపట్టిన ప్రయోగం జరిగిన తర్వాత 52 రోజుల్లో తిరిగి భారీ ప్రయోగం చేపట్టి అది విజయవంతం చేయడం ఇస్రో శాస్త్రవేత్తల కృషికి నిదర్శనమన్నారు. నాసా, ఇస్రో సంయుక్త ఆధ్వర్యంలో 10,300 కోట్ల రూపాయలతో బ్రాడ్‌బ్యాండ్ సేవలను విస్తరించేందుకు ప్రత్యేకమైన యాంటెన్నా నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమైనట్లు నారాయణన్ చెప్పారు.

## ప్రభాకర్‌రావు పెన్‌డ్రైవ్, హార్డ్‌డిస్క్ స్వాధీనం

### ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో మలుపు

**హైదరాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు బుధవారం కీలక మలుపు తిరిగింది. ప్రభాకర్ రావు నుండి ఫోన్ ట్యాపింగ్ సమాచారం వున్న పెన్ డ్రైవ్‌తో పాటు హార్డ్ డిస్క్‌ను సిట్ బృందం స్వాధీనం చేసుకుందని సమాచారం. ఇందులో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని సిట్ అధికారులు వెలికితీసినట్లుగా తెలిసింది. ఈ సమాచారం ఆధారంగా మరికొందరు బ్యూరోక్రాట్లతో పాటు బీఆర్ఎస్ ముఖ్యులకు సిట్ తాఖీదులు జారీచేసి విచారించే వీలుంది. మరోవైపు ప్రభాకర్ రావు కస్టడీ గురువారంతో ముగియనుండడంతో పాటు శుక్రవారం ఉదయం విడుదల చేయాల్సిన తరుణంలో ఆయన కస్టడీని మరోదఫా పొడిగించాలని లేదా లై డిటెక్టర్ పరీక్షలకు అనుమతివ్వాలని సర్కార్ సుప్రీం కోర్టులో పిటీషన్ వేయనుందని తెలిసింది.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు చివరి దశకు చేరింది. రెండు వారాలుగా పోలీసు కస్టడీలో వున్న ప్రభాకర్ రావు నుండి ఎలాంటి సమాచారం పోలీసులకు వెల్లడించలేదని తెలిసింది. అయితే ఆయన వద్ద ఫోన్ ట్యాపింగ్ సమాచారం వున్న పెన్ డ్రైవ్‌తో పాటు హార్డ్ డిస్క్‌ను సిట్ అధికారులు బుధవారం ఉదయం జప్తు చేసినట్లు తెలిసింది. ప్రభాకర్ రావు మిత్రుడు ఒకరి వద్ద నుండి వీటిని జప్తు చేసినట్లు తెలిసింది. వీటిని వెంటనే విశ్లేషించిన సిట్ అధికారులకు అందులో కీలక సమాచారం లభ్యమైనట్లు తెలిసింది. ఇందులో ఫోన్ ట్యాపింగ్ జరిగిన సమయంలో ఏం జరిగిందనే విషయంతో పాటు ఎవరెవరి ఫోన్లు ట్యాపింగ్ జరిగాయి...? ఎంతకాలం జరిగాయి...? దీనివల్ల ఎవరికి లబ్ధి చేకూరింది ...? ట్యాపింగ్‌లో పాల్గొన్న అధికారులు ఎవరు...? ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగింది...? అనే సమాచారం వుందని తెలిసింది. ఈ సమాచారం అంతా ప్రభాకర్ రావు స్నేహితుడి వద్ద లభ్యమైన పెన్ డ్రైవ్, హార్డ్ డిస్క్‌లో వుందని తెలిసింది. ఈ సమాచారం ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన విచారణలో సిట్ అధికారులకు మరింత ఉపయోగపడుతుందని తెలిసింది. ఈ సమాచారం ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిన సమయంలో పోలీసు శాఖతో పాటు సచివాలయంలో కీలక స్థానాల్లో వున్న బ్యూరోక్రాట్లను విచారించేందుకు సిట్ సమాయత్తమవుతోంది. వీరిని విచారణ చేసిన తరువాత అప్పటి పాలకులుగా వున్న బీఆర్ఎస్ ముఖ్యులకు తాఖీదులు జారీ చేసి విచారించే వీలుంది. వీరు వెల్లడించే అంశాల ప్రకారం ఈ రూపాన ఏం చేయాలనే దానిపై సిట్ నిర్ణయించే వీలుంది.

**మరోదఫా కస్టడీ లేదా లై డిటెక్టర్ పరీక్షలు కోరనున్న సర్కారు:** ఇదిలావుండగా ప్రభాకర్ రావు పోలీసు కస్టడీ గురువారం సాయంత్రంతో ముగియనుండడంతో ఆయనను మరో దఫా కస్టడీ లేదా లై డిటెక్టర్ పరీక్షలకు పిటీషన్ వేయాలని సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు రెండు వారాలుగా ఆయన పోలీసు కస్టడీలో వుండడం తెలిసిందే. మొదట వారం రోజుల పాటు ప్రభాకర్ రావును విచారించిన పోలీసు అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మరో వారం రోజులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మొదటి దఫా విచారణకు ఏసీపీ స్థాయి అధికారి నేతృత్వంలో విచారణ సాగగా రెండవ దఫా విచారణ సిటీ కొత్వాల్ సజ్జనార్ నాయకత్వంలోని సిట్ బృందం విచారించింది. ఇందులో ముగ్గురు ఐపీఎస్ అధికారులతో పాటు సాంకేతిక శాఖకు చెందిన పట్టువున్న మరో ఐదుగురు అధికారులున్నారు. అయితే రెండవ దఫా విచారణలో ఆయన నుండి పెన్ డ్రైవ్, హార్డ్ డిస్క్ వంటివి లభ్యమైన దరిమిలా పెద్దగా సమాచారం రాకపోవడంతో ఆయనను మరోదఫా కస్టడీకి ఇవ్వాలని పోలీసు శాఖ తరపున సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలుచేసే వీలుందని తెలిసింది. ఒకవేళ ఇందుకు సుప్రీం కోర్టు అంగీకరించకుంటే లై డిటెక్టర్ పరీక్షలకు అనుమతించాలని కోరే వీలుంది.

## 15 గ్రామాల్లో మహిళలు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నిషేధం

### రాజస్థాన్ జాలోర్ జిల్లాలో గ్రామపెద్దల 'ఫోన్' పంచాయితీ

**జాలోర్(రాజస్థాన్), డిసెంబరు 24:** ప్రపంచం మొత్తం ఓవైపు దూసుకుపోతుంటే రాజస్థాన్‌లోని జాలోర్ జిల్లాలోని 15 గ్రామాలు మాత్రం స్మార్ట్‌ఫోన్ వినియోగంపై ఆంక్షలు పెట్టాయి. గ్రామాల్లోని మహిళలు కేవలం కీప్యాడ్‌ఫోన్లు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. సంధమాత పట్టి పంచాయతీలోని చౌదరి కమ్యూనిటీ ఈమేరకు మహిళలు, బాలికలు స్మార్ట్‌ఫోన్లు వినియోగించకూడదని నిషేధం విధించింది. దీనివల్ల మొబైల్‌ఫోన్లకు బానిసలవుతున్నారని గ్రామపెద్దలు ఆరోపిస్తు చిన్నారుల్లో కంటిచూపులోపాలు కూడా పెరుగుతున్నట్టు చెప్పారు. వచ్చేనెల 26వ తేదీనుంచి ఈ నిషేధం నిర్ణయాలు అమలులో ఉంటాయి. మహిళలు కేవలం కీప్యాడ్‌ఫోన్లు మాత్రమే వినియోగించాలి. అలాగే పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలయాలకు ఫోన్లు కూడా తీసుకువెళ్లకూడదు. ఇరుగుపొరుగు ఇళ్లకు వెళ్లినా వెంట ఫోన్లు తీసుకెళ్లకూడదని ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన పంచాయతీ తీర్మానం చదువుతున్న పెద్దతోపాటు ఇతర పెద్దల వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది. కేమెరా ఉన్న ఫోన్లు మహిళలు వాడకూడదు. మాట్లాడేందుకు కేమెరాలేని కీప్యాడ్‌ఫోన్లుమాత్రమే వాడాలి. విద్యార్థులు ఇళ్లవద్దనుంచి వెళ్లేటప్పుడు బయటకు ఫోన్లు తీసుకెళ్లకూడదు. పాఠశాల వెళ్లే బాలికలు మాత్రం ఇంట్లో ఫోన్లు వాడుకోవచ్చు. బయటి ఫంక్షన్లకు వీటిని తీసుకెళ్లకూడదు. మహిళలకు స్మార్ట్‌ఫోన్లు ఉండటం వల్ల పిల్లలు వాటిని తీసుకుని బానిసలవుతున్నారని అందువల్లకంటిచూపు లోపిస్తోందని పెద్దలు చెపుతున్నారు. గాజీపూర్‌గ్రామంలోజరిగిన పంచాయతీలో తీర్మానం చేశారు. పట్టీ కులానికి చెందిన అధ్యక్షుడు సుజనారామ్ చౌదరి ఈ తీర్మానం ప్రతిపాదించారు. ఈ కులపెద్ద నాయకత్వం ప్రకారం పంచ్ హిమ్మత్‌రాం ఈ తీర్మానాన్ని చదివి వినిపించారు. ఈ నిర్ణయం ఇతర గ్రామాల్లోకూడా అమలుచేస్తున్నారు. భిన్మల్ ప్రాంతంలోని ఘాజీపూర్, పావాలి, కల్రా, మనోజియావాస్, రాజికవాస్, దాట్లవాస్, రాజ్‌పుర, కోడి, సిడ్‌రోడి, ఆల్రి, రోప్సి, ఖండేల్వాల్, సావిధర్, హత్మికి ఢని, ఖాన్‌పూర్ తదితర పంచాయతీల్లోకూడా ఈ తీర్మానాన్ని అమలుపర్చనున్నారు. సోషల్‌మీడియాలో తీవ్రస్థాయి విమర్శలు వెల్లువెత్తాయి.మహిళా హక్కుల సంఘాలు కూడా విమర్శించాయి. మహిళా వ్యతిరేకిగా ఈ తీర్మానం ఉందని, మహిళలపై ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు పెరిగాయి.

# పిపిపి విధానంపై ముందుకే

>> ద్వారా అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలు నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం పీపీపీ విధానాన్ని ప్రోత్సాహిస్తోందని అధికారులు వివరించారు. దీని ద్వారా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల వంటి కీలక ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం కావడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అభిప్రాయ పడినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

**ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి టెండర్ల దాఖలు**

రాష్ట్రంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలను ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏపీలో పీపీపీ విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వీజీఎఫ్ సహా ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. నాలుగు మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించేలా సెప్టెంబరు 18న ప్రభుత్వం టెండర్లు పిలిచిందని... అక్టోబర్ 6వ తేదీన నిర్వహించిన ప్రీబిడ్ సమావేశానికి 6 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయని అధికారులు తెలిపారు.

క్షేత్ర స్థాయిలో బిడ్డర్ల పర్యటన..

కొందరు బిడ్డర్లు ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను అంచనా వేసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారన్న విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. కొందరు రెండవ ప్రీబిడ్ సమావేశాన్ని నిర్వహించాలని కూడా అభ్యర్థించారని... బిడ్డర్ల అభ్యర్థన మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులకు సైట్ విజిట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం అక్టోబర్ 23న నిర్వహించిన రెండవ ప్రీబిడ్ సమావేశంలో కూడా బిడ్డర్లు పాల్గొన్నారని... రెండు దశల ప్రీబిడ్ సమావేశాల అనంతరం నాలుగు సంస్థలు మరింత సమాచారం కోరాయని అధికారులు వివరించారు. ప్రతి ప్రాజెక్టుకు గరిష్టంగా 50 ఎకరాల కేటాయింపు, డిజైన్ల వివరాలు వంటి అంశాలపై చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని... వీలైది నిబంధనలు అనుసరించి, భూమిని సమర్థవంతంగా వినియోగించుకునేలా డిజైన్లను రూపొందించుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, కన్సార్టియం సభ్యుల సంఖ్యను 2 నుండి 3కి పెంచాలని కూడా బిడ్డర్లు కోరితే అంగీకరించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇదే సందర్భంలో ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ఓ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. ముందుకు వచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకుని కాలేజ్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను సూచించారు. అలాగే మిగిలిన కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు.బిడ్డర్లతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**సంజీవిని ప్రాజెక్టుపై సమీక్ష..**

కుప్పంలో పైలెట్ గా చేపట్టిన సంజీవని ప్రాజెక్టు అమలు పైనా సీఎం అధికారులతో చర్చించారు. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేసేలా అధికారులు ఎలాంటి కసరత్తు చేస్తున్నారని సీఎం ఆరా తీశారు. కుప్పంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ... వాటికి పరిష్కారం చూపేలా చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు ఇచ్చేలా రూపొందించిన ఈ ప్రాజెక్టును ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.

# గ్రామాల్లోను అన్న క్యాంటీన్లు

>> యోచనలో ప్రభుత్వం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించి కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో రోజూ మూడు పూటలా కలిపి 2 లక్షల మందికిపైగా ప్రజలు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని పూటకు రూ.5కే అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం మరో 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. పట్టణాలు, నగరాల్లో కొనసాగుతున్న 205 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించారు. వీరిలో 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం చేయగా, 2.62 కోట్ల మంది ఉదయం అల్పాహారం, 1.42 కోట్ల మంది రాత్రి అల్పాహారం పొందారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అన్న క్యాంటీన్లకు అత్యధిక స్పందన లభిస్తోంది.

## గిరిజన ప్రాంత ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా మందులు

### నెలాఖరు నుంచి ప్రారంభం

>> బ్లడ్ యూనిట్స్ పంపిణీ చేసేందుకు వీలుగా ఈ ఒప్పందం జరిగింది. ఇప్పటికే అరుణాచల్ ప్రదేశ్‌లో విజయవంతంగా సేవలు అందిస్తున్న సదరు సంస్థ, రాష్ట్రంలో ఖిప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌ఖి కింద మొదటి 67 నెలల పాటు ఉచితంగా సేవలు అందించడానికి అంగీకరించింది. ఈ ఒప్పందం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్, సదరు సంస్థ ప్రతినిధి కుందన్ మాదిరెడ్డి మధ్య కుదిరినట్లు వైద్య ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

**పాడేరు కేంద్రంగా కార్యకలాపాలు:** పాడేరును ప్రధాన కేంద్రం (హబ్)గా చేసుకుని, 60 నుంచి 80 కిలోమీటర్ల పరిధిలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు డ్రోన్ సేవలు అందుతాయి. ఈ డ్రోన్లలో మందులు మరియు వ్యాక్సిన్లు పాడవకుండా ఉండేలా కోల్డ్ చైన్ సదుపాయం కూడా ఉంటుంది. ఒక్కో డ్రోన్ సుమారు 2 కిలోల బరువును మోసుకెళ్ళే సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈ డ్రోన్లు కేవలం మందులు తీసుకెళ్లడమే కాకుండా, తిరిగి వచ్చేటప్పుడు రోగుల నుంచి సేకరించిన రక్త, మల, మూత్ర నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు తీసుకొస్తాయి. వచ్చే నెలాఖరు నుంచి ఈ సేవలు ప్రారంభమవుతాయని కమీషనర్ వీరపాండ్యన్ తెలిపారు.

**త్వరలో కెజిహెచ్ నుండి పాడేరుకు:** గిరిజన కొండ ప్రాంతాల్లో రోడ్డు మార్గాల ద్వారా మందులు పంపడం సమయంతో కూడుకున్న పని. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా డ్రోన్ల వినియోగంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. భవిష్యత్తులో ఈ సేవలను విశాఖ కేజీహెచ్ నుంచి పాడేరుకు మందుల రవాణాకు కూడా విస్తరింపచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ టెండర్‌పై పిల్.. కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు కోసం ఖరారు అయిన టెండర్ పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ పిల్‌ను విచారించిన హైకోర్టు కొట్టేసింది. నోటిఫికేషన్ జారీ చేసిన ఏడాది తరువాత అందులోని నిబంధనలను సవాల్ చేయడం ఏమిటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ సంస్థతో పాటు మొత్తం మూడు సంస్థలు బిడ్డింగ్‌లో పాల్గొన్నాయని ధర్మాసనం గుర్తుచేసింది ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ ఇన్‌ఫ్రాటెక్‌కు టెండర్ కేటాయిస్తే తప్పేముందని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరుపున న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ వాదించారు. నచ్చిన వారిని ఎంపిక చేసుకునే విధంగా టెండర్ నోటిఫికేషన్‌లో నిబంధనలు పెట్టారని పిటిషనర్ తరుపు న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ పేర్కొన్నారు. పిల్ దాఖలు చేసే ముందు పిటిషనర్ కనీసం అధ్యయనం చేయలేదని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.. టెండర్ నిబంధనలపై అభ్యంతరం ఉంటే పాల్గొన్న సంస్థలు కోర్టును ఆశ్రయించాలి కాని, అడ్వకేట్ ముసుగులో పిల్ వేయ డానికి వీలులేదని దమ్మాలపాటి వాదించారు. దీంతో హైకోర్టు ఆ పిల్‌ను కొట్టేస్తూ తీర్పునిచ్చింది.

# అరుణాచల్‌పై చైనా రాజీలేని ధోరణి

## యుఎస్ రక్షణ వ్యవస్థ పెంటగాన్ నివేదిక

**ఇటానగర్, డిసెంబరు 24:** అరుణాచల్ ప్రదేశ్ తమకెంతో ముఖ్యమని, రాజీపడని ప్రయోజనాల్లో ఒకటిగా చైనా భావిస్తోందని అమెరికన్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో పెంటగాన్ పేర్కొంది. 2049 నాటికి జాతీయ పునరుజ్జీవనాన్ని సాధించాలనే లక్ష్యంతో చైనా ఉందని నివేదిక వెల్లడించింది. చైనా తన నాయకత్వ పరిధిని విస్తరించాలని భావిస్తున్నట్లు పెంటగాన్ అభిప్రాయపడింది. తైవాన్, సెంకాకు ద్వీపాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్ కూడా బీజింగ్ యొక్క విస్తృత జాతీయ భద్రతా ప్రణాళికల్లో భాగమని తెలిపింది. ఈ భూభాగాలు చైనా జాతీయ పునరుజ్జీవనానికి కీలకమని డ్రాగన్ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. చైనా కమ్యూనిస్టు పాలనను వ్యతిరేకించిన హాంగ్‌కాంగ్, టిబెట్, తైవాన్ రాజకీయ నాయకులను వేర్పాటువాదులుగా ముద్ర వేసినట్లు కూడా నివేదిక తెలిపింది. వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్, చైనా మధ్య కుదిరిన గస్తీ ఒప్పందం గురించి పెంటగాన్ తన నివేదికలో ప్రస్తావించింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించడానికి చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెంటగాన్ నివేదిక పేర్కొంది. అమెరికా, భారత్ మధ్య సంబంధాలు మరింత బలపడకుండా ఉండేలా చైనా జాగ్రత్త పడుతోందని వివరించింది. జాతీయ పునరుజ్జీవనానికి బీజింగ్ మూడు ప్రధాన ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకుందని, చైనా కమ్యూనిస్టు పార్టీపై నియంత్రణ, దేశ ఆర్థికాభివృద్ధి, సార్వభౌమాధికారం, ప్రాదేశిక వాదనలు కొనసాగించడం వంటివి ముఖ్యంగా భావిస్తున్నట్లు పెంటగాన్ నివేదికలో విశ్లేషించింది.

## తైవాన్‌లో తీవ్రస్థాయి భూకంపం: రిక్టర్‌స్కేలుపై 6.1గానమోదు

**తైపేయి, డిసెంబరు 24:** తైవాన్ లో భారీ భూకంపం సంభవించింది. ఆగ్నేయ తీరప్రాంత కౌంటీ అయిన టైటుంగ్ లో బుధవారం భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.1గా నమోదైంది. ఈ ప్రభావంతో రాజధాని తైపీ లో భవనాలు కుప్పకూలిపోయాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రకారం భూకంపం భూమికి 11.9 కిలోమీటర్ల లోతులో నమోదైంది.



బుధవారం స్వర్ణాంధ్ర-2047, 10 సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

# పది సూత్రాలే స్వర్ణాంధ్ర సాధనకు కీలకం

### 20 లక్షల ఉద్యోగాల కల్పనకే మొదటి ప్రాధాన్యత

### స్వర్ణాంధ్ర-2047, 10 సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి** స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో భాగంగా పౌరులకు మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రతీ ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధన కోసం రూపొం దించిన పది సూత్రాలను పది మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం సూచించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా శాఖల నోడల్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మిషన్ ఫ్రేమ్ వర్క్ రూపకల్పన, ఆయా ప్రభుత్వ శాఖలు మెరుగైన పనితీరు కోసం ముఖ్యమైన ఇండికేటర్లను గుర్తించి వాటికి అనుగుణంగా పనిచేయాలని సీఎం సూచించారు. జీరో పావర్టీ మిషన్లో భాగంగా పీ4 విధానాన్ని ముందుకు తీసుకెళ్లటంతో పాటు వాటి అమలును విజన్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ కుటుంబమూ సాధికారిత సాధించాలని అలాగే వ్యక్తులకు ఆర్థిక భద్రత కల్పించటమే ఈ మిషన్ ముఖ్య లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలో ఉన్న దాదాపు 30 లక్షల బీపీఎల్ కుటుంబాలకు ఎంత ప్రయో జనం కలిగిందో అంచనా వేయాలని సూచిం చారు. పాపులేషన్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఓ విధానాన్ని రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. నైపుణ్యాలు ఉద్యో గాల కల్పన అనేది అత్యంత ప్రాధాన్యత అం శంగా తీసుకోవాలని సూచించారు. మొట్టమొదటి ప్రాధాన్యతగా 20 లక్షల ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో ఉంచాలని సూచించారు. పది సూత్రాలకు సంబంధించిన అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని అన్నారు. కీలక మిషన్ గా నీటి భద్రత అంశంపైనా ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు. నీటి వనరుల సమర్థ వినియో గంతో పాటు నీటి ఆడిట్ నిర్వహించాలని సూచించారు. నీటి వినియోగంలో ఎక్కడా వివాదాలు లేకుండా చూడాలని.. రెండు తెలుగు రాష్ట్రాలూ సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టెక్నాలజీ వినియోగంతో సాగు వ్యయం తగ్గేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిమాండ్ ఆధారిత పంటల ఉత్పత్తి, కోల్డ్ చైన్, ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి అంశాలపై దృష్టి పెట్టి రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు.

**ఇండికేటర్లు ఆధారంగా లక్ష్యాలు:** రాష్ట్రంలో రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించేలా లాజిస్టిక్స్ రంగాన్ని తీర్చిదిద్దాలని సీఎం స్పష్టం చేశారు. రోడ్లు, రైలు, అంతర్గత జలరవాణా, సీ కార్గో, ఎయిర్ కార్గో లాంటి అంశాలతో పాటు కోల్డ్ చైన్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. విద్యుత్, ఇంధన వ్యయాల తగ్గించే అంశంపై కూడా దృష్టి పెట్టాలని ఉత్పత్తిదారు వినియోగదారు అనే విధానంలో ఆలోచన చేయాలని సూచించారు.

రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యత అనేది కీలకమైన అంశమని ప్రొడెక్టు పర్ఫెక్షన్ తో పాటు మేడ్ ఇన్ ఆంధ్రా బ్రాండ్ ను ప్రపంచవ్యాప్తం చేసేలా స్పష్టమైన విధానం ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అలాగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించి కేంద్ర నిధుల్ని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఆర్గానిక్ కూరగాయల ఉత్పత్తి చేయాలని ఆలోచన చేస్తున్నట్టు సీఎం వెల్లడించారు.

ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, సహా నోడల్ ఆఫీసర్లుగా ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో విషాదం

# వసతిగృహంలో ఉరి వేసుకుని మహేష్ బలవన్మరణం

### ఆర్థిక సమస్యలే కారణం?



కూనేటి మహేష్(ఫైల్)

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), డిసెంబరు 24 ప్రభాతవార్త:** స్థానిక వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల విద్యార్థి కూనేటి మహేష్(24) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల సమీపంలో ఉన్న వసతిగృహంలోని రీడింగ్ రూమ్‌లో ఉరి వేసుకుని చనిపోయాడు. మంగళవారం అర్ధ రాత్రి చనిపోగా, బుధవారం ఉదయం 6 గం టలకు తోటి విద్యార్థులు గమనించారు. విజ యనగరం రూరల్ ఎస్సై అశోక్ కుమార్, విద్యార్థులు అందించిన వివరాలిలా ఉన్నాయి. సాలూరు మండలం జిల్లేడువలస గ్రామానికి చెందిన మహేష్ డిగ్రీ పూర్తిచేసిన అనంతరం 2024లో ఉపాధ్యాయ శిక్షణ నిమిత్తం డైట్ కళాశాలలో చేరాడు. డైట్ క్యాంపస్‌లోనే ఉన్న బాలుర వసతిగృహంలో తోటి విద్యార్థులతో కలిసి ఉంటున్నాడు. మంగళవారం రాత్రి వసతిగృహంలో ఉన్న రీడింగ్ రూమ్‌లో సహ విద్యార్థులతో కలిసి చదువుకున్నాడు. అందరూ గదుల్లోకి వెళ్లిపోయినా మహేష్ మాత్రం అక్కడే ఉండిపోయాడు. రాత్రంతా రూమ్‌కు రాకపోవడంతో ఉదయం 6 గంటలకు ఆయన రూమ్మేట్స్ రీడింగ్ రూమ్‌కు వెళ్ళి చూశారు. అప్పటికే మహేష్ ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. సమాచారం అందుకున్న విజయనగరం రూరల్ ఎస్సై అశోక్ కుమార్ తన సిబ్బందితో కలిసి వసతిగృహాన్ని సందర్శించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ఆర్‌జె డి విజయ్ భాస్కర్, డీఈఓ మాణిక్యం నాయుడు, రిటైర్డ్ డీఈఓ డాక్టర్ ఎన్ టి నాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిపై ఆరా తీశారు. మహేష్ మృతి పట్ల ప్రిన్సిపల్ రామకృష్ణారావు, అధ్యా పకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా మహేష్ మృతికి స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. మహేష్ సూసైడ్ నోట్ రాసినట్లు తెలిసింది. ఆ నోట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కుటుంబ, ఆర్థిక సమ స్యలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లుతెలుస్తోంది. విషయం తెలుసుకున్న తల్లి,బంధువులు డైట్ కళాశాలకు చేరుకుని బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించి, అనంతరం మృతదేహాన్ని బంధువులు స్వగ్రామానికి తరలించారు.

## పాస్టర్లకు క్రిస్మస్ కానుక

>> దీంతో ఒక్కో పాస్టర్‌కు నెలకు రూ.5,000 చొప్పున ఒకొక్కరికి 12 నెలల మొత్తం రూ. 60,000 అందించింది.

## వారం - వర్జ్యం

25-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.1.39
ధనిష్ఠ ఉ.8.17, మూల కార్తె
వర్జ్యం : మ.3.41-5.20
దు.ఉ.10.17-11.02, 2) మ.2.44-3.29
శుభసమయం :ఉ.8.15-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీలో దాగివున్న నైపుణ్యం వెలుగులోనికి వస్తుంది.

**వృషభం:** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది. మీకు అనుకూలాంశాలు ఎక్కువగా ఉంటాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వివాహ యత్నాలు లభిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం:** నూతన కాంట్రాక్టులకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటారు. విహార యాత్రలు చేస్తారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. ఉద్యోగులకు పదో న్నతులు పొందుతారు. ప్రయాణాలు జాగ్రత్త.

**కన్య :** విద్యావకాశాలు పొందుతారు. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు. వస్త్రలాభం.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పదవులలో, హెూదాలు లభించటానికి సమయం పడుతుంది.ఇంటా బయటా ప్రోత్సాహం.

**వృశ్చికం:** పాతబాకీలు వసూలవుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వివాహ యత్నాలు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**ధనుస్సు:** పెద్దల శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించటానికి కాలం కలసి రాదు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**మకరం:** విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది. ధన లాభం.బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**కుంభం:** సంక్షేమ సంఘాల వలన లాభ పడతారు. మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు.ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం:** చాలాకాలంగా పరిష్కారం కాని కుటుంబ సమస్యలు ఈ రోజు పరిష్కారమవుతాయి.వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-12Pg3exHMNWJQELKC.qxd:25-12Pg3exHMNWJQELKC.qxd 1/1/02 6:34 AM Page 1



## హోల్డ్ వాహనాల ఫిట్‌నెస్ చార్జీల పెంపు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం రూ.1,300 ఉన్న ఫిట్‌నెస్ ఛార్జీలను ఒకేసారి రూ.33 వేలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం హోల్డ్‌లో పెట్టడంతో లారీ యజమానులకు భారీ ఊరట లభించిందని ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వైవి ఈశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ ఛార్జీలు రాష్ట్రంలో అమలు చేయొద్దని తాము సిఎం చంద్రబాబు, మంత్రి, రవాణాశాఖ అధికారులను ఇటీవల కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## దూడపై దాడి చేసి చంపిన రేసు కుక్కలు

**గుడిపాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండలం వెప్పాలమానుచేను గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓ దూడను తీవ్రంగా గాయపరచి చంపివేయడంతో ఆ గ్రామస్తులకు చిరుత భయం వెంటాడింది. అయితే అటవీశాఖ అధికారులు వచ్చి దూడను చంపినది రేసు కుక్కలను నిర్ధారించడంతో అప్పటి వరకు భయాందోళనలు చెందిన గ్రామస్తులు స్థిమితపడ్డారు. వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన శివశంకర్ అనే రైతు దూడ బుధవారం తెల్లవారుజాము మేతకు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంకు వెళ్ళింది. ఈ క్రమంలో అటవీ సమీపంలోని పొలంలోకి ఎదో ఒక మృగం ప్రవేశించి గడ్డి మేస్తున్న దూడపై తీవ్రంగా దాడి చేసి చంపివేసింది. ఆ మృగం దూడ శరీరంలోని సగం మాంసంను భుజించివేయడంతో అక్కడికి చేరుకున్న గ్రామస్తులు తమ ప్రాంతానికి చిరుత వచ్చి దూడపై దాడి చేసి దాని శరీరంను తినివేసిందని ఆందోళన చెందిన సమాచారంను ఫారెస్టు అధికారులకు అందజేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుసుమ సంఘటనా స్థలం చేరుకుని మృతి చెందిన దూడ ప్రక్కన వున్న కాళ్ళ గుర్తులను పరిశీలించి తనకు సైతం అనుమానం రావడంతో పశుసంవర్ధకశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అక్కడికి చేరుకున్న పశుసంవర్ధకశాఖ అధికారులు దూడను చంపింది చిరుతపులి కాదని, రేసు కుక్కలని నిర్ధారించారు. దీందో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుసుమ మాట్లాడుతూ అటవీ పరిసరాల్లో గ్రామం వుండటంతో గ్రామస్తులు నిత్యం అప్రమత్తంగా వుండాలని, రాత్రి సమయాల్లో పశువులను పొలాల వద్దకు వెళ్ళనీయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# నకిలీ దర్శన టోకెన్లతో వస్తే కేసులు తప్పవు

### ఇ డిప్ టోకెన్లుంటేనే దర్శనానికి అనుమతి

### డ్రోన్‌కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ

### తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీసుబ్బరాయుడు

**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఇప్పటికే టిటిడి ఆన్‌లైన్‌లో జారీచేసిన ఇడిప్ దర్శన టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతిస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు స్పష్టం చేశారు. టోకెన్లు లేని భక్తులు డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో తిరుమలకు వచ్చినా ఆలయంలోనికి వెళ్ళేందుకు అవకాశం లేదని తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సంయమనంతో, నిబంధనల మేరకు తిరుమలకు చేరుకున్నా పవిత్రంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే, నకిలీ దర్శన టోకెన్లతో తిరుమలకు వస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పోలీసుశాఖ పరంగా తీసుకున్న చర్యలు, భద్రత, క్యూలైన్ల నియంత్రణపై బుధవారం ఉదయం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మీడియాతో పలు అంశాలపై చర్చించారు. తొలిమూడురోజులు 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1న దర్శన టోకెన్లు ఉన్న భక్తులనే ఆలయంలోనికి అనుమతించడంజరుగుతుందన్నారు. ఈ విషయాన్ని భక్తులు అందరూ తెలుసుకుని తిరుమలకు చేరుకోవాలని కోరారు. జనవరి 2 వతేదీ నుండి 8వరకు సాధారణ సర్వదర్శనంలో భక్తులను అనుమతించడం జరుగుతుందన్నారు. పోలీసుశాఖ పరంగా భక్తుల భద్రతకు చర్యలు తీసుకున్నామన్నారు. కొందరు దళారులు, ట్యాక్సీ డ్రైవర్లు, ట్రావెల్స్ నిర్వాహకులు నకిలీ టోకెన్లు తయారుచేసి భక్తులకు అందించేందుకు చూస్తురన్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వాటిని భక్తులు నమ్మవద్దని, నకిలీ టోకెన్లు ఇచ్చినా, తీసుకున్నా చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. నకిలీ టోకెన్లు తీసుకుని భక్తులు కూడా మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. భక్తులు ఎలాంటి మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మకుండా నకిలీ టోకెన్లకు మోసపోవద్దని హెచ్చరించారు. తిరుమలతోబాటు తిరుపతి జిల్లాలోని ఇతర దేవాలయాలలో భక్తుల సౌకర్యార్థం, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుచేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో మూడువేలమంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. తిరుమలలో రియల్ టైమ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంద్వారా సిసికెమెరాలతో, తిరుపతిలోని ఆర్టీసి బస్టాండ్, అలిపిరి,శ్రీవారిమెట్లు నడకమార్గాల్లో డ్రోన్‌కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ సాగుతుందని ఎస్పీ చెప్పారు. మొదటిమూడు రోజులకు ఇడిప్ దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలు ఉంటాయనేది పోలీసులు కూడా అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గాల్లో అవగాహన కల్పిస్తారన్నారు. దళారుల మాటలు నమ్మవద్దని, టిటిడి అధికారిక మాధ్యమాల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలన్నారు. టోకెన్లు కలిగిన భక్తులు తప్పనిసరిగా ఆయా రోజుల్లో, సూచించిన నిర్ధిష్టసమయానికి ఆ ప్రాంతానికి చేరుకుని క్యూలైన్లలో ప్రవేశించాలని సూచించారు. ఎవరైనా తప్పుడు సమాచారం ప్రచారం చేసినా, భక్తులను తప్పుదోవపట్టించినా చట్టపరమైన చర్యలు. ఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు రవిమనోహర చారి, శ్రీనివాసులు, డిఎస్పీలు వెంకట నారాయణ, భక్తవత్సలం, రామకృష్ణమా చారి, రమణారావు (డిసిఆర్‌బి), చంద్రశేఖర్, సిఐలు మద్దయ్యాచారి, విక్రమ్,ఆర్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

# మరో సారి మాట నిలుపుకున్న డిసిఎం పవన్

**- అభిమాని నాగేశ్వరమ్మ కిచ్చిన మాట కోసం ఇప్పటం వెళ్లిన ఉప ముఖ్యమంత్రి - అండగా ఉంటానని భరోసా.. - రూ. 50 వేల ఆర్థిక సాయం - మనుమడి చదువులకు రూ. లక్ష అందజేత - నాగేశ్వరమ్మ పోషణకు తన జీతం నుంచి ప్రతి నెలా రూ. 5 వేలు**



అక్కున చేర్చుకుని తన బాధలు చెబుతున్న అభిమాని నాగేశ్వరమ్మ

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో సారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఇప్పటంలో తన అభిమాని,వృద్ధురాలు నాగేశ్వరమ్మ ఇంటికి స్వయంగా వెళ్ళారు."అమ్మా నీ పెద్ద కొడుకుని వచ్చా.. నిన్ను చూడడానికి వచ్చా.. బాగున్నావా.. నీ ఆరోగ్యం ఎలా ఉంది.. నాలుగు రోజులుగా నిన్ను చూసేందుకు వద్దామంటే అధికారిక కార్యక్రమాల వల్ల వీలుపడలేదు.. నీకిచ్చిన మాట కోసం ఈ రోజు పనులన్నీ వాయిదా వేసుకుని నీ కోసం వచ్చా." అంటూ మంగళగిరి నియోజకవర్గం, ఇప్పటం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లిన సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆమెను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని పలకరించారు. గత ప్రభుత్వ హయాంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారన్న అక్కసుతో ఇప్పటంలో ఇళ్ల కూల్చివేతల సమయంలో గత పాలకుల ఎదురు నిలచిన నాగేశ్వరమ్మ నా బిడ్డ ( పవన్ కళ్యాణ్ వస్తారు.. మీ బెదిరింపులకు భయపడం అంటూ రోడ్డెక్కారు. పవన్ కళ్యాణ్ స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి అందరికీ భరోసా ఇచ్చారు. శ్రీమతి నాగేశ్వరమ్మ గారి ఇంటి కొడుకుగా అండగా నిలుస్తాను అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఆ సందర్భంలో – గెలిచిన తరవాత తన ఇంటికి రావాలని నాగేశ్వరమ్మ కోరారు. ఆమెకు ఇచ్చిన మాట మేరకు బుధవారం నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులందరినీ పేరుపేరునా పలుకరించారు.సంక్రాంతికి చీర, ఖర్చులకు రూ. 50 వేల ఆర్థిక సాయం ఆ ఇంటికి కుమారుడిగా శ్రీమతి నాగేశ్వరమ్మ గారికి సంక్రాంతి పండుగ కానుకగా చీర బహూకరించారు. ఖర్చుల నిమిత్తం మరో రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాటల మధ్యన ఈ రోజుకీ కుటుంబ పోషణ నిమిత్తం పొలం పనులకు వెళ్తున్నట్టు శ్రీమతి నాగేశ్వరమ్మ గారు చెప్పారు. ప్రతి నెలా తన జీతం నుంచి పిఠాపురంలో అనాథ చిన్నారులకు ఇచ్చిన విధంగా రూ. 5 వేలు పోషణ నిమిత్తం ఇంటికి పంపనున్నట్టు తెలిపారు. దివ్యాంగుడైన నాగేశ్వరమ్మ మనుమడు మనోజ్ సాయి చదువుల నిమిత్తం రూ. లక్ష సాయం చేశారు. ఆమె కుమారుడు శ్రీ కొండయ్య క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 3 లక్షలు ఇచ్చారు.

# తిరుమల సమాచారం

## 30 తెల్లవారుజామున తెరచుకోనున్న వైకుంఠద్వారం - 30న ఏకాదశి, 31న ద్వాదశి



**తిరుమల,డిసెంబర్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** పవిత్రమైన ధనుర్మాసం ఈనెల 30వతేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా కలియుగవైకుంఠం ఏడకొండల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు మంగళవారం వేకువజామున 1.30గంటలకు తెరవనున్నారు. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 1.40గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచి,ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం తెల్లవారుజామున 2గంటల నుండి రాజ్యాంగపరిధిలోని ప్రముఖులుకు దర్శనం కల్పిస్తారు. ఆ తరువాత ఉదయం 5గంటల నుండి ఆన్‌లైన్‌లో డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను దర్శనానికిఅనుమతించేలా ఏర్పాట్లు చేపట్టారు. రెండురోజుల వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో తిరుమలలో విశేష ఉత్సవాలు జరుగుతాయి. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయం పర్యవేక్షణలో ఈ ద్వార దర్శనాలు చేయించేలా ఏర్పాట్లు చేపట్టారు.

**-తొలిరోజు స్వర్ణరథం:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరథాన్ని ఉభయదేవేరులతో అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు.

**- రెండోరోజు చక్రస్నానమహోత్సవం:** ద్వాదశి పర్వదినాన పవిత్రపుష్కరిణిలో వేకువజామున చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు కూడా పవిత్ర స్నానాలాచరిస్తారు.

## శ్రీవారి సేవలో లక్ష్మీంద్రతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** కర్నాటక బెంగుళూరు కుందాపురం వ్యాసరాజమఠం పీఠాధిపతి లక్ష్మీంద్రతీర్థ స్వామికి టిటిడి చిన్నమర్యాద చేసింది. బుధవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయంవద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో మనసు ఆనందం: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని ప్రముఖులు విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో సింగపూర్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రమేష్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు, పారిశ్రామికవేత్త గల్లా జయదేవ్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం లోపలకు చేరుకున్న ప్రముఖులు శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో మీడియాకు దూరంగా ఉన్నారు.

# రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలో నిర్ణయం

**- ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించాలని భావిస్తున్నాం.. - హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని చర్చించామని వెల్లడి - 28న మరోసారి భేటీ.. కేబినెట్ దృష్టికి ప్రతిపాదనలు: మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్**

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ మూడవ భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వరయ్యలు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హోటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని తెలిపారు. ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై మరోసారి ఈనెల 28న ఆన్ లైన్ జీవోఎం మీటింగ్ లో చర్చిస్తామన్నారు.ఆ సమావేశంలో వచ్చే తుది ప్రతిపాదనలను రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం పంపనున్నామన్నారు. అంతిమంగా హాస్పిటాలిటీ వైపు మొగ్గు చూపుతూ వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సబ్ కమిటీ పేర్కొంది. బీచ్ ఫ్రంట్ వినియోగంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు, పుదుచ్చేరి తరహా విధానాలను అనుసరిస్తే బాగుంటుందని చర్చించామన్నారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని మంత్రులు విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. కానీ కొంతమంది రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు హోటల్స్ కోసం అదనంగా అడిగారని తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదని తెలిసిందన్నారు. మిగిలిన 2 ఎకరాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందో చర్చించామన్నారు. రుషికొండ ప్యాలెస్ లోని చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం ఉంచుతామన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. ఇవాళ జరిగిన భేటీలో పర్యాటక శాఖ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆదేశించామని నివేదిక వచ్చిన అనంతరం తదుపరి భేటీలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రుషికొండ ప్యాలెస్ వైట్ ఎలిఫెంట్ లా మారిందని విమర్శించారు.

## నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చాలన్నదే నా లక్ష్యం : మంత్రి నారాయణ



**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని పలు డివిజన్లలో శంకుస్థాపన చేసిన మంత్రి ప్రభుత్వ పాఠశాలలో క్రీడామైదానమైన కోర్టులను పరిశీలించిన మంత్రి అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు మంత్రి వెల్లడి నెల్లూరును సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి దిశలో ముందడుగు వేసేలా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా సిటీ నియోజవర్గ పరిధిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు బుధవారం ఒక్కరోజే అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి చేశారు.

39 వ డివిజన్‌లో రామిరెడ్డి, ఇల్లి, రేవల పాటి కాలువల ఆధునీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నారాయణ ఆశయాలు నెరవేరాలని ముస్లిం పెద్దలు దువా చేసి ఆశీర్వదించారు. మూలాపేట బాలికోన్నత పాఠశాలలో ఆధునీకరణ పనులు పరిశీలించి మూలాపేట చమ్మండి వారి తోట పార్కులో 15 లక్షలతో సిద్ధమోతున్న వాలీబాల్ కోర్టును పరిశీలించారు .అదేవిధంగా 39వ డివిజన్ లో వాకర్స్ రోడ్ వద్ద ఉన్న వెంగన్న కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు 42వ డివిజన్ మన్సూర్ నగర్ లో గచ్చుకాలువ ఆధునీకరణ పనులు పరిశీలించి భూమి పూజ చేశారు. అనంతరం డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులకు స్థానిక హర్షం వ్యక్తం చేస్తూ అభివృద్ధి ప్రదాత నారాయణ అంటూ గుమ్మడి కాయతో దిష్టి తీశారు.48వ డివిజన్ లో ఘోషాసుపత్రి ఆధునీకరణ పనులు పరిశీలించి 49వ డివిజన్ లోని మోడల్ హైస్కూల్ లో బాస్కెట్ బాల్ బ్యాట్మెంటన్ ,త్రోబాల్ కోర్టుల పనులను పరిశీలించారు. పలు సలహాలు ఇచ్చి గ్రౌండ్ కి నాలుగు వైపులా సోలార్ ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 52వ డివిజన్ పీ ఎం అర్ హైస్కూల్ లో వాలీబాల్, బ్యాట్మింటన్ కోర్టుల పనులను పరిశీలించారు వెళ్లిన ప్రతీ చోటా మంత్రికి అడుగడుగు స్థానిక ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నెల్లూరుకు ముంపు ముప్పు తప్పించాలని సంకల్పించానని 2017 లో వర్షాలకు నెల్లూరు మునిగిపోయిందన్నారు.

## త్వరలోనే సినిమా టికెట్ రేట్లకు ఒకే జీవో ఉండేలా నిర్ణయం : మంత్రి కందుల దుర్గేష్

**- సామాన్యులకు భారం లేకుండా, సినీ పరిశ్రమకు మేలు జరిగేలా త్వరలోనే నిర్ణయం..**

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ ధరల విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ, అన్ని సినిమాలకు వర్తించేలా ఒకే సమగ్ర జీవోను తీసుకురావాలని భావిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన సినిమా టికెట్ ధరల హేతుబద్ధీకరణ కమిటీ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ప్రతి సినిమా బడ్జెట్‌ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ మనుగడ సాగించడంతో పాటు, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా సమతుల్యత పాటిస్తామని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. పెద్ద బడ్జెట్ సినిమా, ఆర్టిస్టుల రెమ్యూనరేషన్ పై చర్చించి ఒక నిర్ణయానికి వస్తామన్నారు. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ల ధరలు పెంచే విధానం పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు సినిమా పాన్ ఇండియా దాటి పాన్ వరల్డ్ అయిందని అన్నారు. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్, ఏపీ ఎస్ ఎఫ్ టీవీ మరియు టీడీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లా డిపార్ట్ మెంట్ సెక్రటరీ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సమీక్షా సమావేశం ఇవాళ జరిగిందన్నారు. మల్టీప్లెక్స్ లు, సింగిల్ స్క్రీన్ల టికెట్ ధరల హేతుబద్ధీకరణపై, హై బడ్జెట్ సినిమా టికెట్ల పెంపునకు అనుసరించాల్సిన విధానాలపై కమిటీ చర్చించిందన్నారు. సమగ్రంగా చర్చించిన అనంతరం కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకు పాత జీవో ప్రకారం హోం శాఖ ద్వారా సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నామని, ప్రస్తుతం లో బడ్జెట్, హై బడ్జెట్ సినిమాలకు ఎంత ధర ఉండాలనే అంశంపై కమిటీ చర్చిస్తోందన్నారు. ఎంత శాతం ఏపీలో చిత్రీకరణ జరపాలన్న అంశంపై నిబంధనలు నిర్ణయిస్తామన్నారు. షూటింగ్ లతో పాటు పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్ణయాలుంటాయన్నారు. ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్న తర్వాత త్వరలోనే కొత్త జీవో జారీ చేస్తామన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత నిర్మాతలకు ప్రభుత్వం అండగా ఉండేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇండియాలో ఏపీని చలచిత్ర నిర్మాణానికి ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహిస్తామన్నారు.

## సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు : మంత్రి బిసి జనార్దనరెడ్డి

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాత వార్తప్రతి నిధి:** గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పవిత్ర తిరుమల క్షేత్రంలో అనేక అక్రమాలు, మహాపాపాలు జరిగాయని రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వారి సౌకర్యాల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా నిర్లక్ష్యం వహించిందని జనార్ధన్ రెడ్డి విమర్శించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాత్రపై కూడా ఇప్పుడు ప్రజలకు స్పష్టత వస్తోందని, అయితే ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో ప్రక్షాళన మొదలుపెట్టామని, ప్రసాదాలకు వాడే నెయ్యితో సహా అన్ని పదార్థాలను కఠినంగా పరీక్షించాకే వినియోగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున వైకుంఠం దర్శనం ద్వారా 90 శాతానికి పైగా సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. అసలు దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ లాంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు పెద్ద తప్పిదమని ప్రజలు భావిస్తున్నారన్నారు. గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని జనార్ధన్ రెడ్డి చెప్పారు. డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని, సీఐఐ



సదస్సుల ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు విశ్వసనీయ గమ్యస్థానంగా మారిందన్నారు. కొత్త పోర్టులు, ఐదు విమానాశ్రయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ప్రతిపక్షం తీరు మారాలి ప్రతిపక్ష నేతలు పెట్టుబడిదారులను భయపెట్టేలా మాట్లాడటం దురదృష్టకరమని, వారి బెదిరింపులకు ఎవరూ భయపడరని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు వైసీపీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదన్నారు.

## బ్రాడ్‌గేజ్ లైన్ కోసం మరో 300 ఎకరాల భూసేకరణకు రైల్వేశాఖ నోటిఫికేషన్ జారీ

**- అమరావతి మీదుగా ఎర్రుపాలెం - నంబూరు స్టేషన్ల మధ్య ఈ లైన్ నిర్మాణం**

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘకాలం స్వప్నంగా మిగిలిన ఎన్టీ జిల్లా (పశ్చిమకృష్ణా)పశ్చిమ ప్రాంత వాసులకే రైలు సదుపాయం అందుబాటులోకి రానున్నది.అమరావతి మీదుగా ఎర్రుపాలెం- నంబూరు స్టేషన్ల మధ్య నిర్మిస్తున్న బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ కోసం మరో 300 ఎకరాల భూసేకరణకు రైల్వేశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రమారమీ నాలుగున్న దశాబ్దాలుగా ఉమ్మడి ఏపీలోను,ఇప్పటి నవ్యాంధ్రలోను రైలు లైను ఏర్పాటు ప్రతిపాదనలున్నా, కార్యచరణకు నోచలేదు.జగ్గయ్యపేటలో రైలు స్టేషన్ ఉన్నా అది గూడ్స్ బండ్లకు పరిమితమైంది.దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా రైలు లైను ప్రతిపాదనలు ముందుకు సాగలేదు.అమరావతి మీదుగా ఎర్రుపాలెం- నంబూరు స్టేషన్ల మధ్య బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ నిర్మాణంకు కేంద్రం అనుమతినివ్వడంతో ఆ కల నెరవేరే అవకాశాలు మెరుగుపడ్డాయి.ఈ క్రమంలో ఎన్టీఆర్ జిల్లాలోని వీరులపాడు, కంచికచర్ల మండలాల్లోని 8 గ్రామాల్లో 495 సర్వే నంబర్ల పరిధిలోని భూములను సేకరించాలని నిర్ణయించింది. ఇందులో ప్రైవేటు, ప్రభుత్వ, ఎసైన్డ్ భూములున్నాయి. పరిటాల గ్రామ పరిధిలో ఒక చోట 2.942 ఎకరాల గెస్ట్‌హౌస్ సైట్‌కు సంబంధించి హైకోర్టులో 3 పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపింది. ఈ భూముల సేకరణకు 2024 డిసెంబర్ 21న ప్రకటన ఇచ్చిన తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి సంబంధిత అధీకృత అధికారి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, వాటన్నింటినీ పరిశీలించిన తర్వాత ఈ రైల్వే లైన్



నిర్మాణం కోసం ఈ భూములను సేకరించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఇందులో పేర్కొన్న భూములన్నీ ఇక మీదట కేంద్ర ప్రభుత్వానికి చెందుతాయని స్పష్టం చేసింది. అమరావతి మీదుగా ఎర్రుపాలెం నంబూరు మధ్య నిర్మించనున్న 56.53 కి.మీ. బ్రాడ్‌గేజ్ లైన్ నిర్మాణం కోసం ఇబ్రహీంపట్నం మండలం లో 77.154 ఎకరాల భూమి సేకరించాలన్నారు.

వార్త

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.

-ఐ.జాన్సన్

# గ్రామీణ ఉపాధి 'భరోసా' పదిలమేనా?

**ప్రపంచ ఆర్థిక మాంద్యం, కరోనా సమయంలో కోట్లాదిమంది వలస కూలీలు మనదేశంలో ఆర్థికంగా ఎటువంటి ఒడిదొడుకులను ఎదుర్కోలేదంటే ప్రత్యేక కారణం ఉపాధి హామీ చట్టమే. రాష్ట్ర విభజన సందర్భంలో సాక్షాత్తు పార్లమెంట్లో ముక్తకంఠంగా ఇస్తామన్న ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తాన్నన్నవారు ఇప్పటివరకు ఆ ఊసేలేదు. అటువంటిది 40శాతం నిధులు రాష్ట్రాలు సమకూర్చుకోవాలంటే ప్రస్తుతమున్న తెలుగు రాష్ట్రాలకు వీలవుతుందా, పనిరోజులు పెంచి కేంద్రం నిధులకు నీళ్లొదిలింది ఈ కొత్త చట్టంతో. పార్లమెంటులో మన రాష్ట్ర పార్టీలు ఈపథకంపై రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితిని లేదా వారిసలహాలు, సూచనలు ఇవ్వకపోవడం గ్రామీణ పేదకూలీలను పరిహసించ డమే అవుతుంది.**

డా. ఎ. భాగ్యరాజ్

చారిత్రాత్మక ఉపాధి హామీ చట్టంలో వచ్చిన మార్పులు గ్రామీణ కూలీ, కార్మికుల హక్కులను బలపరుస్తాయా లేదా అనే భయాలు మొదలయ్యాయి. బలహీనత చట్టంలో కాదు ఉద్దేశంలోను, నిర్మాణపరంగా ఉందా అనేది చూడాలి. ఉపాధి హామీ ఒక పథకం కాదు, ఒక హక్కు. భారత ప్రజాస్వామ్యంలో ఉపాధిహామీ పథకం (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) కేవలం పేదలకు పనికల్పించే ప్రభుత్వ పథకం మాత్రమే కాదు. అది గౌరవంగా బతికే హక్కుకు అనుబంధమైన ఒక సామాజిక భద్రతా చట్టం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు అంటే కేవలం ప్రాణం నిలుపుకోవడం కాదు, గౌరవంతో బ్రతికేందుకు అవసరమైన పని, ఆహారం, ఆశ్రయం, భద్రత అన్నీకూడా ఈ చట్టంలో భాగమే. ఈపథకానికి చట్ట రూపం ఇచ్చిందే 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టం. 1990ల తర్వాత భారతదేశం ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఉద్యోగాల తగ్గింపు, వ్యవ సాయ రంగంలో సంక్షోభం, గ్రామీణ నిరుద్యోగం పెరుగు దలవలన రైతులు కూలీలు, కూలీలు, వలస కూలీలు గ్రామాలు వదలి వెళ్లటం వలనఖాళీ అవుతున్న ఊర్లుగా మారాయి. ఈ సామాజిక విపత్తుకు సమాధానంగా రూపొందిందేఉపాధి హామీ చట్టం. ఈ చట్టం వలన ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజులు పని హక్కుగా ఇవ్వడం జరిగింది. స్థానికంగా ఉపాధి కల్పించడం వలన వలసలను అరికట్టడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ప్రధానమైనది. ఉపాధి లేకపోతే ఆహారం లేదు, ఆరోగ్యం లేదు, విద్య లేదు, స్వేచ్ఛలేదు. ఉపాధి హామీ చట్టం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంకాదు, డిమాండ్ చేసినప్పుడు పని ఇవ్వాల్సినది ప్రభుత్వ బాధ్యత. పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ఇదే చట్టం లక్షణం. స్వాతంత్ర్యానంతరం ప్రజలలో గణనీయమైన మార్పును అందించిన పథకాలలో జాతీయ ఉపాధి హామీ పథకం ఒకటి. మన్మోహన్ సింగ్ ప్రధాని కాలంలో ప్రముఖంగా చెప్పుకోవలసిన ప్రధానమైన పథకంగా చెప్పుకోవచ్చు. ఇది నగర గ్రామీణ ఆర్థిక వ్యత్యాసాలను రూపుమాపడానికి, గ్రామాల్లో పంటకాలం మినహా నిరుద్యోగం ఎక్కువగా ఉంటుంది. దాని వలన వలస కూలీలుగా పక్క రాష్ట్రానికో, పట్టణానికో ఎక్కువగా ఉండేది. దానిని రూపుమాపడానికి వచ్చిన పథకమే ఈ ఉపాధి హామీ పథకం(2005). తరువాత ఇది చట్టంగా రూపు దిద్దుకొని 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా మారింది. ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం ప్రజల మధ్య ధనచక్రాన్ని పెంచడమే ప్రధాన ఉద్దేశం. తొలిదశలో ఉపాధి హామీ 2006-2013 మధ్య కోట్లాది మంది గ్రామీణ పేదలకు ఉపాధి, మహిళల భాగస్వామ్యం 50 శాతానికి పైగా దళితులు, ఆదివాసీలకు ఉపాధి కల్పించింది. గ్రామాల్లో చెరువులు తవ్వడం, రహదారులు, కాలువలు నిర్మించుకోవడం వలన గ్రామీణ పేదల ఆదాయం పెరగడం, స్థానిక మార్కెట్లకు గిరాకి, పేదరికం తగ్గడానికి ముఖ్య కారణంగా మారింది. 2014 తర్వాత పాలకుల దృష్టిలో ఉపాధి హామీ చట్టం భారంగా, పేదలను సోమరులుగా చేసే పథకంగా, ఉత్పాదకత లేని ఖర్చుగా చూడడం కారణంగా బడ్జెట్ కత్తిరింపులు, చెల్లింపుల్లో ఆలస్యం, పని దినాల తగ్గింపు, హక్కుగా ఉన్న ఉపాధి వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడింది. ఉపాధి హామీ చట్టం ప్రకారం డిమాండ్ ఉన్నంత పని ఇవ్వాలి. నిధులు అడ్డంకికాకూడదు. కానీ వాస్తవం ఏంటంటే సంవత్సరాంతానికి నిధులు ఖాళీ అని, నెలల తరబడి కూలీ వేతనాలు బకాయి చెల్లించక పోవడం, రాష్ట్రాలపై నిందలేయడం పూర్తిగా చట్ట ఉల్లంఘన తప్పించుకొనే ప్రక్రియగా మారింది. ప్రస్తుత పథకం (విబిజి రామ్‌జి)బిజెపి ప్రభుత్వం ఎటువంటి ముందస్తుగా




ప్రతిపక్షాలకు తెలియజేయకుండా, చర్చలు జరపకుండా నిన్నటి శీతాకాల సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన ఈ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబిజిరామ్‌జి) గురించి మొదటిదిగా చెప్పుకోవలసింది ఏదైనా పని ఉంటే మాత్రమే పనికి తీసుకుంటాము అనేది. దీనివలన పని ఇవ్వాలనే చట్టం నీరుగారిపోతుంది అనేది ప్రతిపక్షాల ఆదోళన. రెండోది డిమాండెపై పని చేయండి అనేది పోయి, ఆ గ్రామంలో ఉండే పనికి ఎంతమంది, ఎన్నిరోజులు అవసరమో అన్నిరోజులు మాత్రమే పని ఉంటుంది. ఒకొక్క రాష్ట్రానికి తగ్గట్టు రోజు కూలీ నిర్ణయించబడుతుని అని చెబుతూ రాష్ట్రాలు 40 శాతంనిధులు సమకూర్చుకోవాలని పెట్టడం రాష్ట్రాలకు ఇబ్బందికరమైనది. రాష్ట్రాల నుంచి పన్నులన్నీ కేంద్రంతీసుకొని రాష్ట్రంపై బరువు పెడితే ఎలా? చట్టంగా ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వం సరిగా నిధులివ్వడం లేదు. అటువంటిది బాధ్యతల పేరుతో రాష్ట్రంపై40శాతం నిధులను సమాకూర్చుకోవడానికి భాగస్వామ్యం చేసి కేంద్రం వెనక్కితగ్గడమే ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ఇది ఒకరకంగా కేంద్రం చేస్తున్న రాజకీయమే. పాత ఉపాధి హామీలో 33శాతం మహిళలకు ప్రథమంగాఉండాలి. కానీ ఈ చట్టంలో కచ్చితమైన సంఖ్య చెప్పలేదు. మహిళలు, దళితులు, ఆదివాసీలు మొదట నష్టపోతారు. ఉపాధి హామీ బలహీనపడితే ముమ్మాటికీ గ్రామాలలో పేదమహిళల ఆదాయం తగ్గుతుంది. దళితుల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతింటుంది. ఆదివాసీల జీవనాధారం కూలిపోతుంది. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, సామాజిక న్యాయంపై దాడిగా చూడవలసి వస్తోంది. డిజిటలైజేషన్ పేరుతో ఆధార్ లింకింగ్, మస్టర్ (హాజరు పట్టిక)రోల్ ఫోటోలు పెట్టడం మంచిదే. వాటివలన గ్రామాలలో పని వాటి విలువలలో పారదర్శకత ఉంటుంది. కానీ అందరికి ఆండ్రాయిడ్ చరవాణి అందుబాటులో ఉంటుందా అనేది ప్రశ్న. దేశవ్యాప్తంగా ఉన్న పేదవారికి అడిగినన్ని రోజులు వారు డిమాండ్ చేసినన్ని రోజులు పని ఇవ్వాలనేది పాత చట్ట రూపకల్పనకు ఆత్మ. కానీ ఈ చట్టంలోని సెక్షన్ 5(1) ప్రకారం ఎప్పుడు, ఎక్కడ పథకం అమలౌతుందనే విచక్షణాధికారం కేంద్రం చేతిలో ఉంటుంది. ఇది ఆమోద యోగ్యమైనది కానిది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి నడిపించిన గాంధీ పేరుని ఈ పథకంపేరు నుండి తీసివేయడం వారిరాజకీయ దురుద్దేశాన్ని తెలియజేస్తుంది. చూస్తుంటే ఒక విధంగా ఇది రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. బిజెపి గత పదిసంవత్సరాలనుండి మొదటి నాళ్లలో ఇందిరాగాంధీని అత్యవసర (ఎమర్జెన్సీ) కాలాన్ని చూపించి పదేపదే ఆమెను తక్కువ చేసి చెప్పారు. తరువాత నెహ్రూని చైనాతోయుద్ధం, కాశ్మీర్ వ్యవహారం, సోషలిజంపై నిరంతరం చిన్నబుచ్చే పనిచేయడం చేస్తున్నారు. ఆ క్రమంలోనే గాంధీ పేరును ఈ ఉపాధి హామీపేరును మార్చి రాముడి పేరు చేర్చిమత రాజకీయానికి స్థిరమైన బీజంవేస్తోంది. అన్ని మతాలవారు ఈ పథకంలో పనిచేసే వారుంటారు. కానీ ఈ ప్రభుత్వం జాతీయ నాయకుల స్ఫూర్తిని మరచి మతరాజకీయానికి తెరలేపింది. రాముడి పేరుచేర్చాలంటే కొత్తగా ఒకపథకం పెట్టిచేయలేరా! ఒక విధంగా భవిష్యత్తు తరాలకు మతవాదాన్ని పెంచే విధంగా ఉంది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి నడిపించిన నాయకులను దూరంచేయడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. గాంధీ దేశ నిర్మాణాన్ని తన సిద్ధాంతాలతో, త్యాగాలతో, పోరాటాలతో ఒక్క చుక్క రక్తం చిందించకుండా ముందుకు నడిపించి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు. ఇప్పటికీ ఈదేశంలో అంతఃకలహాలు, మతకలహాలు లేకుండా ఉన్నాయంటే కారణం ఆయన నడిచిన, చూపిన దారి వల్లనే. అంతటి మహనీయుని పేరుని గ్రామీణ ఉపాధి చట్టం నుంచి తొలగించడం దేశానికే అవమానకరమైనది. ఈ పథకం వలన ముఖ్యంగా రైతుల ఆత్మహత్య, వలసలు తగ్గింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం, కరోనా సమయంలో కోట్లాదిమంది వలస కూలీలు మనదేశంలో ఆర్థికంగా ఎటువంటి ఒడిదొడుకులను ఎదుర్కోలేదంటే ప్రత్యేక కారణం ఉపాధి హామీ చట్టమే. రాష్ట్ర విభజన సందర్భంలో సాక్షాత్తు పార్లమెంట్లో ముక్తకంఠంగా ఇస్తామన్న ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తాన్నన్నవారు ఇప్పటివరకు ఆ ఊసేలేదు. అటువంటిది 40శాతం నిధులు రాష్ట్రాలు సమకూర్చుకోవాలంటే ప్రస్తుతమున్న తెలుగు రాష్ట్రాలకు వీలవుతుందా, పనిరోజులు పెంచి కేంద్రం నిధు లకు నీళ్లొదిలింది ఈ కొత్త చట్టంతో. పార్లమెంటులో మన రాష్ట్ర పార్టీలు ఈపథకంపై రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితిని లేదా వారిసలహాలు, సూచనలు ఇవ్వకపోవడం గ్రామీణ పేదకూలీలను పరిహసించడమే అవుతుంది. మన తెలుగు రాష్ట్రాల పార్లమెంటు సభ్యులు బెంగాల్, తమిళనాడు సభ్యులను చూసినేర్చుకోవాలి. ప్రభుత్వాలకు పథకాల పేర్లమార్పు మీదఉన్న శ్రద్ధకంటే నిర్వహణ మీదచూపిస్తే బాగుంటుంది. ●

## ముదిమిలోనూ ఊరట!

వృద్ధాప్య వేగాన్ని వ్యాయామం ద్వారా తగ్గించుకోవచ్చునంటే ఓస్ ఇంతేనా!? అని అనిపిస్తుంది. అలా అనడమే తప్ప రోజూ ఓ అరగంట వ్యాయామం చేద్దామంటే అసలు తీరికే చిక్కదు. ప్రతి ఒక్కరు తమ జీవనశైలిని ఎప్పటికప్పుడు ఒత్తిడి, నిద్రలేమి, ఊబకాయాల దుష్ప్రభావాల నుంచి బయటపడే స్థాయిలోకి మార్చుకోవాలంటే కాస్త కష్టమే మరి! అలా మార్చుకోకపోతే ఆరోగ్య రీత్యా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని 'న్యూ సైంటిస్ట్' అనే శాస్త్ర విజ్ఞాన ఆంగ్ల పత్రిక ఒక అధ్యయన వ్యాసంలో ప్రస్తావించింది. ప్రపంచవ్యాప్తంగా వృద్ధాప్య ఛాయలు తమ సహజ పెరుగుదలతో నిమిత్తం లేకుండా ముందస్తుగానే హెచ్చరించే పరిస్థితి కనపడుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి, వేడిమి, ఊబకాయం, హృద్రోగాలు, కేన్సర్ మనుషుల సహజ వయసుపై ప్రభావం చూపుతున్నాయన్న విషయం విదితమే. వాటి తీవ్రత తెలుసుకోకపోతే ముందస్తు మరణాలు సంభవించే అవకాశం లేకపోలేదు. ప్రపంచవ్యాప్తంగా గతంలో కంటే వేగంగా వృద్ధాప్యం తరుముకొస్తున్నట్లు వస్తున్న తాజా అధ్యయనాలు కొంత భయపెట్టేవే. అయితే ఇలాంటి ప్రమాదాన్ని తగ్గించుకోగల అవకాశాలపై శాస్త్రవేత్తల పరిశోధనలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఒకనాడు వృద్ధాప్యలో వచ్చే వ్యాధులు ఇప్పుడు అంతకన్నా చిన్న వయసులోనే సంక్రమిస్తున్నాయని వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో తాజాగా జరిగిన అధ్యయనంలో తేలింది. 1965కి ముందు జన్మించిన వ్యక్తులలో, ఇటీవలి దశాబ్దాలలో పుట్టిన వారిలో కంటే నిదానంగా వృద్ధాప్యపు ఛాయలు కనిపిస్తున్నాయి. 1965 తర్వాత జన్మించిన వారు ఎక్కువ ప్రభావానికి లోనవుతున్నారని, వీరికే వార్ధక్య లక్షణాలు కనపడుతున్నాయని గుర్తించింది. వృద్ధాప్యం, వృద్ధాప్య బాధలు, వ్యాధుల లక్షణాలు, సంక్రమిస్తున్న వ్యాధులపై జరిగిన అధ్యయనంలో ఎన్నో విషయాలను శాస్త్రజ్ఞులు గుర్తించారు. 2016లోఊబకాయంపై అధ్యయనం చేస్తున్న స్పెయిన్ వైద్య పరిశోధకులబృందం గుర్తించింది. ఊబకాయ జీవ సంబంధమైన ప్రభావాలు వృద్ధాప్యాన్ని ముందే తెస్తున్నాయని చెప్పారు. ఊబకాయం వల్ల కొవ్వు కణాలు పెరిగే పరిస్థితులు, ఆ తర్వాత అవి కరిగే అంశాల్ని పరిశీలించి చూస్తే వ్యాయామం వల్లకలిగే ప్రయోజనాలు తెలుస్తాయి. సామర్థ్యం క్షీణించటం, జీవక్రియల్లో చురుకుదనం తగ్గటం, వాతం మూలంగా కండరాలు, ఎముకలు, గుండె నాళాల వ్యవస్థ సహా శరీరంలోని అనేక అవయవాల పనితీరు సన్నగిల్లటం ఇందుకు కారణమని పరిశోధకుల శాస్త్రీయ అంచనా. నిరుడు వాషింగ్టన్ విశ్వవిద్యాలయ పరిశోధన శాలలలో శీఘ్ర వృద్ధాప్యాలను గమనించేందుకు 1లక్ష 50వేల మంది రక్త నమూనాలను ప్రదర్శించారు. ఆ నమూనాలన్నీ 37నుంచి 54 ఏళ్ల వయసు వారివే. ఆ పరిశోధనలో 1965 తర్వాత జన్మించిన వారిలో 17శాతం వృద్ధాప్య ఛాయలు ఎక్కు వ వేగవంతంగా ఉన్నట్లు తేలింది. వారిలో ముందుగానే ఊపిరితిత్తులు, జీర్ణావయవ, గర్భాశయ, పేగు క్యాన్సర్లు వచ్చే సంకేతాలు కనిపించాయి. నడి వయస్కులు కేవలం ఊబకాయం వల్లనే వృద్ధాప్యానికి చేరువవుతున్నారని నిర్ణయించారు. వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్ డేటా ప్రకారం 519ఏళ్ల వారిలో ఊబకాయం రేట్లు 1975 - 2022మధ్య సుమారు 1000 శాతం వరకు పెరిగాయి. జీవనశైలిలో మార్పులు చేసుకోవటం ద్వారా ఊబకాయాన్ని, వృద్ధాప్య వేగాన్ని తగ్గించుకోవచ్చని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. వయోవేగాన్ని గుర్తించి వారు అంత వేగంగా ఎందుకు వృద్ధాప్యంలోకి జారుకుంటున్నారో తెలుసుకునేందుకు 'ఎపి జెనెటిక్' పరీక్ష చేస్తారు. తద్వారా ఆ వ్యక్తి డీఎన్ఏలో మార్పులను గమనించి వారి వృద్ధాప్యవేగాన్ని అంచనా వేస్తారు. దానిని బట్టి కూడా పలు జాగ్రత్తలు తీసుకునే వీలుంది. ఇది రోజువారీ ప్రక్రియ కాదు. కనుక తరచు పరీక్షలు చేసుకోవడం సాధ్యంకాదు. ఊబకాయులందరూ సాధారణంగా తీసుకునే జాగ్రత్తలే తీసుకుంటే అనారోగ్యం పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. జీవన శైలి తేడా లతో కొంతమంది వారి వాస్తవ వయసు కంటే 10 ఏళ్లు ఎక్కువగాలేదా 10ఏళ్లు తక్కువగా కనిపిస్తున్నారు. ఆరోగ్య కరమైన ఆహారం, లేదా బరువు తగ్గించే మందుల ద్వారా ఊబకాయాన్ని నివారించటం ద్వారా వయసు మీద పడే వేగాన్ని తగ్గించవచ్చు. ముందస్తు వార్ధక్యానికి కేవలం ఊబకాయం, ఒత్తిడి, కాలుష్యం కాదు. వాతావరణ మార్పులూ దోహదపడుతున్నాయి. శరీరంలోని అవయ వాలు సతాయించకుండా ఉంటే శతాధిక వత్సరాలు బతి కేయడం అలాంటి పరిస్థితి చక్కని వ్యాయామం ద్వారానే సాధ్యమని చెప్పిన మాటలను నమ్మడం తప్పని సరి. ప్రపంచంలోనే అమెరికాలో ఉన్న కెన్ని నికోలే 115 ఏళ్లు బతికింది. జపాన్‌కు చెందిన మి స్వాజుకి 117 ఏళ్లు. ఇప్పటికీ బతికేఉంది. ఇవి నిదర్శనాలు కాదనగలమా! ఈ ఏడాది ఆరంభంలో సదరన్ కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో 50 ఏళ్ళు పైబడిన 3,686 మంది వివరాలను పరిశోధించారు. వాతావరణంలోని అధిక స్థాయిలకు గురైన వ్యక్తులు మరింత వేగంగా వృద్ధాప్యానికి చేరువవుతున్నారని, ఉష్ణోగ్రతలో ప్రతి 10శాతం పెరుగుదల వారి వయసును 1.4 నెలలు పెంచుతోందని కనుగొన్నారు. గత ఆగస్టులో హాంకాంగ్ విశ్వవిద్యాలయం లో జరిగిన మరో అధ్యయనంలో 25 వేల మంది వయోజనుల డేటా పరిశీలన చేసి వారి శారీరక, మాన సిక ఆరోగ్య పరిస్థితులను బట్టి స్థిరమైన వ్యాయామమే మేలని నిర్ణయించారు. వృద్ధాప్య వేగాన్ని వ్యాయామం ద్వారా తగ్గించుకోగలగడం శుభకరం.

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్. లాంగ్‌ఫెలో

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు. ఎమర్సన్

# కమ్యూనిస్టు ఆలోచనల తిరోగమనం!



అభిషేక్ జగిని

ఇటీవల కేరళ రాష్ట్రంలో ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు భారత రాజకీయాల్లో ఓ కొత్త అధ్యాయానికి నాంది పలికాయి. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ-ఎన్డీయే కూటమి స్పష్టమైన మెజారిటీ సాధించి, 45 ఏళ్లుగా కొనసాగిన ఎల్డీఎఫ్ ఆధిపత్యాన్ని చరిత్రలో నిలిచిపోయేలా తుడిచిపెట్టింది. 100 వార్డుల్లో 51 స్థానాలు గెలుచుకుని, తొలి సారిగా మేయర్ పదవిని చేపట్టబోతోన్న బీజేపీ విజయం, కేరళ యువత అభివృద్ధి, ఆధునికత వైపు తలంచిన స్పష్టమైన సంకేతం. ఇది కేవలం రాజకీయ విజయం కాదు. కమ్యూనిస్టు ఆలోచనాపద్ధతి కూలిపోతున్న సంకేతం. త్రిపుర, బెంగాల్ అనంతరం ఇప్పుడు కేరళలో కమ్యూనిస్టు ఆధిపత్యం వెనక్కి వెళ్లడం, భారత రాజకీయ పరిణామంలో సహజమైన తదుపరి ఎనర్జీ మార్పు అని చెప్పవచ్చు. తిరువనంతపురంతోపాటు మొత్తం 93వార్డులు గెలుచుకున్న బీజేపీ, పాలక్కాడ్ మున్సిపాలిటీలో తన పట్టు కొనసాగించింది. త్రిపునితురలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడం, గత ఎన్నికలతో పోలిస్తే గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీనడ్డా ఈ విజయాన్ని కేరళలో మార్పుకోసం ప్రజల కోరికగా విశ్లేషించారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత కేరళ దృష్టి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన రహదారులు, ఆరోగ్యం, విద్యవంటి అభివృద్ధి కార్యక్రమాలు యువతను ఆకర్షిస్తున్నాయి. ఉదాహరణకు, తిరువనంతపురంలో డెలివరీ వర్కర్‌గా ప్రారంభించి ఎన్నికల్లో విజయం సాధించిన శ్రుతి ఎమ్ వంటి అభ్యర్థులు పార్టీని ప్రతిబిం బించే మెరిట్ ఆధారిత వ్యవస్థకు నిదర్శనం. ఇది వంశపారంపర్య రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక విలువలను నిలబెడుతోంది. కమ్యూనిస్టు ఆధిపత్యం కుంగిపోతుంది. త్రిపురలో ఒకశాతం ఓట్లతో ప్రారంభించి బీజేపీ రెండుసార్లుప్రభుత్వం ఏర్పాటు చేసింది. బెంగాల్‌లో సీపీఎమ్ ఆస్తిత్వమే ప్రశ్నార్థకమైంది. ఇప్పుడు కేరళలో ఎల్డీఎఫ్ ఒక్క కార్పొరేషన్‌కే పరిమితమైంది. ఉత్తర కేరళలో ముస్లిం ఓటర్ల లో కూడా కొత్త తరహా ఆలోచన చోటు చేసుకుంటోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పినట్టుగా, కేరళలో 25శాతం ఓటు షేర్ సాధించాలని బీజేపీ తీసుకున్న సంకల్పం ఈ ఫలితాలతో మరింత బలమైనది. బీజేపీ నాయకులు సోషల్ మీడియాలో యువత అభివృద్ధి, జాతీయ వాదం వైపు మొగ్గ చూపుతున్నట్టు విశ్లేషిస్తున్నారు. న్యూస్ రిపోర్టులు కూడా ఈ ధోరణిని ధృవీకరిస్తున్నాయి. హిందూ ఓటర్లు బీజేపీ వైపు సానుకూలంగా మారుతున్నారు. ఎల్డీ ఎఫ్ హిందూ అవుట్‌రీచ్ విఫలమైంది. సమతుల్య దృష్టితో చూస్తే యూడీఎఫ్ (కాంగ్రెస్ నేతృత్వం) ఇప్పటికీ నాలుగు కార్పొరేషన్లు, అనేక పంచాయతీలు గెలుచుకొని ఆధిక్యంలో నిలిచింది. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ బీజేపీ ప్రదర్శన 'చారిత్రాత్మకమని' పేర్కొనడం, రాష్ట్రరాజకీయ డైనమిక్స్ మార్పుకు ప్రతీక. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బీజేపీ బలపడటం అవసరమే అయినప్పటికీ, ఈఎన్నికల ఫలితాలు యూడీఎఫ్-ఎల్డీఎఫ్ మధ్యసుదీర్ఘ ద్వంద్వ రాజకీయాలకు సవాల్ విసురుతున్నాయి. ముగింపుగా, కేరళ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ వ్యాప్తిని, కమ్యూనిస్టు క్షీణతను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. ఉత్తరంనుంచి దక్షిణం వరకు వికసిత భారత్" దిశగా యువత ముందుకు సాగుతోంది. ●

# ప్రజావాక్కు



### వృద్ధులు అనాథలు కాకూడదు !

**తల్లిదండ్రుల** ఆస్తులుపంచుకోవటానికి కొడుకులు, కూతుళ్లు ముందుకు వస్తారు. తల్లిదండ్రుల్ని ప్రేమగా చూసుకునేందుకుమాత్రంవాళ్ళమనస్సులు వెనక్కిపోతున్నాయి. ఇప్పుడేదోవయస్సులో వుండి, ఆరోగ్యంతో, ఒంటిబలంతో ఉన్నామనుకుంటే పొరపాటు. ఎప్పుడూ ఇలాగే ఉంటామనుకుంటే మహాపొరపాటు. అందరికీ వయస్సు పెరుగుతుంది. వృద్ధాప్యం వస్తుంది. చేసుకోలేని స్థితి దాపురిస్తుంది. ఇప్పుడు కళ్ళుమూసుకుపోయికన్నవాళ్ళని అనాదరణకి గురిచేసి, అసహించుకొని, అన్యాయంచేస్తే చేసుకున్నవాడికిచేసుకున్నంత మహదేవ!అన్నట్లు రేపువీళ్ల కొడుకులు, కూతుళ్లు అలాగేచేస్తారు. అప్పుడు తెలుస్తుంది చేసిన పాపమేమిటో! కొడుకులు, కూతుళ్ళ అభివృద్ధి కోసంఇదివరకు అమ్మ, నాన్నపడిన ఆరాటాన్ని, ఆతృతని, ఆవేదనని గుర్తు చేసుకొని, అర్థం చేసుకొని, తమ ఇంత అభివృద్ధికి వాళ్లే కారణమని వాళ్ళనిఅనాథల్ని చేయకుండా, చూసుకోవాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

**ఇటీవలి** కురిసిన భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంత రోడ్లు ప్రమాదకరంగా మారాయి. చాలా గ్రామాలలో పొలాల నుండి భారీగా కురిసిన వర్షపు నీరు రోడ్ల పై నుండి ప్రవహించి రోడ్లు కోతకు గురైయ్యాయి. ఈ పరిస్థితుల్లో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగేవిధంగా తయారయ్యాయి. అదేవిధంగా రోడ్ల వెంట కంపచెట్లు పెరిగివాహనదారులు గాయపడేవిధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి.

- టి. యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

### ఆయుర్వేద వైద్యంపై దృష్టి

**మనదేశంలో** 95శాతం వ్యక్తులు అల్లోపతి వైద్యంపైనే ఆధారపడ్డారు. ఈ వైద్య విస్తృత పరిశోధన పరిస్థితులకు కారణంగామారింది. ఇటీవల జాతీయస్థాయిలో సంప్రదాయవైద్యం కూడా అందుబాటులోకి వచ్చి ప్రత్యామ్నాయ ఎంపికకు వైద్యశాలలు, మందులు వగైరా ఏర్పాటు నిమిత్తం దృష్టిసారించారు. ఆయుర్వేద వైద్యం తక్కువ ఖర్చుతో ప్రజలు అలవాటు పడడం మంచిది.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### భారత్‌కు కృతజ్ఞత చూపాలి

**భారత్** చరిత్రలో నిలిచిపోయే గొప్పసహాయం 1971లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మొక్కవోని సంకల్పంతో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి బంగ్లాదేశ్ అనే దేశాన్ని నిర్మించినందుకు ప్రతీ బంగ్లా పౌరుడు భారత్‌కు జీవితాంతం కృతజ్ఞత చూపాలి. ఈ ప్రయత్నంలో బంగ్లా బంధువుగా పేరుగాంచిన షేక్ ముజఫర్ రహ్మాన్‌నిత్యంమన మహాత్మాగాంధీని స్మరించుకోవాలి. ఆయన విగ్రహానికి జయంతి, వర్ధంతి రోజున పూలదండలు వేసి ఆయన చేసిన కృషిని తలచుకోవాలి. ఆయన కుమార్తె షేక్ హసీనా పాలనవరకు భారతదేశంతో స్నేహహస్తాన్నిసారించింది. ఇప్పుడా బంగ్లాదేశ్ కృతజ్ఞతగా మెలగవలసిన సమయంలో కృతఘ్నత చూపిస్తున్నది. అవామీలీగ్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దెదించిన మూల విరాట్టుగా చెప్పబడుతున్న షరీఫ్ ఉస్మాన్ హాది మరణంతో ఈ విధ్వంస కాండ జరిగిందని వార్త. అన్ని ప్రజా ప్రభుత్వాలు ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వైద్య కళాశాలల విస్తరణ అవసరం

వైద్య విద్యను, ఆరోగ్య సేవలను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగాఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రభుత్వ వైద్య కళాశాలల విస్తరణ అవసరంగా మారింది. ప్రస్తుతం లభ్యమవుతున్న గణాంకాల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రైవేటువైద్య కళాశాలల సంఖ్య ప్రభుత్వ కళాశాలల కంటే ఎక్కువగాఉంది. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 18 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణలో ఇటీవల 8 కొత్త కళాశాలలు మంజూరు కావడంతో ప్రభుత్వ కళాశాలల సంఖ్య 34కి పెరిగింది. ప్రభుత్వ వైద్య కళాశాలలు విద్యా, సామాజిక రీత్యా అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సర్పంచ్‌ల బాధ్యతలు

**నూతనంగా** ఎన్నికైన సర్పంచ్‌లు ఆయా గ్రామాలలో ఇతర కులాలు, గ్రామాలు, ఇతర మండలాలకు చెందినవాళ్ళు ఎస్సి, ఎస్టీ, వికలాంగులకు సంబంధించిన ఇంటి స్థలం అక్రమంగా ఆక్రమించి మరుగు దొడ్లు, స్నానం గదులు నిర్వహించడం జరుగుతుంది. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీచట్టం కిందకేసులు నమోదు చేసి ఎస్సీ ఎస్టీల వికలాంగుల భూములు వారికి అప్పగించి తగిన న్యాయం చేసే విధంగా ప్రభుత్వం నూతన సర్పంచులకు ఆదేశాలు జారీ చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సామాజిక రుగ్మతల నుంచి బయటపడలేమా?

మేకిరి దామోదర్

ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని అందరికీ తెలుసు. దీనిపై ప్రభుత్వాలూ, వైద్య నిపుణులూ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకు, మద్యం ఉత్పత్తులపై భయానక చిత్రాలు, ప్రకటన బోర్డులు, సినిమాల్లో కూడా మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అనే హెచ్చరికలు తప్పనిసరిగా దర్శనమిస్తుంటాయి. అయితే ఈ హెచ్చరికలు చూసి నిజంగా ఎంతమంది ఈ దురలవాట్లకు దూరమవుతున్నారు? సమాధానం అందరికీ తెలిసినదే. హెచ్చరికలు పెరుగుతున్నా, వ్యసనాలు తగ్గడం లేదు. ఫలితంగా ప్రాణాంతకమైన క్యాన్సర్లు, గుండె జబ్బులు, కాలేయవ్యాధులు వంటి అనేక రుగ్మతలు పెరుగుతున్నాయి. ఎన్నో పచ్చటి సంసారాలు ఈ వ్యసనాలబారిన పడి ఛిన్నాభిన్నమవుతున్నాయి. ధూమపానం, మద్యపానం వంటి ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే ఉత్పత్తులను సమూలంగా నిర్మూలించాల్సి న ప్రభుత్వాలు, వాటిపై పన్నులు పెంచడమే పరిష్కారమని భావిస్తున్నాయా? పన్నులు పెరిగితే ప్రజలు వాడకం మానేస్తారని ప్రభుత్వంఆశిస్తుందా? వాస్తవానికి ఇది పనిచేయడం లేదు. ఎందుకంటే ఈ ఉత్పత్తులపై వచ్చే ఆదాయమే ప్రభుత్వ ఖజానాకు ప్రధాన ఆధారంగా మారింది. గ్రామీణ పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంపాదన ఈ దురలవాట్లలోనే కరిగిపోతోంది. ఒకవైపు ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరిట ఒక చేయి ధనం ఇస్తూ, మరోవైపు మద్యపానం, ధూమపానం ద్వారాపన్నుల రూపంలో ప్రజల జేబులను ఖాళీ చేయడం పరిపాటిగా మారింది. ఇది నిజంగా సంక్షేమ పాలనా? లేక ద్వంద్వ విధానమా? ప్రజారోగ్యాన్ని కాపాడాల్సి న ప్రభుత్వాలే ఈ వ్యసనాల ద్వారా ఆదాయం సంపాదించడమే అత్యంత విషాదకరమైన వాస్తవం. ప్రజల ఆరోగ్యం కంటే ఆదాయమే ముఖ్యమన్న భావన ప్రభుత్వ విధానాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ధూమపానం, మద్యపానం విడివిడిగా ప్రమాదకరమే అయినా, ఈ రెండూ కలిస్తే ఆరోగ్యానికి మరింత ప్రమాదకరమని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు వ్యసనాలకు పరస్పర సంబంధం ఉందని శాస్త్రీయంగా రుజువైంది. సాధారణంగా ధూమపానం చేయని వారు కూడా మద్యం సేవించే సమయంలో పొగతాగడం గమనించవచ్చు. దీనికి కారణం ఏమిటి అనే అంశంపై సీసీఎంబీ పరిశోధకులు అధ్యయనం చేశారు. పొగాకులోని నికోటిన్ మద్యం తాగాలనే కోరికను పెంచుతుందని, అలాగే మద్యం సేవించిన వారికి నికోటిన్ తీసుకోవాలనే కోరిక మరింత బలపడుతుందని వారి పరిశోధనలో తేలింది. ఆల్కహాల్, నికోటిన్ పదేపదే తీసుకోవడం వల్ల మెదడులోని అభ్యాస సర్క్యూట్‌లో ఇవి జతగా మారతాయి. దాంతో ఒకటి తీసు



కుంటే మరొకటి కావాలనే తపన పెరుగుతుంది. ఈప్రక్రియ వ్యాధుల ప్రమాదాన్ని మరింత పెంచుతుందని, ప్రాణాంతకమయ్యే అవకాశాలుఎక్కువగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు వ్యసనాలు క్యాన్సర్, గుండె జబ్బులు, కాలేయ సమస్యలతోపాటు మానసిక ఆరోగ్యంపైకూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. విడివిడిగా ఈ వ్యసనాలను మాన్పించడానికి చికిత్సలు, మందులు ఉన్నప్పటికీ, రెండు అలవాట్లు కలిగినవారిలో చికిత్స ప్రభావం తక్కువగా ఉంటోంది. ఒక వ్యసనాన్ని లక్ష్యంగా చేసుకుని చికిత్స అందిస్తే, మరో వ్యసనం మరింత పెరిగే ప్రమాదం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. వ్యసనాల మూలం మద్యపానం, ధూమపానం ఒకదానితో ఒకటి బలంగా జతకట్టడానికి కారణం గ్లూటమేట్ అనే న్యూరోట్రాన్స్ మిటర్. ఇది మెదడులోని అతిపెద్ద ఉత్తేజక రసాయనం. ఆల్కహాల్, నికోటిన్ తీసుకోవడం వల్ల గ్లూటమేట్ స్థాయి పెరుగుతుంది. దీంతో మెదడులోని "రివార్డ్ సర్క్యూట్రీ" మరింత చురుకుగా మారి వ్యసనాన్ని కొనసాగించేలా చేస్తుంది. న్యూరాన్లు పరస్పరం సంభాషించుకునే విధానం, ఆనందం-విశ్రాంతి వంటి అనుభూతులు కలిగించే ప్రక్రియలపై ఈ పదార్థాల ప్రభావం ఇప్పటికే శాస్త్రవేత్తలకు స్పష్టమైంది. ఆహారం, శృంగారం, సామాజిక సంబంధాలు సహజంగా ఈ సర్క్యూట్రీని యాక్టివేట్ చేస్తాయి. కానీ మద్యపానం, ధూమపానం వంటి కృత్రిమ ఉత్తేజకాలు ఈ ప్రక్రియను దుర్వినియోగం చేసి మనిషిని వ్యసనాల బానిసగా మారుస్తాయి. ఇంతగా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని నియంత్రించి ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడం రాజ్యాంగం ప్రభుత్వాలకు విధించిన కర్తవ్యం. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈబాధ్యతను పూర్తిగా నిర్వర్తించలేకపోతున్నాయి. మద్యపానం, ధూమపానం వల్ల అధికంగా డబ్బు ఖర్చు చేసి అనారోగ్యం పాలవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆరోగ్యవంతమైన రాష్ట్రం, దేశంఎలాసాధ్యమవుతుంది? సామాజిక రుగ్మతల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నప్పటికీ, వీటిపై వచ్చే ఆదాయాన్ని ప్రధాన వనరుగా భావించడం అమానవీయతకు పరాకాష్ట. ఇది సంక్షేమ రాజ్యం, శ్రేయో రాజ్య భావనకు పూర్తిగా విరుద్ధం. జబ్బు ఒకటి - మందొకటి అనే ద్వంద్వం విడనాడాలి. నిజంగా ప్రజా సంక్షేమమే ప్రభుత్వాల ఆశయమైతే, మద్యపానం, ధూమపానంపై పన్నులు వేస్తూ హెచ్చరిక ప్రకటనలతో కాలం గడపడం సరిపోదు. ఈ ఉత్పత్తులే ప్రధాన ఆదాయ వనరుగా భావించడం మానవీయ పాలన కాదు. మద్యపానం, ధూమపానం తదితర మత్తుపదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు కట్టుబడాలి. వాటి ఉత్పత్తి కేంద్రాలను దశలవారీగా మూసివేయాలి. ప్రభుత్వాల ప్రచార ఆర్భాటాలు, దుబారా ఖర్చులను తగ్గించి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయాలి. ప్రజారోగ్యాన్ని కేంద్రీకృతంగా చూసే విధానాలకు మారాల్సిన అవసరం ఉంది. ఈ విషవలయంలో నుంచి ప్రజలను బయటకు తీసుకురావడమే నిజమైన సంక్షేమం, శ్రేయో రాజ్య నిర్మాణానికి సరైన మార్గం. ●

# ప్రపంచంలో అతిపెద్ద మెట్రో..ఢిల్లీ




## మరో మూడు కారిడార్లకు కేంద్ర కేబినెట్ గ్రీన్‌సిగ్నల్

## ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.12,014.91 కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ ఢిల్లీమెట్రో ఐదో దశ ప్రాజెక్టును ఆమోదించింది. మొత్తం రూ. 12,014,91కోట్ల వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్క ఆశ్రమ్ మార్గ్‌నుంచి ఇంద్రప్రస్థ, ఏరోసిటినుంచి ఐజిడి ఎయిర్‌పోర్టు టెర్మినల్ వన్, తుగ్లకా బాద్‌నుంచి కాలిందికుంజ్‌వరకూ మొత్తంమూడు మెట్రో కారిడార్లను అఉమతించింది. ఢిల్లీమెట్రో ఐదోదశ ప్రాజెక్టు మొత్తం 16.076 కిలోమీటర్ల నిడివితో ఉంటుందని మొత్తం ప్రాజెక్టు వ్యయం 12వేల కోట్లకుపైబడి ఉంటుందని కేబినెట్ సమావేశం తర్వాత పీఎంఒ ప్రకటన విడుదల చేసింది. అలాగే సెంట్రల్ విస్టా కారిడార్‌తో కర్తవ్యభవన్‌లు అన్నింటికీ కనెక్టివిటీపెరు గుతుంది. ఆఫీసులకువెళ్లేవారికి ఎంతో ఉప యోగంగా ఉంటుంది. సుమారు 60వేలమంది ఆఫీసులకు వెళ్లేవారు, రెండు లక్షలమందికిపైగా సందర్శకులకు ఈ కారిడార్‌వల్ల ఎంతోమేలు జరుగుతుంది. అలాగే శిలాజ ఇంధనాలవల్ల ఎలాంటి కాలుష్యం ఉండదని కేంద్రం చెపు తోంది. ఈ విస్తరణ పనుల్లో మొత్తం 13 స్టేషన్లు ఉంటాయి. వీటిలో పది స్టేషన్లు భూగర్భంలోను మూడు స్టేషన్లు ఎలివేటెడ్ స్థాయిలో ఉంటాయి. నాలుగోదశనిర్మాణంలో ఉంది. 111 కిలోమీటర్లు 83 స్టేషన్ల నిర్మాణం జరుగుతోంది. 80.43 శాతం నిర్మాణం పూర్తికావచ్చింది. డిసెంబరు 2026 నాటికి మొత్తం పూర్తవుతుందని అంచనా. ఢిల్లీ మెట్రో సాయంతో మొత్తం 65 లక్షలమంది ప్రయాణీకుల రాకపోకలకు వీలవు తోంది. ఒక్కోసారి రోజుకు 81.87 లక్షలమంది కూడా ప్రయాణిస్తుంటారు. మొత్తం 12 మెట్రో లైన్లు 395 కిలోమీటర్ల నిడివితో 289 స్టేషన్లతో ఢిల్లీమెట్రో నడుస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రోప్రాజెక్టుగా ఢిల్లీమెట్రో నడుస్తోంది.

# బిజెపి విధానాలు చిన్నవ్యాపారులకు దెబ్బ

## కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** బిజెపి ప్రభుత్వం అను సరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసే వారిని ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తు న్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్యవర్గానికి చెందిన వ్యాపా రులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధి పత్య సంస్థకు స్వేచ్ఛనిచ్చి చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జిఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి అని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

# 20 యేళ్ల తర్వాత కలిసిన థాకరే సోదరులు

## మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి



**ముంబయి, డిసెంబరు 24:** మహారాష్ట్ర రాజక ీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. విభేదాలతో విడిపోయిన థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. ముంబై స్థానిక ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి పోటీ చేస్తామని ప్రకటించారు. బుధవారం నిర్వహించిన మీడి యా సమావేశంలో అన్నదమ్ములిద్దరూ కీలక ప్రకటన చేశారు. జనవరి 15న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో శివసేన (థాక్రే వర్గం), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ముంబైకి మరాఠీ మేయర్ రానున్నారని వెల్లడించారు. కాగా, 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్నారు. ఈ ఏడాది జులైలో ముంబైలో నిర్వహించిన వాయిస్ ఆఫ్ మరాఠీ కార్యక్రమంలో తొలిసారి ఒకే వేదికపై కనిపించారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యా యంగా మాట్లాడుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని సోదరులు అప్పుడు స్పష్టం చేశారు. ఇక అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విడాకుల నోటీసు పంపించిందని భార్యను కాల్చి చంపిన ఐటి ఉద్యోగి



**బెంగళూరు, డిసెంబరు 24:** తనతో విడిపోయి దూరంగా ఉంటున్న భార్య విడాకుల నోటీసు పంపడంతో తట్టుకోలేకపోయిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆమెను కాల్చి చంపాడు. ఆపై పోలీ సులకు లొంగిపోయాడు. ఐటీహబ్ బెంగ ళూరులో జరిగిందీ ఘటన. పోలీసుల కథనం ప్రకారం నిందితుడు బాలమురుగన్ (40), భువనేశ్వరి (39) 2011లో ప్రేమ వివాహం చేసుకున్నారు. బాలమురుగన్ గతంలో ప్రముఖ ఐటీ సంస్థ క్యాప్‌జెమినిలో సాఫ్ట్‌వేర్ ఇం జనీర్‌గా పనిచేశాడు. భువనేశ్వరి యూనియన్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. కొంతకాలంగా భార్య ప్రవర్తనపై బాలమురుగన్ అనుమానం పెంచుకోవడంతో వారి మధ్య మనస్పర్ధలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఏడాదిన్నర కాలంగా వీరిద్దరూ విడి విడిగా ఉంటున్నారు. భర్త వేధింపులు తట్టు కోలేక ఆరు నెలల క్రితం భువనేశ్వరి తన పిల్లలతో కలిసి వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో ఇల్లు తీసు కుని రహస్యంగా ఉంటోంది. భార్యపై కక్ష పెంచుకున్న బాలమురుగన్ ఆమె ఎక్కడ ఉందో ఆరా తీసి, నాలుగు నెలల క్రితమే ఆమె నివసించే ప్రాంతానికి సమీపంలోనే అద్దెకు దిగాడు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం భార్య నుంచి విడాకుల నోటీసు అందడంతో బాలమురుగన్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మంగళవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో భువనేశ్వరి బ్యాంక్ పని ముగించుకుని ఇంటికి వస్తుండగా, ఆమె కోసం అప్పటికే మాటు వేసిన బాలమురుగన్ తన వద్దనున్న పిస్టల్‌తో అత్యంత సమీపం నుంచి కాల్పులు జరిపాడు. బుల్లెట్లు శరీరంలోకి దూసుకెళ్లడంతో రక్తపు మడుగులో పడిపోయిన ఆమెను ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. హత్య అనంతరం నిందితుడు నేరుగా మగడి రోడ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తన భార్యను తానే చంపినట్లు నేరాన్ని అంగీకరించాడు. పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 103 కింద కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన అతడికి తుపాకీ ఎక్కడి నుంచి వచ్చింది దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భార్య కస్టడీకి పిల్లలను అప్పగించాలన్న కోర్టు

# పిల్లలను చంపి, తల్లితో సహా భర్త ఆత్మహత్య

**తిరువనంతపురం, డిసెంబరు 24:** విడిగా నివసి స్తున్న భార్య కస్టడీకి పిల్లలను అప్ప గించాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి ఇద్దరు పిల్లలను హత్యచేశాడు. ఆ తర్వాత తల్లి తో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేరళ లోని కన్నూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పయ్యన్నూర్ గ్రామంలోని రామంతలికి చెందిన 36 ఏళ్ల కళాధరన్ భార్య నయనతార విడాకుల కోసం కోర్టును ఆశ్రయించింది. భర్త నుంచి విడిగా నివసిస్తున్న ఆమె ఇద్దరు పిల్లల సం రక్షణను తనకు అప్పగించాలని కోర్టును కోరింది. కాగా, పిల్లల కస్టడీని నయనతారకు అప్పగిం చాలని ఫ్యామిలీ కోర్టు ఆదేశించింది. దీంతో పిల్లల స్వాధీనానికి ఆమె పోలీసుల సహాయం కోరారు. ఈ నేపథ్యంలో పిల్లలను భార్యకు అప్పగించాలని కళాధరన్‌కు పోలీసులు చెప్పారు. అయితే ఆరేళ్ల హిమ, రెండేళ్ల కన్నన్‌ను భార్యకు అప్పగించడానికి ఇష్టపడని కళాధరన్ మరునాడు దారుణానికి పాల్పడ్డాడు. డిసెంబర్ 22న రాత్రి వేళ 56ఏళ్ల తల్లి ఉషాతో కలిసి వారిని చం పాడు. పురుగుమందు కలిపిన పాలు పిల్లలకు తాగించగా వారు మరణించారు. మరోవైపు కళా ధరన్, అతడి తల్లి ఉషా కూడా పురుగుమందు కలిపిన పాలు తాగారు. ఇంట్లో సీలింగ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక సూసైట్ నోట్‌ను డోర్ ముందు ఉంచారు. మం గళవారం ఉదయం ఆటో డ్రైవర్ అయిన కళా ధరన్ తండ్రి ఇంటికి చేరుకున్న తర్వాత ఎవరూ ఎంతకీ డోర్ తెరువలేదు. అక్కడ ఉన్న సూసైడ్ నోట్‌ను గమనించిన ఆయన పోలీసులకు సమా చారం ఇచ్చాడు. పోలీసులు ఆ ఇంటికి చేరుకు న్నారు. తలుపులు తొలగించి లోపలకు వెళ్లి చూశారు. కళాధరన్, అతడి తల్లి ఉషా, ఇద్దరు పిల్లల మృతదేహాలను కనుగొన్నారు. పోస్టుమా ర్టం తర్వాత మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# టర్కీ విమానప్రమాదంలో మృతిచెందిన లిబియా సైనిక చీఫ్



**అంకారా, డిసెంబరు 24:** టర్కీ రాజధాని అం కారాలో మంగళవారంరాత్రి ఘోర విమాన ప్రమా దం సంభవించింది. లిబియా సైన్యాధిపతి జనరల్ మహమ్మద్ అలీ అహ్మద్ అల్‌హద్దాద్‌తో సహా ఎనిమిది మంది ప్రయాణిస్తున్న ప్రైవేట్ జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపంతో కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఐదుగురు ఉన్నతాధికారులు, ముగ్గురు సిబ్బంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యారు. రక్షణ రంగ చర్చల నిమిత్తం టర్కీకి వచ్చిన లిబియా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పర్యటన ముగించుకుని తిరిగి బయ లుదేరిన 30 నిమిషాలకే ఈ విషాదం చోటు చేసుకుంది. అంకారాలోని ఎసెన్‌బోగా విమా నాశ్రయం నుంచి రాత్రి 8:30 గంటలకు బయలుదేరిన ఫాల్కన్ 50 బిజినెస్ జెట్ దక్షిణాన ఉన్న హేమనా జిల్లా వద్దకు రాగానే రాడార్‌తో సంబంధాలు కోల్పోయింది. విమా నంలో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు స్థానిక టీవీ చానళ్లు ప్రసారం చేసిన సీసీటీవీ దృశ్యాల్లో కనిపిస్తోంది. ఈ ప్రమాదంపై లిబియా ప్రధాని అబ్దుల్ హమీద్ దబీబా స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం ఒక గొప్ప సైనిక మేధావిని కోల్పోయిందని, ఇదొక తీరని లోటని పేర్కొన్నారు. మృతుల్లో అల్‌హద్దాద్‌తో పాటు గ్రౌండ్ ఫోర్స్ చీఫ్ జనరల్ అల్‌ఫితౌరీ ఘ్రైబిల్, మిలిటరీ మాన్యుఫ్యాక్చరింగ్ అథారిటీ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమూద్ అల్‌ఖతావి వంటి కీలక అధికారులు ఉన్నారు.

పశ్చిమ లిబియాలో అత్యున్నత కమాండర్‌గా సేవలందిస్తున్న అల్‌హద్దాద్ ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో విచ్ఛిన్నమైన లిబియా సైనిక విభాగాలను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషి స్తున్నారు. అటువంటి నాయకుడు మరణించడం లిబియా అంతర్గత భద్రతా వ్యవహారాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అంకారా విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూ సివేసి, పలు విమానాలను దారి మళ్లించారు. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు టర్కీ ప్రభుత్వం నలుగురు ప్రాసిక్యూటర్లను నియ మించింది. సాంకేతిక లోపం వల్ల ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# ఢిల్లీ కాలుష్యంతో మూడురోజుల్లోనే అలర్జీ

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఢిల్లీ కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనే తనకు అలర్జీ వచ్చిందని వెల్లడించారు. దేశ రాజధానిలో జరి గిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు ఎలర్జీ వచ్చింది. నేను రవాణాశాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గిం చాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు



పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గిం చలేమా? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహ నాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలి అని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్రమంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహి స్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్ ఫ్యూ యల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారప డటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## ఇల్లినాయ్‌పై ట్రంప్ నిర్ణయాన్ని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**వాషింగ్టన్, డిసెంబరు 24:** ఇల్లినాయ్ రాష్ట్రంలోకి నేషనల్ గార్డ్ బలగాలను పంపాలన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 63 ఓట్ల తేడాతో ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించింది. ఇల్లినాయ్ లో చట్టాలను అమలు చేయడానికి మిలిటరీని ఉపయోగించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడి నుంచి వచ్చిందో నిరూపించడంలో యంత్రాంగం విఫలమైందని కోర్టు తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ వివాదం అక్టోబర్ 4న మొదలైంది. షికాగో పరిసర ప్రాంతాల్లో భద్రత కోసం ఇల్లినాయ్ నేషనల్ గార్డ్‌కు చెందిన 300 మంది సభ్యులను ట్రంప్ ఫెడరల్ సర్వీసులోకి పిలిచారు. ఆ తర్వాతి రోజే టెక్సాస్ నేషనల్ గార్డ్‌ను కూడా షికాగోకు పంపారు. అయితే, ఫెడరల్ బలగాల మోహరింపును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే జిల్లా కోర్టు, అప్పీల్ కోర్టు స్టే ఇచ్చాయి. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆ స్టేను సమర్థిస్తూ తీర్పునిచ్చింది. కోర్టు తీర్పుపై వైట్ హౌస్ అధికార ప్రతినిధి అబిగైల్ జాక్సన్ స్పందిస్తూ.. ఫెడరల్ భవనాలు, ఆస్తులను అల్లరిమూకల నుంచి రక్షించడానికి, ఫెడరల్ అధికారులకు రక్షణ కల్పించడానికే అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నారని సమర్థిం చుకున్నారు. బలగాల మోహరింపును మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న ఇల్లినాయ్ డెమొక్రాటిక్ గవర్నర్ జేబీ ప్రిట్జ్కర్, షికాగో మేయర్ ఈ తీర్పును స్వాగతించారు. ఇది ఇల్లినాయ్ రాష్ట్రానికి, అమెరికా ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని అభివర్ణించారు.



## యూనస్ ఏదో ఒకరోజు దేశం వీడి పోవాల్సిందే

### హత్యకు గురైన హదీ సోదరుడు హెచ్చరిక

**ఢాకా, డిసెంబరు 24:** బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు ఉద్రిక్తంగా మారి హింసాత్మక ఘటనలతో దేశం అట్టుడుకుతోంది. ఇటీవల జరిగిన యువ నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హదీ హత్య దేశవ్యాప్తంగా హింసకు దారితీసింది. తాజాగా హదీ సోదరుడు ఒమర్ సంచలన ఆరోపణలు చేశారు. హదీ హత్యలో తాత్కాలిక ప్రభుత్వం పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. మీరు హదీని చంపారు. ఈ ఘటనను వాడుకుని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలను రద్దు చేయాలని చూస్తున్నారు. హదీని హత్య చేసిన వారిని వెంటనే పట్టుకోండి. హదీ హత్య విషయంలో న్యాయం జరగకుంటే, తాత్కాలికక ప్రభుత్వ అధినేత ముహమ్మద్ యూనస్ కూడా ఒక రోజు బంగ్లాదేశ్‌ను విడిచి పారిపోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హదీ గతేడాది విద్యార్థి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆ ఉద్యమం షేక్ హసీనా ప్రభుత్వాన్ని దేశం వీడే స్థితికి తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో, హదీ హత్య ఘటన బంగ్లాలో ఉత్కంఠకర రాజకీయ పరిణామాలను సృష్టించింది. ఇక, మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై తాత్కాలిక ప్రభుత్వం నిషేధం విధించింది. దీని వలన వచ్చే ఏడాది జరగ బోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నిర్ణయంపై అమెరికా చట్ట సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుత విధానంలో ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు ఉంది. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలు నిర్వహించేందుకు తాత్కాలిక ప్రభు త్వం ప్రయత్నించాలి అని వారు సూచించారు. అవామీ లీగ్‌పై విధించిన నిషేధాన్ని పునః సమీక్షించాలని కోరారు.



# ప్రియాంకకు ప్రధాని పదవి ప్రతిపాదనపై బిజెపి ఎద్దేవా

## కాంగ్రెస్‌లో ఎప్పుడూ గందరగోళమే: షెహజాద్ పూనావాలా

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలనే చర్చపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనవాలా విమర్శించారు. ఐఎన్‌సి అంటే సాధారణంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని కానీ ఈ పేరు కంటే ఐ నీడ్ కన్ఫ్యూజన్ అనే పేరు ఆ పార్టీకి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ముఠా రాజకీయాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా షెహజాద్ పూనవాలా పలు అంశాలను ఉదహరించారు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిభా సింగ్, సుఖ్వీందర్ సింగ్ సఖు, కర్ణాటకలో డీ.కే. శివకుమార్, సిద్ధరామయ్య ఇలా నేతల మధ్య గ్రూపులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ కాంగ్రెస్, ప్రియాంక కాంగ్రెస్ వర్గాలుగా చీలి పోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు రాహుల్ గాంధీపై విశ్వాసం లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. కొన్నిసార్లు శశిథరూర్, రాహుల్ గాంధీ ప్రక టనలతో విభేదిస్తారని, ఇమ్రాన్ మసూద్ ప్రి యాంక గాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాది స్తారని, ఆ తర్వాత వివరణ ఇస్తుంటారని వ్యా ఖ్యానించారు. కాంగ్రెస్ నుంచి బహిష్కరించ బడిన మహమ్మద్ మోక్విమ్ కూడా రాహుల్ గాంధీ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు.

ప్రియాంక గాంధీకి పార్టీలో మరింత కీలక పాత్ర ఇవ్వాలని ఆయన సూచించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి కావాలనే వ్యాఖ్యలకు రాబర్ట్ వాద్రా కూడా మద్దతు పలికారని, ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత సంక్షోభాన్ని వెల్లడిస్తోందని పూనవాలా అన్నారు. రాహుల్ గాంధీ సామర్థంపై రాబర్ట్ వాద్రాకు నమ్మకం లేనట్లుగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల్లోనే కాదు, సొంత పార్టీలో కూడా నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని ఆయన విమర్శించారు.

# హెచ్1బి వర్క్ వీసా లాటరీ రద్దు..




**వాషింగ్టన్, డిసెంబరు 24:** అమెరికాలో హెచ్1బీ వర్క్ వీసా విధానాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పూర్తిగా మార్చేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు అమ లులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, నైపుణ్యం, అధిక వేత నాల ఆధారంగా వీసాలు కేటా యించే వెయిటెడ్ సెలక్షన్ విధా నాన్ని ప్రవేశపెడుతోంది. కొత్త నిబంధనలు 2026 ఫిబ్ర వరి 27 నుంచి అమల్లోకివస్తాయి. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన హెచ్1బీ రిజిస్ట్రే షన్ సీజన్ నుంచే ఈ మార్పులు వర్తిస్తాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకారం ప్రతి ఏడాది సుమారు 85 వేల హెచ్1బీ వీసాల కేటాయింపుపై ఈ విధానం ప్రభావం చూపనుంది. తక్కువ వేతనాలకు విదేశీ కార్మికులను తీసుకొచ్చేందుకు కొందరు యజమానులు లాటరీ వ్యవస్థను దుర్వినియోగం చేశారని యూఎస్‌సీఐఎస్ ప్రతినిధి మాథ్యూ ట్రాగెసర్ ఆరోపించారు. అందుకే అధిక నైపుణ్యం, ఎక్కువ జీతాలు పొందే ఉద్యోగులకు ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం భారతీయులపై భారీ ప్రభావం చూపనుంది. హెచ్1బీ వీసా ద్వారా అమెరికాలో ఉద్యోగాలు పొందుతున్న వారిలో భారతీయ టెక్ నిపుణులు, వైద్యులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ ఆరంభ దశలో ఉన్న యువ భారతీయులకు ఈ కొత్త వేతన ప్రమాణాలు అడ్డంకిగా మారనున్నాయి. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం హెచ్1బీ వీసాలపై ఏడాదికి అదనంగా 1 లక్ష డాలర్ల ఫీజు విధించే ప్రకటన చేసింది. మరోవైపు ధనవంతుల కోసం 10 లక్షల డాలర్ల 'గోల్డ్ కార్డ్ వీసాను కూడా ప్రవేశపెట్టింది. అమెరికా కంపెనీలు ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధికి హెచ్1బీ వీసాలు కీలకమని సమర్థిస్తుంటే, విమ ర్శకులు మాత్రం ఇవి ఎంట్రీలెవెల్ ఉద్యోగాలకే ఎక్కువగా వెళ్తున్నాయని వాదిస్తున్నారు. మొత్తం మీద ఈ కొత్త విధానం అమెరికా ఉద్యోగ విపణిపైతో పాటు వేలాది భారతీయుల భవిష్య త్తుపై కూడా ప్రభావం చూపనుంది.

# సంక్షిప్తంగా..

## కాలిఫోర్నియాలో 30 మంది భారతీయులు అరెస్టు



**కాలిఫోర్నియా, డిసెంబరు 24:** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 30 మంది భారతీయులను యుఎస్ బోర్డర్ పెట్రోల్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరు కమర్షియల్ డ్రైవర్ లైసెన్సులు (సీడీఎల్) కలిగి ఉండి, భారీ సెమీ ట్రక్ వాహ నాలను నడుపుతున్నట్లు గుర్తించారు. కాలిఫోర్నియాలోని ఎల్ సెంట్రో సెక్టర్‌లో జరిగిన తనిఖీల్లో ఈ అరెస్టులు జరిగాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) వెల్లడించింది. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 12 వరకు ఇంటర్ స్టేట్ హైవేలు, ఇమిగ్రేషన్ చెక్‌పోస్టుల వద్ద జరిగిన తనిఖీల్లో మొత్తం 42 మంది అక్రమ వలసదారులను పట్టు కున్నారు. వీరిలో 30 మంది భారతీయులు కాగా, మిగిలిన వారు ఎల్‌సాల్వడార్, చైనా, హైతి, మెక్సికో, రష్యా తదితర దేశాలకు చెందినవారు. వీరికి కాలిఫోర్నియా సహా ఫ్లోరిడా, న్యూయార్క్, న్యూజెర్సీ వంటి రాష్ట్రాలు కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## టొరాంటోలో భారత్ యువతి దారుణ హత్య



**టొరంటో, డిసెంబరు 24:** కెనడాలోని టొరంటోలో భారతసంతతికి చెందిన 30 యేళ్ల యువతి హిమాన్షు ఖురానా దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనలో 32 ఏళ్ల అబ్దుల్ గఫూరి అనే వ్యక్తిని ప్రధాన నిందితుడిగా గుర్తించిన పోలీసులు, అతనిపై ఫస్ట్‌డిగ్రీ మర్డర్ కేసు నమోదు చేసి, దేశవ్యాప్తంగా అరెస్ట్ వారెంట్ జారీచేశారు. బాధితురాలు, నిందితుడు ఇద్దరికీ ముందునుంచే పరిచయం ఉం దని, ఇది ఇంటిమేట్ పార్ట్‌నర్ వయలెన్స్ (సన్నిహిత భాగస్వామి హింస) కేసుగా పోలీసులు అనుమా నిస్తున్నారు. ఈనెల 19వతేదీ రాత్రి హిమాన్షి ఖురానా కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు అం దింది. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు గాలింపు చర్యలు చేపట్టగా, 20వ తేదీ ఉదయం 6:30 గంటలకు స్ట్రాచన్ అవెన్యూ, వెల్లింగ్టన్ స్ట్రీట్ వెస్ట్ ప్రాంతంలోని ఒక నివాసంలో ఆమె మృతదేహాన్ని కనుగొన్నారు. దీనిని హత్యగా నిర్ధారించిన పోలీసులు, దర్యాప్తును హోమిసైడ్ విభాగానికి అప్పగించారు.

## ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



**నోయిడా, డిసెంబరు 24:** గ్రేటర్ నోయిడాలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మ హత్య చేసుకున్నాడు. చదువులో రాణించలేకపోతున్నానంటూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. చనిపోవడానికి ముందు సూసైడ్ నోట్ రాశాడు. తాను ఓడిపోయానని, చదువుకోసం ఇంకా డబ్బును వృధా చేయాలనుకోవడం లేదని అందులో పేర్కొన్నాడు. ఈ మేరకు తన తల్లిదండ్రులకు క్షమాపణలు కోరాడు. బీహార్‌కు చెందిన ఆకాష్ దీప్.. ఢిల్లీ టెక్నికల్ క్యాంపస్‌లో బీటెక్ (కంప్యూటర్ సైన్స్) మొదటి సంవత్సరం చదు వుతున్నాడు. అతడు గ్రేటర్ నోయిడాలోని నాలెడ్జ్ పార్క్ ప్రాంతంలో గల ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉం టూ చదువును కొనసాగిస్తున్నాడు. అయితే, ఆకాష్ దీప్ మంగళవారం సాయంత్రం రూమ్‌మేట్ బయ టకు వెళ్లిన సమయంలో తన గదిలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.

## జామియా మిలియా వర్సిటీ ప్రొఫెసర్ సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో ఒక సెమిస్టర్ పరీక్షా పత్రంలో సామాజిక సమస్యలపై అడిగిన ఒక ప్రశ్న అభ్యంతరకరంగా ఉందన్న ఆరోపణలతో ప్రొఫెసర్ వీరేంద్ర బాలాజీ షహారేను యూనివర్సిటీ యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఈ వారం ప్రారంభంలో జరిగిన బీఏ (ఆనర్స్) సోషల్ వర్క్ మొదటి సెమిస్టర్ పరీక్షలో భారతదేశంలో సామాజిక సమస్యలు అనే పేపర్‌లో ఒక ప్రశ్న ఇచ్చారు. అందులో భారతదేశంలో ముస్లిం మైనా రిటీలపై జరుగుతున్న అకృత్యాల గురించి తగిన ఉదాహరణలతో చర్చించండి అని 15 మార్కుల ప్రశ్నను అడిగారు. ఈ ప్రశ్నపత్రం ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇది ఒక వర్గాన్ని కించపరిచేలా లేదా రాజకీయ ప్రేరేపితంగా ఉం దని పలువురు విమర్శించారు.

## ఎయిరిండియా పైలట్‌కు సంజాయిషీ నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐ)లో ప్రయా ణికుడిపై భౌతికదాడికి పాల్పడిన ఘటనను ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తీవ్రంగా పరిగణించింది. సదరు పైలట్‌కు అధికారికంగా షోకాజ్ నోటీసు జారీచేసింది. తన ప్రవర్తనపై 48 గంటల్లోగా వివరణ ఇవ్వా లని, లేనిపక్షంలో కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పైలట్ దురుసు ప్రవర్తన సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసిందని పేర్కొంటూ ఎయిర్ ఇండియాఎక్స్‌ప్రెస్ ఈ నోటీసు ఇచ్చింది. దీనిపై ఆయన ఇచ్చే వివరణ ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయి. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపేందుకు ఈవారమే ఒకఎక్స్‌టర్నల్ ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఎయిర్ లైన్స్ ప్రక టించింది. బాధితుడు అంకిత్ దేవాన్ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఇప్పటికే పైలట్‌పై స్వచ్ఛందంగా గాయపరచడం, అక్రమంగా అడ్డుకోవడం వంటి అభియోగాల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

25-12Pg6exHMNWJQE.qxd:25-12Pg6exHMNWJQE.qxd 1/1/02 5:58 AM Page 1



# గుంటూరు రైల్వే స్టేషన్‌లో స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం ఏర్పాటు



గుంటూరు రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్లీపింగ్ పాడ్స్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

**తార్నాక, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** అతితక్కువ ధరలకు ప్రయాణీకులకు ఈ సౌకర్యం దక్షిణ మధ్య రైల్వేలోని గుంటూరు డివిజన్, ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు నాన్‌ఫేర్ ఆదాయాలను పెంచే లక్ష్యంతో గుంటూరు రైల్వే స్టేషన్ ప్రాంగణంలో స్లీపింగ్ పాడ్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం ప్లాట్‌ఫామ్ నెం. 1, గేట్ నెం. 3 వద్ద ఏర్పాటుచేశారు. ఈ సౌకర్యం ప్రయాణికులు, కుటుంబాలకు, మహిళా ప్రయాణీకులకు సురక్షితమైన, ఆధునిక, సరసమైన స్వల్పకాలిక వసతి సౌకర్యాన్ని అందిస్తుంది. ప్రస్తుతం ఇటువంటి సౌకర్యం విశాఖపట్నం, చర్లపల్లి రైల్వే స్టేషన్లలో అందుబాటులో ఉంది. ముఖ్యమైన సౌకర్యాలు.......స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం 52 సింగిల్ బెడ్‌లు, 12 డబుల్ బెడ్‌లతో మొత్తం 64 పడకల సామర్థ్యాన్ని కలిగి ఉంది. మొత్తం 64 బెడ్‌లలో, కుటుంబాలు మరియు మహిళలకు బెడ్‌లు కేటాయించబడ్డాయి. వాటిలో 10 డబుల్ బెడ్‌లు, 12 సింగిల్ బెడ్‌లు ఉన్నాయి. ఈ సౌకర్యం ప్రయాణీకులకు అనుకూలమైన అనేక సౌకర్యాలతో కూడి ఉంది. ఇందులో ఉచిత వైఫై సౌకర్యం, వేడి నీటి సరఫరా, స్నాక్స్ బార్, ట్రావెల్ డెస్క్, విశాలమైన మరియు పరిశుభ్రమైన నిద్ర ప్రాంతాలు, శుభ్రమైన టాయిలెట్ సౌకర్యాలు, వస్తువులను సురక్షితంగా నిల్వ చేయడానికి లాకర్ సౌకర్యం ఏర్పాటుచేశారు. దీనికి అతితక్కు వ ధరలతో టారిఫ్ నిర్ణయించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రయాణీకులకు అనుకూలమైన స్నేహ పూరకమైన చొరవకు ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన బసను అందించినందుకు గుంటూరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణ సేన్ గుంటూరు డివిజన్ బృందానికి అభినందనలు తెలిపారు. నాన్‌ఫేర్ ఆదాయాన్ని సృష్టించడం కోసం చర్యలు తీసుకున్నందుకు ఆయన డివిజన్ ను అభినందించారు. ఈ చొరవ ప్రారంభం ఆధునిక మౌలిక సదుపాయాల ద్వారా ప్రయాణీకుల సౌలభ్యాన్ని పెంపొందించడానికి దక్షిణ మధ్య రైల్వే చేపట్టిన నిరంతర ప్రయత్నాలను ప్రతిబింబిస్తూ అదే సమయంలో ప్రధాన రైల్వే కార్యకలాపాలకు మించి ఆదాయాన్ని సృష్టిస్తుందన్నారు.

# వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - పౌరసరఫరాల శాఖ ఎండి ఢిల్లీరావు



వినియోగదారులకు అవగాహనా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిల్లీరావు తదితరులు

**విజయవాడ (గన్నవరం), డిసెంబర్ 24, ప్రభాతవార్త :** వినియోగదారుల హక్కు ్కల రక్షణ చట్టం పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పౌరసరఫరాలశాఖ యండి డిల్లీరావు సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వేడుకలను బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన డిల్లీరావు మాట్లాడుతూ వినియోగదారుల్లో ప్రశ్నించేతత్వం పెరగాలని, వినియోగదారులకు నష్టం కలిగితే వెంటనే వినియోగదారులకోరు ్టలో ఫిర్యాదు చేయాలన్నారు. గతంలో వస్తువు కొన్న చోట కేసు పెట్టాల్సి ఉండేదని, ప్రస్తుత చట్టం ప్రకారం వినియోగదారులు నివసించే చోట ఇంటివద్ద నుండే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, కేసు విచారణకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హాజరుఅయ్యే అవకాశం ఉందన్నారు. బిస్‌కేర్ యాప్‌ద్వారా హాల్‌మార్క్, క్వాలిటీ కంట్రోల్ వంటి అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఈ-జాగృతి యాప్‌ద్వారా కేసు స్థితిని తెలుసుకునే అవకాశం ఉందని డిల్లీరావు తెలిపారు. నూతన చట్టం ప్రకారం నష్టపరిహారం ఎంతైనా అగడవచ్చని కానీవస్తువు కొనుగోలు కోసం చెల్లించిన విలువ రూ.50లక్షలలోపు ఉండాలన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం వస్తువులు కొనుగోలు చేసేవారు మాత్రమే వినియోగదారుల చట్టం పరిధిలోకి వస్తారని, వ్యాపార లావాదేవీల కోసం వస్తువులు కొనుగోలు చేసేవారు ఈచట్టం పరిధిలోకి రారని వివరించారు. పౌరసరఫరాలసంస్థ సంచాలకులు ఆర్.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బంగారు దుకాణాల్లో ఒక మిల్లీగ్రామ్ స్కేల్ ఖచ్చితత్వాన్ని అమలు చేయటం గొప్ప విజయంగా అభివర్ణించారు. దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ సమాజంలో ఏవృత్తిలో ఉన్నవారైనా ప్రతి ఒక్కరూ వినియోగదారులేనన్నారు. ఇంటర్నెట్ వినియోగం పెరగటం, స్మార్ట్‌ఫోన్‌ని విరివిగా వాడటం వల ్ల సమాజంలో సైబర్‌మోసాలు పెరుగుతున్నాయని, ప్రతిఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈసందర్భంగా వినియోగ దారుల హక్కులపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిస్ డైరెక్టర్ ప్రేమ్ సజానీ, లీగల్‌మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ కృష్ణచైతన్య, జేసి ఎస్.ఇలక్కియ, పౌరసరఫరాలశాఖ అదనపు సంచాలకులు కె.రంగకుమారి, డిఈఓ చంద్రకళ, పౌరసరఫరాలశాఖ జిల్లాఅధికారి ఏ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# అటల్, మోడీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన: బిజెపి ఎపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



విజయవాడ, డిసెంబర్ 24,ప్రభాతవార్తప్రతినిధి: అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

# మోసపూరిత ప్రకటనలపై వినియోగదారులు అప్రమత్తం

## - జిల్లా కన్స్యూమర్ కమిషన్ ఇన్‌ఛార్జి ప్రెసిడెంట్ సలీం

**చిత్తూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మోసపూరిత ప్రకటనల పట్ల వినియోగదారులు నిత్యం అప్రమత్తంగా వుండాలని జిల్లా కన్స్యూమర్ కమీషన్ ఇన్‌ఛార్జీ ప్రెసిడెంట్ సలీం పేర్కొన్నారు. చిత్తూరు బిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జాతీయ వినియోగదారుల రక్షణ చట్టం-2025 సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్స్యూమర్ కమీషన్ ఇన్‌ఛార్జీ ప్రెసిడెంట్ సలీం పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలన్నారు. వినియోగదారుల సంక్షేమం కోసం వారికి అవగాహన కల్పించడానికి, వారి హక్కులను గుర్తు చేయడం కోసం ప్రతి ఏడాది డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. 2025 సంవత్సరంలో డిజిటల్ న్యాయం ద్వారా సమర్థవంతమైన, వేగవంతమైన తొలగింపు అనే థీమ్‌తో మార్గనిర్దేశం జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి వస్తువు కొనుగోలుపై బిల్లును కచ్చితంగా పొంది మీకు వున్న అధికారంను పొందాలన్నారు. జిల్లా కమీషన్‌లో రూ.50 లక్షల వరకు ఫిర్యాదు చేయవచ్చునని, రూ.2 కోట్ల వరకు రాష్ట్ర కమీషన్‌కు ఫిర్యాదు చేసి సత్వర న్యాయంపొందవచ్చు నన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 19వ తేదీన కన్నన్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు మీడియంల్లో ఒక్కొక్క విభాగం నుండి ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలును అతిధులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు 12 బహుమతులు, జూనియర్ కళాశాల విద్యార్థులకు 12 బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శంకరన్, సర్వశిక్షాభియన్ పిఓ వెంకటరమణ, లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ రమాదేవి, బిఎస్ ప్రభుత్వ బిఎస్ కన్నన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌మౌలా,



వినియోగదారుల అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కన్స్యూమర్ కమీషన్ ఇన్‌ఛార్జీ ప్రెసిడెంట్ సలీం

బిఎస్ కన్నన్ పాఠశాల హెడ్మాస్టర్ కోమల, పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్ర, చిత్తూరు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నప్పశ్రీనివాస్, డిటిసి ఎఓ చక్రపాణి, చిత్తూరు అర్బన్ తహసిల్దారు కులశేఖర్, రూరల్ తహసిల్దారు కళ్యాణి,

సమగ్ర శిక్ష అసిస్టెంట్ కమ్యూనిటీ మొబైలైజేషన్ ఆఫీసర్ బి.మధుసూధన్‌నాయుడు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.అరుణ్‌కుమార్, బంగారుపాళ్యం, యాదమరి, పులిచెర్ల, ఐరాల, జిడినెల్లూరు, నగరి కన్స్యూమర్ వాలంటీర్ అర్గనైజేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి క్యాంటిన్‌లో ఆహార పదార్థాలపై ఎలుకల దాడి



విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎలుకలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతి నిధి:** విజయవాడలో ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకలి రాజ్యం క్యాంటీన్‌లో విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ప్రైవేటు హోటల్లో ఎలుకలు నూడిల్స్ తింటూ కనిపించాయి. ఈ దృశ్యాలను అక్కడ చదువుకుంటున్న ఓ పీజీ విద్యార్థి తన మొబైల్ లో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఇప్పుడు ఆ వీడియో కొన్ని గంటల్లోనే విపరీతంగా వైరల్ అయింది. డ్వాక్రా మహిళల కోటాలో టిఫిన్, భోజనం సరఫరా చేయడానికి విజయవాడ కొత్త గవర్నమెంట్ ఆసుపత్రి ప్రాంగణంలో "ఆకలి రాజ్యం" పేరుతో హోటల్ ని ప్రారంభించారు. అక్కడ కేవలం టిఫిన్ భోజనం సరఫరా చేయడానికి మాత్రమే అనుమతి ఉంది. కానీ నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించి ఫాస్ట్ ఫుడ్ , పిజ్జా నూడిల్స్ కూడా అందుబాటులో ఉంచారు. అయితే అక్కడ ఉన్న సిబ్బంది నిర్లక్ష ్యంతో ఉడికించిన నూడిల్స్ ను పక్కన ఉంచి.. కనీస శుభ్రత పాటించడం లేదు. ఈ క్రమంలో క్యాంటీన్ లోపల ఉన్న ఎలుకలు వాటిని తినడం ప్రారంభించాయి. అక్కడికి వచ్చిన ఓ పీజీ విద్యార్థి ఆసుపత్రి క్యాంటీన్లో నూడిల్స్ తింటున్న ఎలుకల వీడియో తీసి వైరల్ చేశాడు.

# ఇనుమూరులో మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన అధికారులపై చర్యలు తీసుకోండి : సిపిఎం శ్రీనివాసరావు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏలూరు జిల్లా ఇనుమూరులో గిరిజనులు వేసిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసి అడ్డొచ్చిన గిరిజనులపై, గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన పోలీసు, రెవెన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణం ఈ విషయంలో పోలీసు జోక్యాన్ని ఆపాలని డిజిపికి ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఆ గ్రామాన్ని చుట్టిముట్టి భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, వారిని ఉపసంహరించి పేద గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్.. రెవెన్యూ అధికారుల జోక్యాన్ని ఆపాలన్నారు. గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా పోలీసులు, మండల రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా పంటను ధ్వంసం చేయడం దుర్మార్గమని తెలిపారు. గిరిజన మహిళలపై మగ పోలీసులే దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను గిరిజనులు తమ పూర్వీకుల నుంచి చదును చేసి సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అసైన్‌మెంట్ చేయాలని అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేదని తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే హైకోర్టులో కేసు నమోదై ఉన్నప్పటికీ పోలీసులు భూస్వాముల పక్షం వహించడం కోర్టు ధిక్కరణే అవుతుందని పేర్కొన్నారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీలో ఈ రకంగా పోలీసు, అధికార యంత్రాంగం వ్యవహరించడం, గిరిజనులపై చట్టవిరుద్ధంగా దాడికి దిగడాన్ని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుకు 'మన బడి మన బాధ్యత'



**విజయవాడ, డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుకు గుంటూరు జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం ప్రారంభించింది. ముఖ్యంగా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు పట్ల అవగాహన కల్పించడం తద్వారా పది పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించడం లక్ష ్యంగా "మన బడి మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాలో గల 185 ఉన్నత పాఠశాలలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి ఆయా పాఠశాలల పర్యవేక్షణ చేయుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. తొమ్మిది, పది విద్యార్థుల్లో మానసిక ఆందోళన తగ్గించడం, చదువు పట్ల ఏకాగ్రత కలిగించడం, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వాటిలో మంచి తర్ఫీదు ఇవ్వడం, అందులో ఉన్న భయం పోగొట్టడం, అదే సబ్జెక్టులో ఉన్నత విద్య అభ్యసించి అందులో నిపుణులుగా తయారు అయ్యే విధంగా మలచడం వంటి అంశాలు పట్ల దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రత్యేక అధికారులు మార్గదర్శిగా, కౌన్సిలింగ్ అందించడం చేస్తారు. వివిధ రంగాల్లో విజయాలు సాధించిన వ్యక్తుల జీవిత చరిత్రలు తెలియజేస్తూ ప్రేరణ కలిగించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ విద్యార్థులు సరైన అవగాహన లేక అనేక అవకాశాలు చేజార్చుకుంటున్నా రన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వం, సూచనలు, సలహాలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడం వలన భవిష్యత్తుకు గట్టి పునాది పడుతుందన్నారు. అందుకే "మన బడి మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తూ జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులు.

# జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధూ కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. పివి సింధూ గతంలో కూడా పలుమార్లు శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. బుధవారం సింధూ కుటుంబసభ్యులతో రాగా ఆమెకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ స్వాగతం పలికారు. ఏర్పాట్లను ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్‌ఓ రవిలు స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణపూజలు జరిపించుకోవాలని

కోరగా అలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎపిఆర్‌ఓ రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి సహస్రలింగేశ్వరాలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు. పూజల అనంతరం ఆమెకు అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలుఅందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.



**ఛైర్మెన్‌చే సన్మానం:** భారతదేశంలో క్రీడల ప్రాధాన్యత మహిళల కు అవకాశాలకు హద్దులేదని నిరూపించిన పివి సింధూ కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి రాగా ఆమెకు సాదర స్వాగతాలు ఏర్పాటు చేయటమే

కాకుండా శ్రీకాళహస్తి ప్రాధాన్యతను వివరిస్తూ ఆమెను దుశ్శాలువతో సత్కరించారు.

# విజయవాడ- గూడూరు మధ్య నాలుగో రైల్వేలైన్ నిర్మాణం!

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి డీపీఆర్ సిద్ధమవుతుంది. దీని వలన ప్రయాణం కుడా సులభతరం అవుతుంది. గూడ్స్ రవాణాలో విజయవాడ డివిజన్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ప్యాసింజర్ రైళ్లతో కలిపి రోజుకు సగటున 170 వరకు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే విజయవాడ నుంచి గూడూరు మధ్య రూ.6,238 కోట్లతో 280 కి.మీ. మూడో రైల్వేలైను నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో 260 కి.మీ. పూర్తయ్యింది. త్వరలోనే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. తీరం వెంబడి సరకు రవాణాను మరింతగా పెంచడం కోసం ఇప్పటికే కేంద్రం పారిశ్రామిక కారిడార్లకు రూపకల్పన చేసింది. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని నాలుగో రైల్వేలైను నిర్మాణానికి సెమీ హైస్పీడ్ ప్రాజెక్టులో భాగంగా రైల్వేశాఖ డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం దీనికి నిధులు కేటాయించే అవకాశం ఉంది. వందేభారత్ వంటి హైస్పీడ్ రైళ్లు కూడా పెరగనున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ నుంచి గూడూరు మధ్య మూడో లైన్ వెంబడి 293 కి.మీ. మేర కొత్తగా నాలుగో లైన్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు, నాలుగు లైన్ల నిర్మాణం పూర్తయితే విజయవాడగూడూరు మధ్య ప్రయాణ సమయం మరింతగా తగ్గుతుంది. గూడ్స్ రైళ్లు సాఫీగా వెళ్లే అవకాశం కూడా ఉంది. హైస్పీడ్ రైళ్లు గంటకు 200 కి.మీ. వేగంతో పరుగులు తీయనున్నాయి. ప్రస్తుతం మూడోలైను పక్కనే నాలుగో లై ను అవసరాలకు అనుగుణంగా వంతెనలను, ఆర్వోబీలను నిర్మిస్తున్నారు. దీంతో నాలుగోలైన్ పూర్తిగా కార్యరూపం దాల్చితే ట్రాక్ పనులు వేగంగా జరిగే అవకాశం ఉంటుంది. తీరం వెంబడి సరకు రవాణాను మరింతగా పెంచడం కోసం ఇప్పటికే కేంద్రం పారిశ్రామిక కారిడార్లకు రూపకల్పన చేసింది. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని నాలుగో రైల్వేలైను నిర్మాణానికి సెమీ హైస్పీడ్ ప్రాజెక్టులో భాగంగా రైల్వేశాఖ డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం దీనికి నిధులు కేటాయించే అవకాశం ఉంది. వందేభారత్ వంటి హైస్పీడ్ రైళ్లు కూడా పెరగనున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ నుంచి గూడూరు మధ్య మూడో లైన్ వెంబడి 293 కి.మీ. మేర కొత్తగా నాలుగో లైన్ ఏర్పాటుకు సన్నాహాలు.

# సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిది : మంత్రి నారాయణ

**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాకటర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. 29మందికి 22,42,308రుపాయల చెక్కులు అందజేశారు. సిఎంఆర్‌ఎఫ్ మంజూరుకు సహకరించిన మంత్రి నారాయణకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం చంద్రబాబు పదికాలాలుపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేదల పాలిట సంజీవనిల మారిందన్నారు. పేదల ప్రాణరక్షణకు సిఎం రిలీఫ్‌ఫండ్ అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాదపడుతున్న పేదల ప్రణాలకు భరోసా కల్పిస్తోందన్నారు. దరఖాస్తు చేసుకొన్న వారందరికి సిఎం సిఎం సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపారు. సిటీ నియోజకవర్గంలో ఏడాదిలో 292మందికి 3కోట్లా2లక్షల 12వేల 700రుపాయల చెక్కులు అందచేస్తామని పేదల సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయుడు గారు అత్యధిక ప్రాదాన్యత ఇస్తున్నారన్నారు. మాటమీద నిలబడే ప్రభుత్వం మాదని ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో కమీషనర్ నందన్, రాష్టట వక్ఫ్‌బోర్డ్ ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, రాష్ట్ర వేర్‌హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జడ్పిటిసి విజేతారెడ్డి, నగరపార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పోరేటర్లు, డివిజన్ ముఖ్య నేతలుపాల్గొన్నారు.

# అటవీశాఖ భూములకు రెవెన్యూ పట్టాలు

## పెన్సింగ్ తొలగించి నిమ్మ, మామిడి చెట్లు నాటారంటూ అటవీశాఖకు ఫిర్యాదు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలోని సింహాచల కండ్రిగలో ఎంతో కాలంగా రగులుతున్న అటవీభూముల వివాదం రోజు రోజుకు ముదురుతుంది. ఈ వివాదాలకు సంబంధించి కోర్టులో స్టేటస్‌కో అమలులో ఉంది. వివాదాస్పదమైన భూముల్లో ప్రవేశించి అటవీశాఖ అస్తులను ధ్వంసం చేసినారంటూ అటవీశాఖ సెక్షన్ అధికారి గిరిశం ఫిర్యాదు మేరకు శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు 27మందిపై కేసులు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ వెంకటేశ్ బుధవారం వివరించారు. శ్రీకాళహస్తి అటవీశాఖ పరిధిలో సింహాచల కండ్రిగ గ్రామానికి సమీపంలో అటవీ భూములున్నాయి. ఈ భూములకు గతంలో రెవెన్యూ శాఖ రైతులకు పట్టాలుజారి చేసారు. అయితే ఈ భూములకు సంబంధించి అటవీశాఖ పేచీ పెట్టింది. దాంతో ఈ సమస్య కోర్టుకు వెళ్ళింది. పలు పరిశీలనల తరువాత ఈ భూములు అటవీశాఖకు చెందినవే అంటూ కోర్టు తీర్పు చెప్పింది. ఈ భూముల్లో చెట్లను నాటటానికి నిధులు మంజూరు చేసింది. ఈ పనులకు వెళ్ళినపుడు ఆర్నేల్ల క్రితం పట్టాలు పొందిన వారు అడ్డుకున్నారు. దాంతో ఈ సమస్య రాజకీయంగా మారింది.. మండలంలోని సింహాచల కండ్రిగ గ్రామంలో అటవీశాఖకు చెందిన భూములున్నాయి. ఇక్కడి అటవీభూములకు గతంలో పని చేసిన రెవెన్యూ అధికారులు కొందరు రైతులకు పట్టాలు ఇచ్చారు. దాంతో గ్రామస్తులు అటవీశాఖకు మధ్య పోరు ప్రారంభం అయ్యింది. ఈ పోరు శాంతి భద్రతల సమస్యగా మారింది. ఈ సమస్యకు సంబంధించి ఒక దశలో స్థానిక నాయకుడు ఒకరు కల్పించుకున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. సింహాచల కండ్రిగకు సంబంధించి అటవీభూములకు సంబందించి గ్రామస్తుల మధ్య వివాదం చోటు చేసుకోగా సమస్యను పెంచకుండా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్‌ను రప్పించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. వివాదాలకు సంబంధించిన సింహాచలకండ్రిగ వాసులకు, అటవీ ఉన్నత శాఖ అధికారులను రప్పించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానికులను ఓదార్చారు. ప్రత్యామ్నాయం భూముల ఇస్తామని నమ్మబలికారు. అయితే గ్రామస్తులకు సమీపంలో ఇస్తామన్న హామీని అమలు చేయటానికి సాధ్యం కాలేదు. రెవెన్యూ శాఖకు అందుబాటులో ఉన్న 6కిలో మీటర్ల దూరంలోని ఆంజనేయ పురం గ్రామానికి సమీపంలో ఇచ్చారు. అయితే బాధితులు అందుకు అంగీకరించక మళ్ళీ కోర్టును ఆశ్రయించారు. దాంతో సమస్య మొదటికి వచ్చింది. కానీ కోర్టులో ఈ భూముల కు సంబంధించి స్టేటస్‌కో ఉన్నా గ్రామస్తులు భూముల్లోకి ప్రవేశించి అటవీశాఖ నాటిన చెట్లను తొలగించి తమ చెట్లను నాటుకొని తమ ఫెన్సింగ్‌ను వేసుకున్నారు. అయితే అటవీశాఖ అధికారులు ఫిర్యాదుతో సరిపెట్టుకున్నారు.

# వాయులింగేశ్వరుని సేవలో సుప్రీం కోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కుటుంబసభ్యులతో కలసి బుధవారం వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ మేరకు దక్షిణ గోపురం వద్ద ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్‌ఓ రవిలు వేదపండితులతో వేదమంత్రాలతో ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఇఓ టి.బాపిరెడ్డి వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించగా వేదపండితులతో వేదమంత్రాలతో ఆశీర్వదించారు.



25-12P□g7exHMNWJQE.qxd:25-12P□g7exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1



# 15 గ్రామాల్లో మహిళలు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నిషేధం

## రాజస్థాన్ జాలోర్ జిల్లాలో గ్రామపెద్దల 'ఫోన్' పంచాయితీ

**జాలోర్(రాజస్థాన్), డిసెంబరు 24:** ప్రపంచం మొత్తం 6జివైపు దూసుకుపోతుంటే రాజస్థాన్‌లోని జాలోర్ జిల్లాలోని 15 గ్రామాలు మాత్రం స్మార్ట్‌ఫోన్ వినియోగంపై ఆంక్షలు పెట్టాయి. గ్రామాల్లోని మహిళలు కేవలం కీప్యాడ్‌ఫోన్లు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. సంధమాత పట్టి పంచాయత్‌లోని చౌదరి కమ్యూనిటీ ఈమేకు మహిలలు, బాలికలు స్మార్ట్‌ఫోన్లు వినియోగించకూడదని నిషేధం విధించింది. దీనివల్ల మొబైల్‌ఫోన్లకు బానిసలవుతున్నారని గ్రామపెద్దలు ఆరోపిస్తు చిన్నారుల్లో కంటిచూపులోపాలు కూడా పెరుగుతున్నట్లు చెప్పారు. వచ్చేనెల 26వ తేదీనుంచి ఈ నిషేధం నిర్ణయాలు అమలులో ఉంటాయి. మహిలలు కేవలం కీపాడ్‌ఫోన్లు మాత్రమే వినియోగించాలి. అలాగే పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలయాలకు ఫోన్లు కూడా తీసుకువెళ్లకూడదు. ఇరుగుపొరుగు ఇళ్లకు వెళ్లినా వెంట ఫోన్లు తీసుకెళ్లకూడదని ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన పంచాయతీ తీర్మానం చదువుతున్న పెద్దతోపాటు ఇతర పెద్దల విడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది. కెమేరా ఉన్న ఫోన్లు మహిలలు వాడకూడదు. మాట్లాడేందుకు కెమేరాలేని కీపాడ్‌ఫోన్లుమాత్రమే వాడాలి. విద్యార్థినులు ఇళ్లనుంచి వెళ్లేటపుడు బయటకు ఫోన్లు తీసుకెళ్లకూడదు. పాఠశాల వెళ్లే బాలికలు మాత్రం ఇంట్లో ఫోన్లు వాడుకోవచ్చు. బయటి ఫంక్షన్లకు వీటిని తీసుకెళ్లకూడదు. మహిళలకు స్మార్ట్‌ఫోన్లు ఉండటం వల్ల పిల్లలు వాటిని తీసుకుని బానిసలవుతున్నారని అందువల్లకంటిచూపు లోపిస్తోందని పెద్దలు చెపుతున్నారు. గాజిపూర్‌గ్రామంలోజరిగినీ పంచా యతీలో తీర్మానం చేసారు. పట్టి కులానికి చెందిన అద్యక్షుడు సుజన్‌రామ్ చౌదరి ఈ తీర్మానం ప్రతిపాదించారు. ఈ కులపెద్దల నాయకత్వం ప్రకారం పంచ్ హిమమ్మతరం ఈ తీర్మానాన్ని చదివి వినిపించారు. ఈ నిర్ణయం ఇతర గ్రామాల్లోకూడా అమలుచేస్తున్నారు. భిన్మల్ ప్రాంతంలోని ఘాజిపూర్, పావాలి, కల్డా, మనోజ్‌ఉయావాస్, రాజికవాస్, దాట్లవాస్, రాజ్‌పుర, కోడి, సిద్‌రోడి, ఆల్డి, రోప్సి, ఖండేల్వాల్, సావిధర్, హత్మికి ధని, ఖాన్‌పూర్ తదితర పంచాయితీల్లోకూడా ఈతీర్మానం అమలవుతోంది. సోషల్ మీడియాలో తీవ్రస్థాయి విమర్శలు వెల్లువెత్తాయి. మహిళా హక్కుల సంఘా లు కూడా విమర్శించాయి. మహిళా వ్యతిరేకిగా ఈ తీర్మానం ఉందని, మహిళలపై ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు పెరిగాయి.

# తైవాన్‌లో తీవ్రస్థాయి భూకంపం

## రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదు

**తైపేయి, డిసెంబరు 24:** తైవాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఆగ్నే య తీరప్రాంత కౌంటీ అయిన టైటుంగ్‌లో బుధవారం భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.1గా నమోదైంది. ఈ ప్రభావంతో రాజధాని తైపీ లో భవనాలు కుప్పకూలిపోయాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రకారం.. భూకంపం భూమికి 11.9 కిలో మీటర్ల లోతులో నమోదైంది. స్థానిక మీడియా సంస్థ తైవాన్ న్యూస్ ప్రకారం.. భూకంపం కేంద్రం టైటుంగ్ కౌంటీ హాల్‌కు ఉత్తరాన 10 కిలోమీటర్ల దూరంలో ఉంది.

# కొత్త సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వాడకంపై ఈగల్ ఫోర్స్ నజర్

## బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్, న్యూఇయర్ వేడుకల నిర్వాహకులు డ్రగ్స్ వాడరాదని హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీ రాత్రి నూతన సంవత్సరం సందర్భంగా జం ట నగరాలు, శివార్లలో జరిగే వేడుక లపై ఈగల్ ఫోర్స్ (పూర్వపు టి.నాబ్) దృష్టి సారించింది. న్యూ ఈయర్ వేడుకల్లో మాదకద్రవ్యాల వాడకాన్ని ఎవరూ ప్రోత్సహించరాదని ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే నిర్వాహకు లతో పాటు పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులు ఈ విషయంలో కచ్చితంగా వుండాలని ఎవరైనా డ్రగ్స్ వాడకాన్ని ప్రోత్సహించినా, అ మ్మకాలు జరిపినా వెంటనే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్‌తో పాటు ఈ సిగరెట్లను కూడా నిషేధించామని, వీటిని ఎవరూ వాడవద్దని ఆ యన కోరారు. ఈ విషయంలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పబ్‌లతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లలో మైనర్లకు మద్యం అందుబాటులో వుంచకూడదని ఆయన తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా మైనర్లు మద్యం సేవించి పట్టుబడితే వారితో పాటు వారికి మద్యం సరఫరా చేసిన వారు కూడా అరెస్టవుతారని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్రాన్ని నిషా విముక్త ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈగల్ ఫోర్స్ పనిచేస్తుందని, దీనికి అన్ని వర్గాల మద్దతు కావాలని ఆయన కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వాడకంపై ఉక్కుపాదం మోపేందుకు ట్రై కమిషనరేట్ల పోలీసులు ఇప్పటికే ప్రత్యేక బృందాలను రంగంలో దించారని, దీనికి అదనం గా ఈగల్ ఫోర్స్ తరపున మాదకద్రవ్యాల స్మగ్లర్ల భరతం పట్టేందుకు సొంత బృందం రంగంలో దిగుతోందని సందీప్ శాండిల్యా తెలిపారు. నూతన సంవతన్సర వేడుకల్లో ఎవరైనా డ్రగ్స్ వాడితే వె ంటనే 8712671111కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

# నేను కాంగ్రెస్ ఎమ్మెల్యేనే.. నా ప్రయాణం కాంగ్రెస్‌తోనే

## ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), డిసెంబరు 24, ప్రభాతవార్త:** తాను పక్కాగా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అందులో ఎలాంటి సందేహం లేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. తాను ఏ పార్టీలో ఉంటే అదే గెలుస్తుందని, అదే తన స్పెషాలిటీ అని ఆయన ఛలోక్తి విసిరారు. బంజారాహిల్స్ జహీరానగర్, సింగాడిబస్తీలో జలమండలి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన ఆయన పలు అంశాలపై మాట్లాడారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా వచ్చే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో హైదరాబాద్ నగరంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే తమ లక్ష్యంగా పని చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం నగరం మొత్తం కలియతిరిగి పార్టీని బలోపేతం చేస్తానని ప్రకటించారు. ఎంఐఎంతో కలిసి ప్రచారం చేసి నగరంలోని దాదాపు 300 డివిజన్లలో తాను పర్యటిస్తానని దానం తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీతోపాటు, మిత్ర పక్షంగా ఉన్న ఎంఐఎం అభ్యర్థుల గెలుపు కోసం కూడా తాను ప్రచారం చేస్తానని ఆయన వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల కూటమి సత్తా చాటుతుందని, ప్రజల మద్దతు తమకే ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇంత బడ్జెట్ ఇచ్చి, అభివృద్ధి కార్యక్రమాలఉుల చేస్తుంటే కాంగ్రెస్ కాకుండా మరో పార్టీ ఎలా గెలుస్తుందన్నారు. ఫిరాయింపులపై సెటైర్లు, పార్టీ మార్పుల గురించి వస్తున్న వార్తలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఇతర ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో, ఎటు వెళ్తున్నారో తనకు తెలియదని, కానీ తాను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రయాణం కాంగ్రెస్‌తోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు రాములు చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లేని 1,441 పాఠశాలలు తాత్కాలిక మూసివేత

## ఆయా ప్రాంతాల్లో తల్లిదండ్రులు కోరితే మళ్లీ తెరవడానికి సిద్ధం

## తెలంగాణ పాఠశాల విద్యా శాఖ కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 24:** రాష్ట్రంలో విద్యార్థులు లేని జీరో ప్రభుత్వ పాఠశాలలపై పాఠశాల విద్యా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు లేని పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి వాటిని ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం గణాంకాల్లో చూపించరు. ఒక్క విద్యార్థి కూడా లేని ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తెలంగాణలో అధికంగా ఉంది. 2024-25 విద్యా సంవత్సరపు లెక్కల ప్రకారం తెలంగాణలో ఇలాంటి పాఠశాలలు 2,245 ఉన్నాయి. పాఠశాల విద్యా శాఖ పరిధిలో 2 వేలకు పైగా పాఠశాలలు ఉండగా, వాటిలో 1,441 చోట్ల విద్యార్థులు లేరు.

ఉపాధ్యాయ పోస్టులు కూడా లేవు. మరో 600 పాఠశాలల్లో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి. ప్రస్తుతానికి 1,441 పాఠశాలలను తాత్కాలికంగా మూసి వేయనున్నారు. మిగిలిన పాఠశాలలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పాఠశాలలు పని చేయడం లేనందున తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

గ్రామస్థులు తమ పిల్లలను బడికి పంపిస్తామని కోరితే పాఠశాలలను తిరిగి తెరుస్తామని, ఉపాధ్యాయులను కూడా నియమిస్తామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మారుమూల శివారు తండాల్లో కూడా తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ ఏడాది 200 పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తు చేస్తున్నారు.

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

## నన్ను ఎవరూ ఆపరేట్ చేయలేరు

## జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన జాగృతి జనం బాట కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతున్న కల్వకుంట్ల కవిత

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల బాణానని, తనను ఎవరూ ఆపరేట్ చేయడం లేదని జాగృతి వ్యవస్థాపకురాలు కవిత స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన జాగృతి జనం బాట కార్యక్రమంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 2029 ఎన్నికలు వస్తాయని భావిస్తున్నామని, ఆ ఎన్నికల్లో జాగృతి కచ్చితంగా బరిలో ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి తనను ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటివరకు పార్టీ స్పష్టమైన కారణం చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉరి వేసే వ్యక్తికైనా కారణం చెబుతారని, కానీ తన విషయంలో మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వలేదని వ్యాఖ్యా నించారు. బీఆర్ఎస్‌లో జరిగిన తప్పులకు ఆ పార్టీలో ఉన్న సమయంలో తానూ భాగస్వామి నేనని ఒప్పుకుంటూ, ప్రజలకు జరిగిన అన్యాయానికి క్షమాపణలు తెలిపారు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్‌లో పెద్దల భూములను కాపాడేందుకు పేదల భూములను బలి పెడుతున్నారని ఆరోపించారు. నాయకుల అవినీతి కోసం ఇష్టాను సారం ఆలైన్‌మెంట్లు మార్చారని తెలిపారు. దీనిపై జాగృతి తరఫున క్షేత్రస్థాయిలో ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. జనవరి 5న హైదరాబాద్‌లో బాధిత రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్ట్‌లో భాగంగా బస్వాపూర్ రిజర్వాయర్ సామర్థ్యాన్ని 11.7 టీఎంసీకి పెంచినా ఇప్పటివరకు చుక్క నీరు కూడా రాలేదన్నారు. కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీ ఛానెల్స్ పూర్తి కాలేదని, 96 ఎకరాల భూములకు ఎలాంటి పరిహారం ఇవ్వకుండా తీసుకున్నారని విమర్శిం చారు. కలెక్టర్ చొరవ తీసుకుని వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జాగృతి ఓట్ల కోసం వచ్చిన సంస్థ కాదని, ప్రజల సమస్యలపై పోరాడే ఉద్యమని కవిత స్పష్టం చేశారు. 19 ఏళ్లుగా జాగృతి పేరుతో ప్రజల్లో ఉన్నానని, తెలంగాణ భాష, యాస, సంస్కృతి కోసం ఉద్యమం చేశామని గుర్తు చేశారు. బతుకమ్మ, బోనాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందేలా కృషి చేశామని తెలిపారు. భువనగిరిలో ఏర్పాటు చేసిన ఎయిమ్స్‌లో ఇప్పటికీ ఎమర్జెన్సీ మందులు లేని పరిస్థితి ఉందని తెలిపారు. కేంద్రం నుంచి రూ.750 కోట్లు వచ్చినా భవన నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని విమర్శించారు. భవనాలను త్వరగా పూర్తి చేసి, ఎయిమ్స్‌లో వచ్చే ఉద్యోగాల్లో 80 శాతం స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకా యిలు వెంటనే చెల్లించకుండా పేద విద్యార్థులను ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి మాట తప్పారని విమర్శించారు. ఎక్కడ జాగృతి పర్యటన చేసినా అక్కడి సమస్యలను ఫాలోఅప్ చేస్తామని, పటిష్టమైన క్యాడర్‌ను నిర్మించి ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని కవిత స్పష్టం చేశారు.

# గర్భిణి పై దాడి చేసిన అజయ్‌కు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదు

## - తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భైరవ ప్రసాద్





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్

**కదిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త** తనకల్లు మండలం ముత్యాల వారి పల్లెలో జగన్ బర్త్డే వేడుకల్లో నిండు గర్భిణీ పై దాడి చేసిన అజయ్‌కు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదని అజయ్ కు జనసేన పార్టీలో సభ్యత్వం కూడా లేదని... అజయ్ పక్కా వైసీపీ కార్యకర్త అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసిపిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బర్త్ డే వేడుకల్లో పాల్గొనేది వైసిపి కార్యకర్తలని ఆ విషయం గ్రహించాలని హితవు పలికారు. స్టార్ హీరో పవన్ కళ్యాణ్ కు అభిమానులు అన్ని పార్టీల్లో ఉంటారన్నారు. పనిగట్టుకొని వైసీపీ సోషల్ మీడియా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. వైసీపీ అనుకూల మీడియా తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు అజయ్ అనే వ్యక్తి ఏ రోజు జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదన్న విషయం తెలుసుకోవాలన్నారు. ఒక వ్యక్తిని ట్రాప్ చేసి ఆ వ్యక్తి మాటలు పరిగణలోకి తీసుకొని దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళలను గౌరవించే పార్టీ జనసేన పార్టీ అని నిండు గర్భిణీ పై వైసీపీ కార్యకర్త దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తప్పుడు ప్రచారాలు తప్పుడు మాటలు మాట్లాడటం వైసిపికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మహిళల జోలికి వస్తే తాట తీయమని చెప్పింది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని తెలిపారు. వైసీపీ కార్యకర్తపై పోలీసుల స్పెషల్ ట్రీట్మెంట్ పూర్తి స్థాయిలో సమర్థిస్తున్నామన్నారు

ఇప్పటికైనా వైసీపీ సోషల్ మీడియా కొందరు జర్నలిస్టులు వాస్తవాలు తెలుసుకుంటే మంచిది అన్నారు. జనసేన పార్టీ పై బురద చల్లాలని చూస్తే అంతే స్టైల్ లో బదులిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ హితువు పలికారు.

# దేశ సంపదను కొల్లగొట్టి దోపిడి దారులకు కాపలాకాయడం ధ్యేయంగా మోడీ పాలన సాగుతోంది

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య





సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**కదిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త** దేశ సంపదను కొల్లగొట్టి దోపిడి దారులకు కాపలాకాయడం ధ్యేయంగా మోదీ పాలన సాగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. బుధవారం పట్టణంలోని ఎన్జీఓ హోంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ..భారత కమ్యునిస్టు పార్టీ శ్రమ జీవుల సమరాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ వంద సంబరాలు పూర్తి చేసుకుని 101లోకి అడుగు పెడుతున్నామన్నారు. బ్రిటీష్ పాలనను పూర్తిగా తిరస్కరించాలని దేశ ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించి రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు కోసం దేశ నలుమూలల నుంచి అంకిత భావం గల కమ్యునిస్టులంతా సమీకృతులై సీపీఐ పార్టీని స్థాపించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏ మాత్రం పాత్రలేని పార్టీలు నేడు అధికారాన్ని కౌవసం చేసుకుని దేశ రాజకీయ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. దేశ సంపదను క ఒల్లగొట్టడం, దోపిడీ దారులకు కాపలాకాయడం ధ్యేయంగా మోదీ పాలన సాగుతోందని ఆరోపించారు. దేశంలో మత వాద శక్తులు రోజురోజుకు తమ ప్రభావాన్ని పెంచుకుంటూ లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దున్నేవాడిదే భూమి అంటూ వీధి పోరాటాల నుంచి పార్లమెంట్ వరకు పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యునిస్టు పార్టీకే దక్కిందన్నారు. మణిపూర్‌లో మహిళ వివస్త్రను చేసి హింసకు గురి చేసి ప్రధాని నోరు ఉండి మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ వికసిత్ భారత్ అంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు తప్పా ఎక్కడా పురోగతి సాధించింది లేదని, కార్మికుల పని 8 గంటల పనిదినాల కోసం సిపిఐ అనేక పోరాటాలతో సాధ్యమైందన్నారు.

ఏ ముఖ్యమంత్రినో..ఏ ప్రధానినో..ఇచ్చింది కాదన్నారు. 18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పన కోసం సిపిఐ విశేష కృషి చేసిందన్నారు. మోదీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విమాన, బ్యాంకులు, ఎల్ఐసి వంటి వాటిని విక్రయానికి పెట్టిందే తప్పా సాధించింది శూన్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంతో ప్రైవేటీకరణ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. జనవరి 18న కమ్మంలో జరిగే శత వసంత వేడుకలకు ఐదు లక్షల మందితో కమ్మంలో కదం తొక్కుదామని ఆయన పిలుపునిచ్చారు.

సమావేశం కంటే ముందు సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్, రామచంద్రయ్య, సిపిఐ నాయకులు కాటమయ్య, జింక చలపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో యుపిఎస్‌సికి డిజిపి ఎంపిక ప్యానెల్

## ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశంజనవరిలో జాబితాను పంపనున్న సర్కారు?

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఎంపికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం మరోసారి విచారణ జరిగిందఇ. శివధర్ రెడ్డి ఎంపిక నిబంధనల మేరకు జరగలేదని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్‌సికి ఎలాంటి జాబితాను పం పలేదని పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది తెలిపారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, డిజిపి ఎంపిక నిబంధనల మేరకు మరోసారి జరపా లని ఆయన కోరారు. దీనిపై వారం రోజుల క్రితం విచారణ చేసిన హైకోర్టు బుధవారం నాడు మళ్లీ విచారించింది. అనంతరం దీనిపై రాష్ట్ర ప్రభు త్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. డిజిపి ఎంపికకు సంబంధించిన జాబితాను సీనియారిటీ ప్రకారం యుపిఎస్‌సికి పంపాలని ప్రభుత్వాన్ని ఆదే శించింది. అయితే డిజిపిగా శివధర్ రెడ్డి నియామకం విషయంలో తాము జోక్యం చేసుకోబోమని పేర్కొన్న హైకోర్టు దీనిపై విచారణను రెండు వా రాలు వాయిదా వేసింది. కాగా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో డిజిపి ఎంపికకు సంబంధించిన జాబితాను సీనియారిటీ ప్రకారం యుపిఎస్‌సి పంపేం దుకు సర్కారు సిద్దమవుతోంది. పోలీసు శాఖలో సీనియారిటీ ప్రకారం 1991 బ్యాచ్ అధికారి హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి ఆనంద్ సీనియర్. ఆయన తరువాత 1994 బ్యాచ్‌లో కేంద్ర సర్వీసులో వున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే ద్వితీయ స్థానంలో వున్నారు. వీరిద్దరి తరువాత ఇ దే బ్యాచ్‌కు చెందిన డిజిపి శివధర్ రెడ్డి మూడవ స్థానంలో వున్నారు. వీరి తరువాత ఇదే బ్యాచ్‌కు చెందిన తెలంగాణ పోలీసు అకాడమి డైరక్టర్ అ భిలాష్ బిస్త్, ఆమె తరువాత జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా, ఆమె తరువాత తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్‌గా వున్న శిఖా గోయల్ సీనియర్లుగా వున్నారు. అయితే డిజిపి ఎంపికలో కేంద్ర సర్వీసులో వున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే పేరును పరిగణలోకి తీసుకునే అవకాశాలు లేవని తెలిసింది. దీంతో మిగతా వారి పేర్లను మాత్రమే పరిగణలోకి తీసుకునే వీలుంది. ఈ లెక్కన డిజిపి ఎంపికలో నలుగురి పేర్లను ప్రభుత్వం యుపిఎ స్‌సికి పంపాలని అనుకుంటే ఆనంద్, శివధర్ రెడ్డి, అభిలాష్ బిస్త్, సౌమ్యా మిశ్రా పేర్లను పంపే వీలుంది. ఒకవేళ ఐదుగురి పేర్లను పంపాలని అ నుకుంటే వీరితో పాటు శిఖా గోయల్ పేరును కూడా పంపే వీలుంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన పేర్లలో ముగ్గురిని యుపిఎస్‌సి ఎంపిక చేసి ఈ జా బితాను తిరిగి రాష్ట్రానికి పంపుతుంది. ఇదంతా నిబంధనల మేరకు జరిగే ప్రక్రియ. ఈ జాబితా నుంచి ఒకరిని రాష్ట్రం డిజిపిగా ఎంపిక చేసుకునే వీలుంది. రాష్ట్రం నుంచి వచ్చే జనవరిలో యుపిఎస్‌సికి డిజిపి ఎంపికకు సంబంధించిన జాబితా వెళ్లే వీలుంది. అనంతరం అదే నెలలో యుపిఎస్ సి నుంచి ఎంపికకు సంబంధించిన జాబితా తిరిగి వచ్చే వీలుంది. దీని తరువాత డిజిపి ఎంపిక ఖరారవుతుంది. గతంలో అనురాగ్ శర్మ, మహేం దర్ రెడ్డిల విషయంలో ఇలాగే జరిగింది. ఈ కారణంగా అనురాగ్ శర్మ మూడేళ్లకు పైగా మహేందర్ రెడ్డి ఐదేళ్లకు పైగా డిజిపిగా విధులు నిర్వహిం చ గలిగారు. ఒకవేళ శివధర్ రెడ్డిని యుపిఎస్‌సి పంపిన జాబితా నుంచి రాష్ట్రం ఎంపిక చేస్తే ఆయన కచ్చితంగా రెండేళ్ల పాటు డిజిపిగా విధులు ని ర్వహించాల్సి వుంటుంది. ఆయన వచ్చే యేడాది ఏప్రిల్‌లో పదవీ విరమణ చేయనున్నారు. ఆయన మళ్లీ పూర్తిస్థాయి డిజిపిగా పదవీబాధ్యతలు చేబడితే మరో రెండేళ్లపాటు ఆ పదవిలో వుంటారు. ఎపి డిజిపి హరీష్‌గుప్తా ఇలాగే కొనసాగుతున్నారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

## ప్రియుడు, ప్రియురాలు అరెస్ట్‌కాకినాడ యువతి హైదరాబాద్‌లో డ్రగ్స్ అమ్మకం

**హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మహానగరం క్రమంగా మత్తు పదార్థాల ప్రభావంలో చిక్కుకుంటోంది. తాజా లెక్కల ప్రకారం హైదరాబాద్‌లోనే 10 వేల మందికి పైగా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు అంచనా ఉంది. ఇప్పటి వరకు డ్రగ్స్ సరఫరాలో నైజీరియన్ గ్యాంగులు, అంతర్రాష్ట్ర ముఠాలే ప్రధానంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు చదువుకున్న, ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నవారే డ్రగ్స్ విక్రయాల్లోకి రావడం నగరాన్ని కలవరపెడుతోంది. బీటెక్ పూర్తి చేసి, ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న ఓ యువతి డ్రగ్స్ అమ్మకాల్లో పాల్గొని పోలీసులకు చిక్కడం ప్రస్తుతం హైదరాబాద్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఏపీలోని కాకినాడకు చెందిన సుస్మిత అనే యువతి హైదరాబాద్‌కు వచ్చి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తోంది. ఆమె తన బాయ్‌ఫ్రెండ్ ఇమ్మాన్యుయెల్‌తో కలిసి డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరిద్దరితో పాటు మరో ఇద్దరిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఎండీఎంఏ, ఎల్ఎస్డీ బాటిళ్లు, ఓజీ కుష్ వంటి మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.4 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీసులు - హెచ్ఎన్ఈడబ్ల్యూ, చిక్కడపల్లి పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్ నిర్వహించి, (01) స్థానిక డ్రగ్ పెడ్లర్, (02) స్థానిక డ్రగ్ సబ్‌పెడ్లర్లు మరియు (01) వినియోగదారుడిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 22 గ్రాముల ఓజీ (హైడ్రోఫోనిక్ గంజాయి), 5 గ్రాముల ఎండిఎంఏ, 5.57 గ్రాముల ఎక్స్‌టసీ మాత్రలు, 06 ఎల్ఎస్‌డి బ్లాట్స్, 04 మొబైల్ ఫోన్లు, రూ. 50,000/ నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కొండాపూర్ ప్రాంతానికి చెందిన ఈవెంట్ మేనేజర్ ఉమ్మిడి ఇమ్మాన్యుయేల్( (25 ), స్థానిక డ్రగ్ సబ్‌పెడ్లర్ల చోడవరపు సుస్మితా దేవి లిల్లీ ( 21 ) , రాపిడో స్విగ్గీ డెలివరీ బాయ్ గోర్ల సాయి కుమార్ ( 28 ), వినియోగదారుడు, చిక్కడపల్లి ప్రాంతానికి చెందిన తలబత్తుల తారక లక్ష్మీ మ్రకాంత్ అయ్యప్ప, ( 24 ) లను పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్స్ లావాదేవీల కోసం గతంలో ఫోన్ కాల్స్, వాట్సాప్ వంటివి ఉపయోగించేవారు. అయితే వాటిని గుర్తించే అవకాశం ఎక్కువగా ఉండటంతో ఇటీవల టెలీగ్రామ్ యాప్ ద్వారా రహస్యంగా వ్యవహారాలు నడుపుతున్నట్లు తెలుస్తోంది. చదువుకున్న యువతే ఈ తరహా నేరాల్లో భాగస్వాములవడం హైదరాబాద్‌లో డ్రగ్స్ మాఫియా ఎంత లోతుగా విస్తరించిందో చెబుతోంది.

# పోలీసులకు చిక్కిన అంతర్రాష్ట్ర చిన్నారుల విక్రయ ముఠా

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 24, ప్రభాతవార్త:** రోజుల వయస్సు ఉన్న చిన్నారులను వి క్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠా సైబరాబాద్ పోలీసుల చేతికి చిక్కింది. ఈ ముఠాలోని మొత్తం 11మందిని అరెస్టు చేసిన పోలీసులు వీరి వద్ద నుంచి 10 రోజుల వయస్సు ఉన్న ఇద్దరు శిశువులను కాపాడి శిశువిహార్‌కు తరలించారు. గతంలో నగరంలోని గోపాలపురంలో సంచలనం స ృష్టించిన స ృష్టి కేసులో నిందితులుగా ఉన్న పలువురు ఈ ముఠాలో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. పాత కేసుల్లో బెయిలు మీద విడుదలైన నిందితులు మరోసారి పిల్లల అక్రమ రవాణా చేపడుతూ మియాపూర్ పోలీసులకు చిక్కారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి రితురాజ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలోని కడప జిల్లాకు చెందిన వి.బాబురెడ్డి(49) నగరానికి వచ్చి మేడ్చల్‌లో నివాసం ఉంటూ ఐవిఎఫ్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈస్ట్‌గోదావరి జిల్లా నుంచి నగరానికి వచ్చి సికింద్రాబాద్‌లో నివాసం ఉంటున్న వి.గంగాధర్‌రెడ్డి(39) సైతం గతంలో ఐవిఎఫ్ ఏజెంట్‌గా పనిచేశాడు. వీరు తమ అనుచరులతో గ్యాంగ్‌లను ఏర్పాటు చేసుకొని శిశువుల అక్రమ రవాణా, అక్రమ విక్రయాలకు పాల్పడసాగారు. వీరు స్పెర్మ్ డొనేషన్, ఐవిఎఫ్ ఏజెంట్, సరోగసి ఏజెంట్లుగా సైతం వ్యవహరించారు. తమ అనుచరులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉండి అప్పుడే ప్రసవించిన కుటుంబాలను కలిసి డబ్బు ఆశ చూపించి శివుశులను కొనుగోలు చేస్తుంటారు. అనంతరం పిల్లలు లేక ఇబ్బందులు పడుతున్న వారికి లక్షల రూపాయలకు సదరు శిశువులను విక్రయించసాగారు. గంగాధర్‌రెడ్డి గతంలో నగరంలోని గోపాలపురం స ృష్టి కేసులో అరెస్టయి జైలుకు వెళ్లాడు. గతంలో ఇతనిపై 13 కేసులు నమోదయ్యాయి. బాబు రెడ్డి మీద సైతం గతంలో రెండు కేసులు ఉండగా, అరెస్టయి జైలుకు వెళ్లాడు. గతకొన్ని రోజుల క్రితం జైలు నుంచి విడుదలైన వీరు తమ అనుచరులతో కలిసి మరోసారి చిన్నారుల అక్రమ రవాణా చేపడుతున్నారు.

# వరల్డ్ కప్ కోసం ఆల్‌ఫార్మాట్ ప్లేయర్లకే ఛాన్స్

## టీమిండియా భవిష్యత్‌కు మెగా ప్లాన్













**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారా లేదా అనేది ఇంకా సస్పెన్స్‌గానే ఉంది. ఒకవేళ వారు రిటైర్మెంట్ ప్రకటించకపోతే, జట్టులో కచ్చితంగా మార్పులు ఉంటాయి. కానీ మేనేజ్‌మెంట్ మాత్రం యశస్వి జైస్వాల్, తిలక్‌వర్మ వంటి యువకులను 50 ఓవర్ల ఫార్మాట్ కోసం సిద్ధం చేస్తోంది. భారత క్రికెట్‌లో సీనియర్ల శకం ముగియనుండటంతో, వన్డే ఫార్మాట్ కోసం ప్రత్యేకంగా యువ జట్టును సిద్ధం చేయాలని సెలక్టర్లు భావిస్తున్నారు.

కేవలం రాబోయే టి20 ప్రపంచ కప్ 2026 పైనే కాకుండా, దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచ కప్ 2027 పై కూడా దృష్టి సారించాయి. భారత్ జట్టులో ఉండే ఆటగాళ్లలో కేవలం ఐదు గురు మాత్రమే వన్డే వీటికి ఎంపికయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రపంచ కప్ జట్టులోని అందరు ఆటగాళ్లు వన్డే ఫార్మాట్‌కు సరిపోరని, అందుకేకేవలం ఆల్‌ఫార్మాట్ ప్లేయర్లను మాత్రమే కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు జరుగుతున్న కసరత్తులో ఐదుగురు ప్లేయర్లకు వాటిల్లో చోటు దక్కే అవకాశాలను సెలక్ట్ కమిటీ చర్చిస్తోంది. వీరిలో టీమ్ ఇండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా నమ్మదగ్గ బౌలర్‌గా ఉండగా, ఆల్‌రౌండర్‌గా జట్టుకు సమతుల్యతను అందించే కీలక ఆటగాడు. హార్దిక్ పాండ్యా పేరు పరిశీలనలో ఉంది. అలాగే నిలకడైన ప్రదర్శనతో టీ20 వైస్ కెప్టెన్‌గా ఎదిగిన అక్షర్ పటేల్ వన్డేల్లోనూ కీలకంగా ఉన్నాడు. మరో పక్క టీ20 జట్టులో చోటు కోల్పోయినప్పటికీ, వన్డేల్లో భారత్‌కు కాబోయే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ పరిగణి స్తున్నారు.

ఇక స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్ చైనామన్ బౌలింగ్ వన్డే ఫార్మాట్‌కు అత్యంత అవసరం. కాగా టి20ల్లో ప్రపంచ నంబర్ 1 బ్యాటర్‌గా, జట్టు కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్ వన్డే ప్రపంచ కప్ రేసులో వెనుకబడినట్లు కనిపిస్తోంది. అతని వయస్సు (35 ఏళ్లు), గత వన్డే రికార్డులను పరిగణనలోకి తీసుకుంటే, 2027 నాటికి అతను వన్డే జట్టులో ఉండటం కష్టమేనని భావిస్తున్నారు. ఈ మెగా ప్లాన్ టీమిండియాను భవిష్యత్తులో మరింత బలోపేతం చేస్తుందని బోర్డు భావిస్తోంది. 2026 టీ20 వరల్డ్ కప్ ముగిసిన వెంటనే వన్డే జట్టుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.





## విజయ్ హజారే ట్రోఫీ.. రోహిత్, కోహ్లీ సెంచరీలు

**న్యూఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ పునరాగమనంలో రోహిత్, కోహ్లీ సెంచరీలు బాదారు. ఇద్దరు ఆటగాళ్లు తమ ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయించారు. ఈ టోర్నీ తొలి రోజు బుధవారం మొదటి అర్ధభాగం అంతా రికార్డు సెంచరీలతో సాగగా, టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెండవ అర్ధభాగంలో తమ తమ సెంచరీలతో అందరి దృష్టిని ఆకర్షించారు. బుధవారం ముంబై తరఫున ఏడు సంవత్సరాల తర్వాత తన తొలి విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో సెంచరీ సాధించి, రోహిత్ దేశీయ క్రికెట్‌లోకి సంచలనాత్మక పునరాగమనం చేశాడు. సిక్కింపై ముంబై తరఫున రోహిత్ కేవలం 62 బంతుల్లోనే అద్భుతమైన 155 పరుగుతో సెంచరీ సాధించాడు. జైపూర్‌లో సిక్కిం జట్టు 236 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రోహిత్ ఆత్మవిశ్వాసంతో ఆరంభించాడు, వరుసగా సిక్సర్లు, ఫోర్లు బాదడంతో లక్ష్యాన్ని సులభంగా చేరుకునే అవకాశం లభించింది. 50 ఓవర్ల ఫార్మాట్‌లో 14,000 పరుగులకు చేరుకున్న రోహిత్ సెంచరీ లిస్ట్ ఎ క్రికెట్‌లో 37వ సెంచరీగా నిలిచింది, ఇది భారత్ తరపున అతని 33 అంతర్జాతీయ సెంచరీల సంఖ్యకు జోడించింది. ఇక కోహ్లీ కూడా ఆంధ్రప్రదేశ్‌పై 83 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. బెంగళూరులో ఆంధ్రతో జరిగిన 299 పరుగుల ఛేదనలో కోహ్లీ 15 సంవత్సరాల తర్వాత విజయ్ హజారే ట్రోఫీకి తిరిగి వచ్చాడు. కోహ్లీ తన సాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అద్భుతమైన సెంచరీని సాధించాడు. ఇది అతని 58వ లిస్ట్ ఎ సెంచరీ. ఈ నెల ప్రారంభంలో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతని మూడవ సెంచరీ. ఇన్నింగ్స్‌లో తన తొలి పరుగుతోనే కోహ్లీ లిస్ట్ ఎ లో 16,000 పరుగులు సాధించిన తొమ్మిదవ ఆటగాడిగా ఎలైట్ క్లబ్‌లో చేరాడు.

## గ్లోబల్ చెస్ లీగ్ ఛాంపియన్‌గా ఆల్పైన్ పైపర్స్

**న్యూఢిల్లీ:** గ్లోబల్ చెస్ లీగ్-2025 ఛాంపియన్‌గా ఆల్పైన్ ఎస్‌జి పైపర్స్ నిలిచింది. రెండు సార్లు డిఫెండింగ్ ఛాంపియన్స్ త్రివేణి కాంటినెంటల్ కింగ్స్‌ను ఓడించిన ఆల్పైన్ టైటిల్ గెలుచుకుంది. గుకేశ్ దొమ్మరాజుకు చెందిన పిబిజి అలస్కాన్ నైట్స్ మూడో స్థానంలో నిలిచింది. పైపర్స్ మొదటి రాపిడ్ మ్యాచ్‌ను నల్లటి పావులతో 4-2 తేడాతో గెలవగా. తరువాత తెల్లటి పావులతో 4.5-1.5 తేడాతో విజయం సాధించింది. టైబ్రేక్‌లో గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్‌లను ఓడించి పిబిజి అలాస్కాన్ నైట్స్ మూడవ స్థానంలో నిలిచింది. త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ ఫేవరెట్‌గా ఫైనల్‌లోకి ప్రవేశించింది. కానీ లీగ్ దశ రెండవ భాగంలో ఫామ్‌తో ఉన్న పైపర్స్‌లో నినో బాట్సియాష్విలి, లియోన్ ల్యూక్ మెండోంకాలు గెలవడం ద్వారా జట్టు ఆధిపత్యంలోకి వచ్చింది.

బిషప్‌నైట్ ఎండ్‌గేమ్‌లో నినో అలెగ్జాండ్రా కోస్టెనిక్‌పై విజయం సాధించగా, మెండోంకా 52 ఎత్తుగడల తర్వాత మార్క్ ఆండ్రియా మోరిజ్జీని వెనుకబడేలా చేశాడు. కాంటినెంటల్ కింగ్స్ స్టార్ ప్లేయర్ అలిరేజా ఫిరోజ్జా ఐకాన్ బోర్డులో ఫాబియానో కరువానాను ఓడించి తన జట్టును తిరిగి పోటీలోకి తీసుకువచ్చాడు. కానీ అనిష్ గిరి వీయిపై విజయం సాధించడంతో పైపర్స్ మొదటి మ్యాచ్‌ను 4-2 తేడాతో కైవసం చేసుకున్నాడు. మ్యాచ్‌లో సజీవంగా ఉండటానికి కాంటినెంటల్ కింగ్స్ 4 పాయింట్లు సాధించాల్సి ఉండగా, ఆర్ ప్రజ్ఞానంద పైపర్స్‌కు విదిత్ గుజరాతీపై విజయంతో తొలి ఆధిక్యాన్ని అందించాడు. మరియు అనీష్ గిరి ఆ తర్వాత వీయిపై రెండవ విజయాన్ని నమోదు చేశాడు. గుకేష్‌పై ఆనంద్ 49 ఎత్తుగడలలో గెలిచి ఆల్పైన్ ఎజీ పైపర్స్‌కు ట్రోఫీని రావడంలో కీలకంగా వ్యవహరించాడు.




## సబ్ జూనియర్ పురుషుల హాకీ.. పంజాబ్, ఎస్ఎజి, సెయిల్ విజయాలు

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా సబ్‌జూనియర్ మెన్ అకాడమీ ఛాంపియన్‌షిప్ 2025-జోన్ ఎ, బిలో రెండవ రోజు నామ్‌ధారి, రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీ, మరియు సెయిల్ హాకీ అకాడమీ కీలక విజయాలు నమోదుచేశాయి. గుజరాత్‌లో బుధవారం పూల్ డి మ్యాచ్‌తో ప్రారంభమైంది, నామ్‌ధారి జట్టు ఎస్‌జిపిసి హాకీ అకాడమీపై 2-1 తేడాతో విజయం సాధించింది. విజేతల తరపున కెప్టెన్ గంగా సింగ్ (21వ నిముషం), కరణ్‌బీర్ సింగ్ (22) గోల్స్ చేయగా, ఎస్‌జిపిసి తరపున సుఖ్‌ప్రీత్ సింగ్ (60) గోల్స్ చేశారు. అలాగే పూల్ సిలో రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీక్లబ్ అకాడమీ 18-1 తేడాతో సాల్యూట్ హాకీ అకాడమీపై విజయం సాధించింది. వరీందర్ సింగ్ (10, 15, 20, 42, 51), అర్జున్‌దీప్ సింగ్ (24, 27, 31, 49, 58) ఐదు గోల్స్ సాధించగా, మన్వీర్ సింగ్ (7, 22, 34, 60+) నాలుగు గోల్స్ సాధించారు. అర్షదీప్ సింగ్ (24, 36), శామ్యూల్ (3), షన్ముఖ్ సింగ్ (25) కూడా రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీకి తమ వంతు సహకారం అందించారు. సాల్యూట్ హాకీ అకాడమీ తరపున అరుణ్ (18) ఏకైక గోల్ సాధించాడు. ఇదే పూల్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీ చీమా హాకీ అకాడమీపై 2-1 తేడాతో విజయం సాధించింది. చీమా హాకీ అకాడమీ తరపున గురుప్రీత్ సింగ్ (54) గోల్స్ సాధించారు. ఇక ఈ రోజు జరిగిన చివరి మ్యాచ్‌లో సెయిల్ హాకీ అకాడమీ జట్టు పూల్ బి పోరులో రిపబ్లికన్ స్పోర్ట్స్ క్లబ్‌పై 5-0 తేడాతో విజయం సాధించింది. విజేతల తరఫున షాహిద్ మహ్మద్ (15+), కునాల్ కవ్రే (34), మిలన్ అథోక్‌పామ్ (43), సుమన్ కిండో (48), మరియు బికాష్ స్వైన్ (54) గోల్స్ చేశారు.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో.. శుభ్‌మాన్‌కు ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ:** ఐసిసి వరల్డ్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో శుభ్‌మాన్ గిల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. భారత టెస్ట్, వన్డే కెప్టెన్ ఇప్పుడు ఐసిసి టాప్10 టెస్ట్‌బ్యాట్స్‌మన్ ర్యాంకింగ్స్‌నుండి తప్పుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలో బ్యాటింగ్ చేయలేకపోయిన పరిణామాలను గిల్ ఎదుర్కొన్నాడు. గతవారం వరకు, టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో గిల్ 10వ స్థానంలో ఉన్నాడు. కానీ బుధవారం విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో, అతను ఒక స్థానం దిగజారి టాప్10 నుండి తప్పుకున్నాడు. టాప్10లో మిగిలి ఉన్న ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ ఇప్పుడు 8వ స్థానంలో ఉన్నాడు. అడిలైడ్‌లో జరిగిన మూడవ యాషెస్ టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన ఇచ్చినప్పటికీ ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాట్స్‌మన్ జోరూట్ నెంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు. అడిలైడ్ టెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టులో స్టీవ్ స్మిత్ స్థానంలో వచ్చిన ఉస్మాన్ ఖవాజా మూడు స్థానాలు ఎగబాకి ఇప్పుడు 20వ స్థానంలో ఉన్నాడు. టాప్ 10లో ఉన్న ఇతర బ్యాట్స్‌మెన్‌లలో హెడ్, కారీ మరియు జైస్వాల్ కాకుండా, జో రూట్ నంబర్ వన్ స్థానంలో, న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ రెండవ, ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ మూడవ, ఇంగ్లాండ్‌కు చెందిన హ్యారీ బ్రూక్ ఐదవ, శ్రీలంకకు చెందిన కమిందు మెండిస్ ఆరవ, దక్షిణాఫ్రికాకు చెందిన టెంబా బావుమా ఏడవ, పాకిస్తాన్‌కు చెందిన సౌద్ షకీల్ పదవ స్థానంలో ఉన్నాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.




10లో

# నేడు క్రిస్మస్..

ఘనంగా క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు -చర్చిలు, ప్రార్థనా మందిరాలకు విద్యుత్ అలంకరణ

# గ్రేటర్‌కి కొత్త జోన్లు..కొత్త జోనల్ అధికారులు

ఉత్తర్వులు జారీ చేసిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ -కొత్త ఏడాది నుంచి పాలన పరుగో పరుగు..




10లో

# శరవేగంగా స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్లు

వీధి విక్రయాల లబ్ధిదారులతో అన్ని జోన్లలో సమీక్షా సమావేశాలు -జీవీఎంసీ అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి



**విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

విశాఖ నగర పరిధిలోని వీధివిక్రయదారుల జీవన భృతిని మెరుగుపరుస్తూ వారికి సంక్షేమాన్ని కల్పించే దిశగా విశాఖ నగరంలో అన్ని మౌలిక సదుపాయాలతో ఆధునికమైన స్మార్ట్ వెండింగ్ జోన్లను జీవీఎంసీ యంత్రాంగం అతివేగంగా సిద్ధం చేస్తోంది. స్మార్ట్ వెండింగ్ జోన్లనువీధి విక్రయదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జీవీఎంసీ నిరంతర కార్యచరణ చేపట్టిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ పిఎమ్.సత్యవేణి పేర్కొన్నారు. బుధవారం ఆమె దక్షిణ 10వ పేజిలో

## సకల హంగులతో ఆకర్షణీయంగా

# విశాఖ రైల్వే స్టేషన్



10లో

రూ.500 కోట్లతో పునఃనిర్మాణ పనులు
బిల్డింగ్ డిజైన్‌లో మార్పులు ఖరారైన వెంటనే త్వరితగతిన నిర్మాణాలు జి ప్లస్ II అంతస్తులను దృష్టిలో వుంచుకుని స్ట్రక్చరల్ డిజైన్14 ప్లాట్ ఫామ్‌లు, 16 రైల్వే లైనలతో స్టేషన్ పునఃనిర్మాణం
విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్

# ముడసర్లోవ గుర్రాల పార్కు పరిశీలన

పలు సూచనలు చేసిన ఎంపీ శ్రీభరత్, నగర మేయర్ పీలా, ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ముడసర్లవ పార్క్ పక్కన ఉన్న గుర్రాల పార్క్ ప్రాంతాన్ని బుధవారం విశాఖ ఎంపీ శ్రీ భరత్, తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విశాఖ నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులలో తీసుకున్న నిర్ణయాలలో 10వ పేజిలో

# అనకాపల్లి జిల్లా పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పోలీసు సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని, జిల్లా పోలీసు కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొని, కేక్ కట్ చేసి జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం, కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, అపారమైన సహనం, క్షమాగుణం వంటి విలువలను క్రీస్తు 10వ పేజిలో

# గాడు మృతికి గంటా సంతాపం



10లో

# ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టరు

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి - జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



10లో

# ఎర్రాజీ జ్యోతికి గంటా అభినందనలు



**విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

దక్షిణ కొరియా గుమిలో జరుగు తున్న 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాం పియన్ షిప్‌లో 100 మీటర్ల హార్డిల్స్‌ను 12.96 సెకన్లలో పూర్తి చేసి సరికొత్త రికార్డు సృష్టించిన ఎర్రాజీ జ్యోతికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. వర్షం కారణంగా ఎలాంటి సందడి లేక.. ఖాళీగా ఉన్న స్టేడియం నిశ్శబ్ద వాతావరణంలో గర్వించే విజయాన్ని నమోదు చేసిన జ్యోతి పట్టుదలకు యావత్ దేశ ప్రజలు ముగ్ధులయ్యారని ఆయన పేర్కొన్నారు. జ్యోతి 10వ పేజిలో

# విశాఖ పార్లమెంటరీ పార్టీకి నూతన 'పచ్చ' సైన్యం

**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

టీడీపీ విశాఖ పార్లమెంటరీ పార్టీ కమిటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చోడే పట్టాభిరామ్, లోడగల కృష్ణలను ఇప్పటికే ప్రకటించగా.. మిగతా కార్యవర్గం జాబితాను రాష్ట్ర వ్యాప్తంలో భాగంగా టీడీపీ అధిష్టానం విడుదల చేసింది. విశాఖ పార్లమెంటరీ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులుగా గొర్రపల్లి రాము(ఎస్.కోట), పొలమెర సీతారామ్ (విశాఖ పశ్చిమ), కరణం సత్యారావు(గాజువాక), అబ్దుల్ హనీఫ్(విశాఖ సౌత్), బొట్టా వెంకటరమణ(విశాఖ తూర్పు), బమ్మిడి ఉమా, గరికిన యల్లయ్య(భీమిలి), కోట నరేష్(విశాఖ ఉత్తరం), అలేటి హేమలత(విశాఖ సౌత్)లను నియామకం చేశారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా నక్కరాజు చిన్నరాము(ఎస్.కోట), దాసరి శివ శంకరరావు(విశాఖ పశ్చిమ), కనితి సన్యాసమ్మ, గొక్కాడ ముత్యాలు (గాజువాక), గనగళ్ళ సత్యవతి, కండిపల్లి వరలక్ష్మి (విశాఖ సౌత్), ఒమ్మి పోలారావు (విశాఖ తూర్పు), ఎడుకొండలు(విశాఖ ఉత్తరం)లను నియామకం చేశారు. అధికార ప్రతినిధులుగా ఇందుకూరి శ్రీనివాసరాజు(ఎస్.కోట), పిడుగు మంగలక్ష్మి, నందవరపు సోములు(విశాఖ పశ్చిమ), విల్లూరి భాస్కరరావు(విశాఖ సౌత్), చెట్టుపల్లి గోపి(భీమిలి), భూసి రాంబాబు, పట్రకొండ ధర్మారావు(విశాఖ తూర్పు), 10వ పేజిలో



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకుండా మరో 40 మందికి కార్యవర్గంలో చోటు -జాబితాను విడుదల చేసిన టీడీపీ అధిష్టానం

# సీపీఎం నేత అప్పలరాజు అరెస్ట్



10లో

## సీపీఎం నేత అప్పలరాజు అరెస్ట్

ఎస్.రాయవరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును వివిధ కేసుల్లో పోలీసుల అరెస్టు చేశారు. బుధవారం ఉదయం మండలంలోని ధర్మవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆయనకు సమన్లు జారీ చేసి అరెస్టు చేశారు. 72 రోజులు పాటు నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో జరిగిన బల్క్ డ్రగ్ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న అప్పలరాజుపై భారతీయ శిక్షాస్మృతి ప్రకారం పలు కేసులను నమోదు చేసినట్లు నక్కపల్లి ఎస్ఐ సన్నీ బాబు పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ వ్యతిరేక పోరాటంలో భాగంగా రాజయ్యపేట గ్రామానికి వెళ్లిన హోంమంత్రి అనిత అడ్డగింత కేసుతో పాటు జాతీయ రహదారి నాలుగు గంటలపాటు నిర్బంధంలోనూ వివిధ కారణాలు చూపి ఆయనపై పలు కేసులు నమోద చేసి సందర్భంగా బుధవారం ఉదయం నక్కపల్లి సిఐ జూరెడ్డి మురళి నేతృత్వంలో పోలీసులు బృందం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇది చాలా దారుణమని అప్పలరాజు బంధువులు ఆవేదనతో తెలిపారు.

## ముడసర్లోవ గుర్రాల పార్కు పరిశీలన

9వ పేజీ తరువాయి

కొన్నిటిని పరిశీలించామని, అందులో భాగంగా ముడసర్లోవ ప్రాంతంలో ఎంతో విలువైన 2.5 ఎకరాల విస్తీర్ణంలో గల ప్రాంతంలో గుర్రాల పార్కు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైన పద్ధతిలో లేదని, తక్కువ టెండర్ కుదరకు నిర్వహణ నిమిత్తం అప్పగించడంలో అవకతవకలను గమనించామన్నారు. గుర్రాల పార్కును గుత్తేదారుడు నిర్వహిస్తూ నెలకు జీవీఎంసీకి 3వేల చెల్లించడం సరికాదని, అందుకే ఈ విధానాన్ని మార్పు చేస్తూ కొత్తగా టెండర్లను ఆహ్వానించాలని సూచించామన్నారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముడసర్లోవ లోని గుర్రాల పార్కు ఏర్పాటును గత ప్రభుత్వంలో తీసుకున్న ఒప్పందంలో లోపాలు ఉన్నందున ఆ టెండర్‌ను కౌన్సిల్‌లో రద్దు పరిచి మరల రీటెండర్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా గుర్రాల పార్కు ను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ, ముడసర్లోవలో ఏర్పాటు చేయనున్న గుర్రాల పార్కును 6 కోట్లు వెచ్చించేందుకు గత ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు కోట్ల రూపాయలు ఇప్పటికే గుర్రాల పార్కు పై ఖర్చు పెట్టిందని తెలిపారు. గుర్రాల పార్కు ఏర్పాటుకు వ్యతిరేకం కాదని టెండర్ పిలిచే విధానాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణరాజు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, డిడిహెచ్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, పార్టీ నాయకులు కెల్లా సత్యనారాయణతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

9వ పేజీ తరువాయి

మానవాళికి అందించారని, వాటిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కుటుంబాలన్నీ ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఆర్.ఐ మన్మథరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవరాజు, కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టరు

అనకాపల్లి, డిశంబరు 24, ప్రభాతవార్త

విద్యార్థులు పరిశుభ్రంగా తయారవడం.. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం జి.వి.ఎం.సి. బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తనిఖీ చేసారు. పాఠశాలలో భోజనం నాణ్యత, ముస్తాబు కార్యక్రమాలను పరిశీలించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతగా ఉండాలని, శుభ్రమైన మంచి నీరు అందించాలని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలో ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అమలు తీరును పరిశీలిస్తూ ఈ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలుచేసి ఆదర్శంగా నిలువాలని, పాఠశాలకు శుభ్రంగా తయారై రావాలని, ప్రతిరోజు స్నానం చేయాలని, గోళ్ళ ఎప్పటికప్పుడు కత్తిరించుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనంనకు ముందు తప్పని సరిగా చేతులు కడగాలని విద్యార్థులకు తెలిపారు.

## గాడు మృతికి గంటా సంతాపం

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర నాగవంశీయుల సంఘం అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకుడు, 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి భర్త గాడు అప్పలనాయుడు ఆకస్మిక మృతి పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. అందరితో కలివిడిగా ఉంటూ పార్టీని బలోపేతం చేయడంలో విశేష కృషి చేసిన అప్పలనాయుడు మరణం టీడీపీకి.. వ్యక్తిగతంగా తనకు ఎంతో లోటు అని పేర్కొన్నారు. ఆయన మరణాన్ని తట్టుకునే శక్తిని ఆ కుటుంబానికి ఇవ్వాలని భగవంతుడిని కోరుకుంటున్నానని చెప్పారు. సీతమ్మధార ఎన్.ఆర్.ఐ. కిమ్స్ ఆస్పత్రిలోని ఆయన పార్థివ దేహాన్ని బుధవారం సందర్శించి నివాళులు అర్పించారు.

## నేడు క్రిస్మస్..

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

నేడు క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. చర్చిలు, ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రైస్తవ సోదరులు ఈ అర్ధరాత్రి నుండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యత క్రీస్తు జన్మదినం డిసెంబర్ 25న యేసు క్రీస్తు పుట్టిన రోజుగా భావిస్తారు. ప్రేమ, శాంతి సందేశం క్రీస్తు బోధనలు ప్రపంచానికి ప్రేమ, శాంతి, కరుణ సందేశాన్ని అందిస్తాయి. క్రైస్తవులకు పవిత్ర దినం క్రిస్మస్ చర్చిల్లో ప్రార్థనలు ఆరాధనలు జరుగుతాయి. క్రిస్మస్ ట్రీ, స్టార్ అలంకరణ చేసి ఇళ్లలో క్రిస్మస్ ట్రీ, స్టార్‌లను అలంకరిస్తారు. బహుమతుల పంపిణీ చేస్తారు. కుటుంబ సభ్యులు, స్నేహితులకు బహుమతులు మిఠాయిలు పంచి పెట్టుకుంటారు.

## ఎర్రాజీ జ్యోతికి గంటా అభినందనలు

9వ పేజీ తరువాయి

భీమిలి మండలం మజ్జిపేట వాస్తవ్యురాలు కావడం అందరికి గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో ఆమె ఒలింపిక్స్ సహా మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జనవరి 7న జీవీఎంసీ జోన్ 5 ఆస్తుల బహిరంగ వేలం : జోనల్ కమిషనర్ బి.రాము

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



జీవీఎంసీ జోన్ 5 పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు జనవరి 7వ తేదీన ఉదయం 11 గంటలకు జ్ఞానాపురంలోని జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు. వార్డు నెం. 60 పరిధిలోని గుల్లలపాలెం షాపింగ్ కాంప్లెక్స్, అశోక్ నగర్, ములగాడ, ప్రకాష్ నగర్ కాంప్లెక్స్‌లలోని పలు దుకాణాలు, గుల్లలపాలెం హాకర్ జోన్ బ్లాక్, బ్లాక్‌బి లలోని షాపులు.వార్డు నెం. 51లోని మాధవ స్వామి కళ్యాణ మండపం. దుకాణాలు, కళ్యాణ మండపాలకు 3 ఏళ్ళ, రోడ్ సైడ్ మార్కెట్లకు ఒక ఏడాది కాలపరిమితి ఉంటుంది. ఆసక్తి గల వారు ధరావత్తు మొత్తాన్ని డి.డి రూపంలో తీసుకు రావాలి. పాల్గొనే వారు ఆధార్, పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలి. ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు కుల ధృవీకరణ పత్రం తీసుకురావాలి. పూర్తి వివరాలకు పని దినములలో జ్ఞానాపురంలోని జోన్5 కార్యాలయ పర్యవేక్షకులను సంప్రదించాలని కమిషనర్ బొడ్డేపల్లి రాము సూచించారు.

## కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో, రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో కేఎన్ఆర్ భేటీ

గాజువాక,డిసెంబర్ 24,ప్రభాతవార్త



విజయవాడ వెస్ట్ నియోజకవర్గం భవానీపురం అటల్ బిహారీ వాజపేయి స్మృతి పార్కులో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ లు కలిసి మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి పూలమాలలు వేసి దీపాలు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. వాజపేయి శతజయంతి సందర్భంగా అమరావతిలో డిశంబరు 25వ ఆయన విగ్రహాన్ని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి ఆవిష్కరిస్తారని తెలిపారు. వాజపేయి దీపాంజలి కార్యక్రమంలో గాజువాకకు చెందిన రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి కేంద్ర కర్మాగారంలో పనిచేస్తున్న వేల ఐదు వందల కోట్ల రూపాయల ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించి ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నిర్వాసితుల సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లానని కేఎన్ఆర్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తో పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు విషయాలు చర్చించానని తెలిపారు. కార్యక్రమంలో కేఎన్ఆర్ తో పాటుగా గిరికిన పైడిరాజు,రామనాయుడు, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పార్లమెంటరీ పార్టీకి నూతన 'పచ్చ' సైన్యం

9వ పేజీ తరువాయి

తోట శ్రీదేవి, బాబ్జి షేక్(విశాఖ ఉత్తరం)లను నియమకం చేశారు. పార్లమెంటరీ కమిటీ కార్యదర్శులుగా గుమ్మడి భారతి, జోగారావు చుక్క, అనంగి సత్యవతి(ఎస్.కోట), గొట్టిపాటి వెంకట సురేష్ కుమార్(విశాఖ పశ్చిమ), బొబ్బిలి అప్పారావు(గాజువాక), తాడి వేణుకుమార్(విశాఖ సౌత్), అన్నం సుమిత్ర(విశాఖ ఉత్తరం), ఉసిరికాల దిల్లీశ్వర్(విశాఖ తూర్పు), కొల్లి చిరంజీవి(భీమిలి)లను నియమకం చేశారు. పార్లమెంటరీ కమిటీ కోశాధికారిగా గురుజెల్లి నాగేశ్వరరావు(విశాఖ పశ్చిమం), పార్లమెంటరీ కార్యాలయ కార్యదర్శిగా అప్పారావు బండారు(విశాఖ ఉత్తరం), పార్లమెంటరీ మీడియా కో!ఆర్డినేటర్‌గా బెరెడ్డి పోతనరెడ్డి(విశాఖ తూర్పు), సోషల్ మీడియా కో!ఆర్డినేటర్‌గా కొత్తపల్లి ఉపేంద్ర(గాజువాక)లను నియమకం చేశారు.

## సకల హంగులతో ఆకర్షణీయంగా ..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ రైల్వే స్టేషన్‌ను మరింత సకల హంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రైల్వే స్టేషన్ పునఃనిర్మాణ ప్రక్రియలో భాగంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా అనేక బహుళ సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం కల్పించనుంది. రూ.500 కోట్ల పెట్టుబడులతో మౌలిక సదుపాయాల కల్పనకు రైల్వేబోర్డు సుముఖత వ్యక్తం చేసిందని విశాఖ పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నంవిశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో పర్యటించిన ఆయన నిర్మాణప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకరులతో శ్రీ భరత్ మాట్లాడుతూ, రూ.500 కోట్ల నిధులతో ప్రాజెక్టుకు అదనంగా మరిన్ని హంగులు జోడిస్తున్నామని తెలిపారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా అనేక బహుళ సౌకర్యాల కల్పనకు రైల్వేబోర్డు సుముఖత వ్యక్తం చేసిందన్నారు. 8 ప్లాట్ ఫామ్‌లని 14కి పెంచి 16 రైల్వే లైన్లు వచ్చే విధంగా చేయబోతున్నట్లు వివరించారు. పశ్చిమ వైపు భాగంలో వున్న చిన్న స్టేషన్ భవనాన్ని తొలగించి అదనపు ప్లాట్ ఫామ్‌లను తీసుకువస్తామన్నారు. అది పూర్తయ్యాక జ్ఞానపురం వైపు అతిపెద్ద స్టేషన్ భవనం రూపు దిద్దుకుం టుందన్నారు. దానికి ఆనుకొని ఏర్పాటు చేసే పార్కింగ్‌లో 350 కార్లు, 1500 బైక్‌లను నిలిపివుంచేందుకు అనువైన ప్రదేశం కేటాయిస్తామనన్నారు. ప్రస్తుతం వున్న ఎఫ్ఓబిలు మూడు, మూడున్నర మీటర్ల వెడల్పుతో వుండగా వాటి వెడల్పును కనీసం 12 మీటర్లకు పెంచనున్నట్లు తెలిపారు. పునఃనిర్మాణ రైల్వేస్టేషన్ ప్రాజెక్టులో భవిష్యత్ అవసరాల దృష్ట్యా, కేంద్ర రైల్వే మంత్రి కూడా జి+ 11 అంతస్తుల నిర్మాణాలకు అనుగుణంగా పునాదులు వేయాలనే ప్రతిపాదనలను స్వాగతించారన్నారు. మొదటి దశనిర్మాణాలు మూడు అంతస్తుల్లో రాబోతున్నట్లు తెలిపారు.కొత్త స్టేషన్ నిర్మాణ భవనాల్లో ప్రయాణీకులు ఓవర్ నైట్ స్టే చేసే వారికి విశ్రాంతి వసతి సౌకర్యాలు తీసుకువస్తామన్నారు.బిల్డింగ్ ప్లాన్స్ నిర్ణయమైతే పనులు త్వరగా ప్రారంభమవుతాయన్నారు.ఎయిర్ పోర్టుల్లో మాదిరిగా ఎగ్జిట్, ఎంట్రీలను ప్రణాళికా బద్దంగా తీసుకువస్తున్నామని, దీని రద్దీ సమయాల్లోగాని, విఐపి ల తాకిడి సమయంలో గాని ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగబోదన్నారు. విశాఖ దక్షి ణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖపట్నం డివిజన్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు చలసానిగాంధీ, సి.ఏ.ఓ అంకుష్ గుప్తా, చీఫ్ ఇంజనీర్లు రైల్వే స్టేషన్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గాజువాక, డిసెంబర్ 24,ప్రభాతవార్త

పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ ఎదుట ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఉదయం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో జరిగింది. వేడుకలకు గాజువాక నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏసుప్రభు జన్మదినం ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని అన్నారు. గంట్యాడ గురుమూర్తి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), గొందేశి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, కోమటి శ్రీను, ములకలపల్లి వెంకటేష్, డాక్టర్ రాజారావు, కాకినాడ పెంటారావు, ధనాల ఉమా, నేలపాటి సత్యవతి, ఓమ్మి ఈశ్వరి, పెట్టా రెడ్డి పాల్గొన్నారు.

## స్థానిక క్రీడా ప్రతిభను శక్తివంతం చేయడానికి గంగవరంలో మహిళల జాతీయ కబడ్డీ శిబిరాన్ని ప్రారంభించిన అదానీ ఫౌండేషన్

విశాఖపట్నం: 24 డిసెంబర్, ప్రభాతవార్త



అదానీ ఫౌండేషన్, సహకారంతోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్, దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా గంగవరంలో 51వ జూనియర్ మహిళల జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ శిబిరాన్ని ప్రారంభించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్, అదానీ ఫౌండేషన్‌లకు చెందిన సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, కమ్యూనిటీ ప్రతినిధులు, ఉత్సాహభరితమైన క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడలను ప్రోత్సహించడం, స్థానిక ప్రతిభను శక్తివంతం చేయడం, అదానీ గంగవరం పోర్టు బృందం నేతృత్వంలోని అదానీ గంగవరం పోర్ట్ యొక్క దిలీళి చొరవ కింద అన్ని శిబిర సౌకర్యాలు మరియు కబడ్డీ కిట్‌లను అందించారు.

## అఖిలభారత శరీర అవయవదాతలు సంఘం..విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షుడిగా గంధం సాయి నియామకం

(విశాఖపట్నం-ప్రభాతవార్త)



వెంపల్ నగర్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్‌ను స్థాపించి, రక్తదాన సేవలు, అవయవదానంపై నిరంతరంగా సేవలు అందిస్తున్న గంధం సాయి సేవలను గుర్తించిన అఖిలభారత శరీర అవయవదాతలు సంఘం వారు, ఆయనను విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని అవయవదాన అవగాహన, రక్తదాన శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలతో అనేక ప్రాణాలను కాపాడుతున్న గంధం సాయి సేవలు ప్రశంసనీయం. వెంపల్ నగర్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ద్వారా కొనసాగుతున్న సేవలకు మరింత బలం చేకూరనుంది.

## స్థానికత పేరుతో దందాలు వద్దు

గాజువాక,డిసెంబర్ 24,ప్రభాతవార్త



హెచ్పిసిఎల్ విస్తరణ, నిర్వహణ పనుల్లో స్థానికత పేరుతో వసూళ్ల దందాలు జరుగుతున్నాయని అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హెచ్పిసిఎల్ లేబర్ గేటు వద్ద నిర్వహించిన ధర్నాలో ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ పరిశ్రమ కాలుష్య భారాన్ని స్థానికులే భరిస్తున్న ప్పటికీ ఉపాధి మాత్రం ఇతర రాష్ట్రాలవారికే దక్కుతోందన్నారు. స్థానిక యువతకు కనీసం వెయ్యి మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్‌కు సంబంధం లేని కొందరు వ్యక్తులు కార్మిక నేతలుగా చెలామణి అవుతూ కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.నకిలీ నేతలపై చర్యలు తీసుకోవాలని, స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలన్న నిబంధనలు అమలు చేయాలని హెచ్పిసిఎల్ యాజమాన్యాన్ని కోరారు. లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకే కే రాజు పాల్గొన్నారు. సభకు అధ్యక్షత వహించిన సభాధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీమాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రైస్తవులకు జరిగిన మేలును వివరిస్తూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా పాస్టర్లందరికీ రూ.5వేల నెల నెల గౌరవ వేతనం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఆహుతులందరి సమక్షంలో క్రిస్మస్ కేకు కట్ చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్,తైనాల విజయ్ కుమార్ చింతలపూడి వెంకటరామయ్య మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నియోజకవర్గ సమన్వయకర్తలు మొల్లిఅప్పారావు తిప్పల దేవన్ రెడ్డి రాష్ట్ర మరియు జిల్లాల అనుబంధ సంఘాల నాయకులు వైయస్సార్సీపి ఎస్ ఇ సి నాయకులు రాష్ట్ర కార్యవర్గ నాయకులుమరియు జిల్లా అనుబంధ సంఘాల నాయకులు జిల్లా కార్యవర్గం అధిక సంఖ్యలో కార్యకర్తలు క్రైస్తవ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి ..! త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



తనకు ప్రాణహాని ఉందంటూ పాడురంగపురానికి చెందిన దీపోటి జార్జి మార్టిన్ అనే వ్యక్తి త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కువైట్‌లో పని చేసి జార్జి ప్రస్తుతం విశాఖలోనే ఉంటున్నారు. ఇంజినీరింగ్ కాంట్రాక్ట్ పనులు చేసుకునే ఆయనతో భార్యతో, కుమార్తె తరచూ గొడవలకు దిగేవారు. వారు చేస్తున్న తప్పుల్ని ప్రశ్నిస్తే వేధించేవారు. తాను సంపాదించిన ఆస్తిని భార్యపేరిట రాసేయడంతో ఇటీవల ఇంటి నుంచి కూడా గెంటేశారు. తాను పనులు చేపట్టిన సంస్థ డబ్బులు కూడా వారు వాడేసుకున్నారు. వారిద్దరూ మానసికంగా వేధిస్తుండడంతో ఈ నెల 21న జార్జి త్రీటౌన్ పోలీసుల్ని ఆశ్రయించారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకుని జార్జి ఆయన తన భార్య, పిల్లల్ని కలుసుకునేందుకు మంగళవారం మళ్లీ ఇంటికి వెళ్లారు. అయితే భార్య, కుమార్తెతో పాటు కుమార్తె స్నేహితుడు కూడా జార్జిపై దాడికి పాల్పడ్డారు. పెప్పర్ స్ప్రే జల్లి హత్యాయత్నానికి పాల్పడ్డారని బాధితుడి ఆరోపణ. దీంతో బాధితుడు 112కి కాల్ చేసి రక్షించాలంటూ పోలీసుల్ని వేడుకున్నాడు. పోలీసులు అక్కడకు చేరుకుని జార్జిని కేజీహెచ్‌కు తరలించారు. భార్య, కుమార్తె, ఆమె స్నేహితుడి నుంచే తనకు ప్రాణహాని ఉందని, గతంలోనూ వారు పలుమార్లు తనను బెదిరించారని పోలీసుల్ని ఆశ్రయించారు. కంపెనీ సొమ్ముతో పాటు జార్జి కష్టార్జితాను వారు వశం చేసుకునేందుకు చూస్తున్నారని, తనకు ప్రాణరక్షణ కల్పించాలని వేడుకున్నారు.

## పనులు చేయరు....చేయనివ్వరు



గాజువాక,డిసెంబర్ 24,ప్రభాతవార్త

హెచ్ పిసిఎల్ సంస్థలో గత కొన్నేళ్లుగా సంస్థ సామర్థం పెంపులో భాగంగా వేల కోట్ల రూపాయలతో విస్తరణ పనులు జరుగుతున్నాయి. విస్తరణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థలు స్థానికేతరులతో పనులు నిర్వహిస్తున్నాయి. అయితే స్థానికులకు ఉపాధి కల్పించకపోవడంతో స్థానిక నిరుద్యోగ యువత ఉపాధి లేకపోవడంతో చెడు వ్యాసనాలకు బానిసలై పక్కదారి పడుతున్నారు. సరిగ్గ దీన్ని ఆసరాగాతీసుకున్న కొంతమంది స్థానికులు ఉపాధి ముసుగులో యూనియన్ నాయకుల అవతారం ఎత్తి దందా కు తెర తీశారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కాంట్రాక్టర్స్ పై ఒత్తిడి తెస్తున్నట్లు లేబర్ గేట్ వద్ద ప్రతీ రోజు నిరుద్యోగ యువతను వెంటేసుకొని హడావిడి చేసినట్లు నటించి ఆ తరవాత కాంట్రాకర్స్ తో కుమ్మక్కయి అందిన కాడికి నొక్కేస్తున్నారని వాదన బలంగా వినబడుతుంది. దీని వలన నిజమైన స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి లేక ఇంటి ముఖం పడుతున్నారు. కాగా స్థానికులకు ఉపాధి కల్పిస్తే సక్రమంగా పనులు చేయకుండా సక్రమంగా పనులు చేసుకుంటున్న స్థానికేతర కార్మికులను హక్కులు పేరుతో పని చేయనివ్వకుండా చెడగొడుతున్నారని, దీని వలన ఆర్థికంగా ఇబ్బందులతో పాటు సకాలంలో పనులను నిర్వహించకపోవడం వలన బిల్లులు కాక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని కాంట్రాక్టర్స్ వాదన వినిపిస్తున్నారు. నగర సిపికు,స్థానిక ఎమ్మెల్యే కు ఫిర్యాదు.....మంగళవారం లేబర్ గేట్ వద్ద ఘర్షణ చోటుచేసుకుంది దింతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు నగర పోలీస్ కమీషనర్ సంకభాత్ర బ్యాగచి కు స్థానిక ఎమ్మెల్యే గణబాబుకు ఫిర్యాదు చేసుకున్నారు. కాగా స్థానికత పేరుతో బినామీ యూనియన్ నాయకులు చేస్తున్న దందా పై నగర సి పి ద్రుష్టి సారించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, స్థానిక నిరుద్యోగ యువత కు న్యాయం చేయాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## శరవేగంగా స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్లు

9వ పేజీ తరువాయి

నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి జీవీఎంసీ జోన్4 కార్యాలయంలో, అలాగే అన్ని జోనల్ కార్యాలయాల్లో జోనల్ కమిషనర్లతో కలసి వీధి విక్రయ లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించారు.అదనపు కమిషనర్ పీఎం.సత్యవేణి మాట్లాడుతూ విశాఖ నగర పరిధిలో వాహనాల రాకపోకలకు, పాదచారులకు, రవాణా వ్యవస్థకు అడ్డంకులు లేకుండా విశాఖ నగర సుందరీకరణ, అభివృద్ధి దిశగా గత కొన్ని నెలల నుండి ఆపరేషన్ లంగ్స్ 2.0లో భాగంగా రోడ్లపై, ఫుట్పాతులపై, జంక్షన్ల వద్ద ఆక్రమిత బడ్డీలను, దుకాణాల ను తొలగించడమైనదని, ఈ ఆపరేషన్ లంగ్స్ 2.0 కార్యాచరణ జీవీఎంసీ కమిషనర్ వినూత్న ఆలోచనలతో నగరంలో ఆధునికమైన స్మార్ట్ వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయుటకు గానూ, విశాఖ నగర అభివృద్ధి దిశగా, వీధివిక్రయదారుల సంక్షేమం దిశగా కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు. వీధి విక్రయదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ వారికి సంక్షేమాన్ని అందించేందుకుగాను ఈ ఆపరేషన్ లంగ్స్ కార్యాచరణ చేపట్టడమైనదన్నారు. అందుకే బుధవారం జోన్ 4 కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు,గాజువాక జోన్‌లో తాను, జోనల్ కమిషనర్ స్ట్రీట్ వెండింగ్ కమిటీ సమక్షంలో లబ్ధిధారులతో మీటింగ్ నిర్వహించి అన్ని విషయాలను వివరించడం జరిగిందని, అందుకు లబ్ధిధారులు అందరూ సమ్మతించారన్నారు. వీటికి సంబంధించి లబ్ధిదారులకు ధరఖాస్తు ఫారంలు కూడా ఇవ్వడం జరుగుతుందని, అందు తెలియజేసిన విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తు చేయవలెనని తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ చేపట్టిన ఆపరేషన్ లంగ్స్ కార్యాచరణ ద్వారా వీధివిక్రయదారులకు మంచి సంక్షేమం అందుతుందని, జీవీఎంసీ చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని వీధి విక్రయ దారులు అందరూ సద్వినియోగం చేసుకోవా లని, అందరికి న్యాయం చేస్తామన్నారు. ఎక్కువ ధరఖాస్తులు వచ్చిన యెడల లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అందరూ జోనల్ కమిషనర్లు లబ్ధిదారులు, ఏపీడీలు పాల్గొన్నారు.

## ఆంధ్ర యువ సంకల్ప్‌లో కాకర సురేష్ కుమార్‌కు గుర్తింపు



ఆనందపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆంధ్ర యువ సంకల్ప 2కె25 యువజన సర్వీస్ శాఖ నిర్వహించిన డిజిటల్ మార థాన్‌లో ఆనందపురం మండలం వెల్లంకి గ్రామానికి చెందిన వృక్ష ఫౌండేషన్ చైర్మన్ కాకర సురేష్ కుమార్ చేసిన వీడియోకు గుర్తింపు లభించింది. సోషల్ రెస్పాన్సిబిలిటీస్ విభాగంలో అవగాహన విడియా గుర్తింపు పొందింది. బోయపాలెం గెడ్డ సమీ పంలో ప్రమాదాల నివారణకు బ్యానర్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కలిగిం చిన వీడియోకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయనకు గుర్తింపు లభించింది.విజయవాడ కె ఎల్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర యువజన శాఖ మంత్రి వర్యులు మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి గుర్తింపు ధృవపత్రం అందచేసారు. కాకర సురేష్ కుమార్ ను భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు, భీమిలి యువ నాయకులు గంటా రవి తేజ,చిక్కాల విజయ బాబు అభినందనలు తెలియజేశారు.

## విశాఖలో నేషనల్ కంజూమర్ డే వేడుకలు



విశాఖపట్నం,డిసెంబర్ 24,ప్రభాతవార్త

నేషనల్ కంజూమర్ డే సందర్భంగా విశాఖపట్నం సింధూర గెస్ట్ హౌస్‌లో కంజూమర్ డే వేడుకలను నేషనల్ వైస్ చైర్మన్ డా.దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో డా. దాడి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రతి మనిషికి, కుటుంబానికి కంజూమర్ రైట్స్ గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. మనం ఎన్నో వస్తువులు కొంటూఉన్నాము, కానీ వాటిలో నాణ్యత లోపించడం, కొన్ని చోట్ల ఎంఆర్పీ రేట్ కంటే ఎక్కువ రేటుకు అమ్మడం జరుగుతోంది. ఇలాంటి మోసాలకు గురైన వినియోగదారులు కంజూమర్ కోర్టును ఆశ్రయిస్తే, ఎటువంటి ఖర్చు లేకుండా మీకు జరిగిన నష్టాన్ని, చెల్లించిన సొమ్మును తిరిగి పొందవచ్చు అని తెలియజేశారు.

## చోడే వెంకట పట్టాభిరామ్‌కు అభినందనలు వెల్లువ

ఆరిలోవ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన చోడే వెంకట పట్టాభిరామ్‌ను బుధవారం 13వ వార్డు నుంచి వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడవాక సన్యాసిరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులందరూ కలిసి ఆయనకి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలాస్వామి, వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంపల్లి శ్రీనివాసరావు, యువత అధ్యక్షులు వడిసెల శ్రీనువాస్, సీనియర్ నాయకులు పి. ఐ.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌కి కొత్త జోన్లు..కొత్త జోనల్ అధికారులు

విశాఖపట్నం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

కొత్త ఏడాది నుంచి పాలనను మరింత పరుగులు పెట్టించేందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ రంగంలోకి దిగారు. 8జోన్లగా ఉన్న జీవీఎంసీ పరిధిని ప్రభుత్వం ఇప్పటికే 10జోన్లగా విస్తరింపజేసిన విషయం తెలిసిందే. నియోజకవర్గాల వారీ కొత్త జోన్లను ప్రకటించిన అధికారులు.. తాజాగా వాటికి జోనల్ కమిషనర్లను కూడా నియమించింది. విశాఖ వాసులకు మరింత మెరుగైన పాలన అందించేందుకు అంతర్గత సర్దుబాటు చేస్తూ తాజాగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఉత్తర్వులు జారీ చేశారు. రిట్కెర్మెంట్లు, సెలవులు, ఇతర సమస్యల కారణంగా కొన్ని ఖాళీ లేర్పడినప్పటికీ కొత్త జోన్లకు కొత్త జోనల్ కమిషనర్లు ఉండాలనే ఉద్దేశ్యంతో కొత్తగా పోస్టులు కేటాయించనప్పటికీ అందుబాట్లో ఉన్నవారినే జెడ్సీలుగా నియమించినట్లు తెలుస్తోంది. కొత్త అధికారులు తక్షణమే తమ విధుల్లో చేరాలని ఆ ఉత్తర్వుల్లో కమిషనర్ పేర్కొన్నారు.భీమిలి జోనల్ కమిషనర్‌గా టి.నాగేంద్రకుమార్ (రెవెన్యూ ఆఫీసర్), వి.ఇప్పినాయుడు (మధురవాడ జోన్), తూర్పు జోన్ కె.శివప్రసాద్, దక్షిణ జోన్ ఎం.మల్లయ్య నాయుడు, ఉత్తరం జోన్ బి. రాము, పశ్చిమ జోన్ సెలవులో ఉన్న కె.హేమవతి వచ్చేంత వరకు బి.రాము ఇన్చార్జి జెడ్సీగానే ఉంటారు. పెందుర్తి జోన్ జోనల్ కమిషనర్‌గా హెచ్ శంకర్రావు (డీపీవో), అగనంపూడి మనిషా త్రిపాఠి (డీపీవో), గాజువాకకు బీఆర్ఎస్ శేషాద్రి, అనకాపల్లికి కె. చక్రవర్తి జోనల్ కమిషనర్ గా కొనసాగుతారు.


BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: HS 187 OF 2025

BETWEEN:
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager. ...DISPUTANT

And

MR. G. DEV SAI SANKAR & OTHERS ...OPPONENT

1. MR GUDALA DEV SAI SANKAR, S/O GUDALA VENKATA RAMANA, DOB 31/07/1990, W/AS: J.C-2941, EMP CODE: 4225, GREY HOUNDS, 8A UNIT, REGIONAL HEAD QUARTERS, CHEPALUPFADA, VISAKHAPATNAM, ANDHRA PRADESH-531163., R/O QUARTER.NO.G15, C-BLOCK, NAVYA QUARTERS, KAPULUPPADA (VL), BHEEMILI (M), VISAKHAPATNAM, A.P. 531163.
2. MR VADISELA SIMHACHALAM, S/O VADISELA VEERA RAGHAVULU, DOB: 14/09/1969, W/AS: J.C-685, EMP.CODE: 3933, GREY HOUNDS, 8A UNIT, REGIONAL HEAD QUARTERS, CHEPALUPPADA, VISAKHAPATNAM, ANDHRA PRADESH-531163. R/O D.NO 14-63/1, SRI RAMA NILAYAM, TAILORS COLONY, MADHURAWADA, VISAKHAPATNAM, ANDHRA PRADESH
3. MR VALETI MOHANA RAO, S/O VALETI RAJULU, DOB: 05/01/1988, W/AS: J.C-2092, EMP.CODE: 3565, GREY HOUNDs, 8A UNIT, REGIONAL HEAD QUARTERS., CHEPALUPPADA, VISAKHAPATNAM, ANDHRA PRADESH-531163., R/O QUARTER.NO.422-22/1, C/O SRINIVAS, SIVA SHAKTHI NAGAR, KUMMARI VEEDHI, VISAKHAPATNAM, ANDHRA PRADESH-530048.
4. MR CHANDAKA GOVINDA, S/O CHANDAKA SURYA NARAYANA, DOB: 06/06/1993, W/AS: J.C.253, EMP.CODE: 3422, GREY HOUNDS, 8A UNIT, REGIONAL HEAD QUARTERS, CHEPALUPPADA, VISAKHAPATNAM, ANDHRA PRADESH-531163., R/O G.NO.1-218, NEAR GOVERNMENT HOSPITAL, SYAM NAGAR, MADHURAWADA, VISAKHAPATNAM, A.P-530048.
5. MRS GUDALA LAKSHMI, W/O GUDALA VENKATA RAMANA, DOB: 01/01/1976, OCC: LAND LADY, R/O H.NO.6-125, KAJULURUM), REGUBADAVA, KUYYERU, EAST GODAVARI DISTRICT, ANDHRA PRADESH-533468. ...Respondents/Opponents

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.64,825=00 (Rupees Sixty Four Thousand Eight Hundered Twenty Five Only) same posted to 17-01-2026 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator HYDERABAD (SOUTH) at 3.00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//

Sd/- R. CHAKARDHAR
Advocate
H.No.6-1-295/1, Padmarao Nagar, Secunderabad.



వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ALLU RAMALAKSHMI W/O ALLU KANAKA RAJU, previously called ALLU LAKSHMI R/O 64-8-14, RAMNAGAR, SRIHARI PURAM, VIZAG now changed my name from ALLU LAKSHMI to ALLU RAMALAKSHMI. Hence forth I will be called as ALLU RAMALAKSHMI for all purposes. (Ro.No.35931)

★ I, KATAKAM NAGA RATNA SINDHURI W/O KATAKAM VENKATA KARTHIK, previously called SABBISETTI NAGA RATNA SINDHURI R/O 67-7-16, ADJACENT LANE TO UNION BANK, ASHOK NAGAR, KAKINADA, now changed my name from SABBISETTI NAGA RATNA SINDHURI to KATAKAM NAGA RATNA SINDHURI. Henceforth I will be called as KATAKAM NAGA RATNA SINDHURI for all purposes. (Ro.No.35935)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

**- పాల్గొన్న కలెక్టర్ విజయకృష్ణన్, న్యాయమూర్తి జి. తనూజారాణి**









**అనకాపల్లి, డిసెంబర్ 24, (ప్రభాతవార్త**

జాతీయ వినియోగదారుల దినము డిశంబరు 24 తేదిన పురస్కరించుకుని బుధవారం జిల్లా పౌర సరఫరాల శాఖ వారి ఆధ్వర్యములో మహా విశాఖపట్నం పురపాలక ఉన్నత పాఠశాల మరియు కళాశాల, అనకాపల్లి నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా వినియోగదారుల కమిషన్ విశాఖపట్నం, న్యాయమూర్తి జి. తనూజారాణి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వినియోగించే వస్తువుల నాణ్యత మరియు సరైన తూకముతో కొనుగోలు చేయాలని, వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు ప్లాస్టిక్ సంచులు బదులుగా చేతిగుడ్డ సంచులు వినియోగించాలని తమ తల్లితండ్రులకు తెలియజేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ చదువుల పై దృష్టి పెట్టి మంచి మార్కులతో ఉన్నత పదవులు పొందాలని కోరారు. విశాఖపట్నం జిల్లా వినియోగదారుల కమిషన్ న్యాయమూర్తి జి. తనూజారాణి మాట్లాడుతూ వినియోగ దారుల హక్కు కల్పిస్తూ 1986న వినియోగదారుల చట్టం తదుపరి వినియోగదారుల హక్కు పరిరక్షణ బలోపేతం కలిగిస్తూ 2019 చట్టం ఏర్పడినదని తెలియజేశారు.వినియోగ దారులు తాము కొనుగోలు చేసిన వస్తువుల పై అప్రమత్తముగా ఉండాలని కోరారు. జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి ఇందిరాభారతి మాట్లాడుతూ మందులు కొనుగోలు చేసినప్పుడు, మందు యొక్క నాణ్యత అనగా వినియోగ ముగుంపు నెల,సంవత్సరము చూడాలని, అలాగా నిషేదించిన దగ్గు లేదా ఇతర మందులు వినియోగించ రాదని, గుర్తింపు పొందిన మందుల తయారీ కంపెనీ, బాచ్ మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు. జిల్లా కన్స్యూమర్ ఆర్గనై జేషన్ అధ్యక్షులు రొంగలి రాంబాబు మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో వివిధగా సమావేశాలు జరుపుతూ వినియోగ దారుల హక్కులపై అవగాహన కల్పిస్తున్నామని అందరు వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వక్తృత్వ మరియు వ్యాస రచనలో మొదటి రెండవ మరియు మూడవ స్థానములలో నిలిచిన పాఠశాల విద్యార్థులకు గౌరవ కలెక్టర్ వారు నగదు ప్రోత్సాహకము, ప్రశంసాపత్రములు అందజేశారు. జిల్లాలో గల వినియోగ దారుల హక్కుల సంఘాలు, ప్రాతినిధ్యులకు, అధ్యక్షులందరికి మేమెంటోలు అందజేశారు. ప్రాంగణంలో వివిధశాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో జిల్లా పౌర సరఫరాల అధికారి మూర్తి, జిల్లా విద్యాధికారి అప్పారావునాయుడు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు, పాఠశాల కళాశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తయారీపై దాడులు: 1,200 లీటర్ల ఎఫ్.జే.వాష్ ధ్వంసం

**నర్సీపట్నం,డిసెంబర్ 24,(ప్రభాతవార్త**



బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు వారి ఆదేశాల మేరకు, నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు మరియు సిబ్బంది ఎక్సైజ్ పోలీసులతో కలిసి అక్రమ మద్యం తయారీపై కఠిన చర్యలు చేపట్టారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా బుధవారం ఉదయం నాతవరం మండలం పరిధిలోని పెదిమికొండ అటవీ ప్రాంతంలో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం తయారీలో ఉపయోగించే 12 డ్రమ్స్ (సుమారు 1,200 లీటర్లు) ఎఫ్.జే. వాష్ ను గుర్తించి అక్కడికక్కడే పూర్తిగా ధ్వంసం చేశారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా కఠిన నిఘా కొనసాగుతుందని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**నర్సీపట్నం,డిసెంబర్ 24,(ప్రభాతవార్త**



నాతవరం మండలం, లింగంపేట పంచాయతీ శివారు బుచ్చింపేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర టీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర సొంత నిధులతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ఇతర సామాగ్రి సమకూర్చారు. వీటిని బుధవారం ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పుస్తక సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సమాజం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యపడుతుందని అన్నారు. దీనిలో భాగంగానే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు సామాగ్రి పంపిణీ చేయడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా సెక్రెటరీ పంచాది హరినాథ్, అల్లాడి సురేష్, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్, సీనియర్ నాయకులు వర్రే నరసింహ, మాకిరెడ్డి వెంకటరమణ, జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## హంస వాహనముపై కల్కి అవతారుడు


**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా 9వ రోజు బుధవారం ఉదయం ఆలియా అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య పూజా కార్యక్రమములు నిర్వహించిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను హంస వాహనము పైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ సర్వాంగ శోభితంగా అలంకరించి మేళతాళములతోనూ భాజా భజంత్రీలతోనూ స్వామివారి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద విశేష ప్రసాద నివేదనలు పూర్తిచేసి తిరుప్పావై లోని తూమని మాడత్తు చ్చుత్తుమ్ విలక్కరియ 9వరోజు పాశురముతో ప్రత్యేక హారతులు సమర్పించారు.అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకు ప్రసాద్ వినియోగము నిర్వహించారు.

## చెక్కపై ఏసు జననం రూపం.!





**నక్కపల్లి,ప్రభాతవార్త**

మండలంలోని చిన్నదొడ్డి గళ్ళు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి క్రిస్మస్ సందర్భంగా చెక్కపై క్రీస్తు జననం ఏ విధంగా ఉంటుందనేది తయారు చేశాడు. ఇది తయారు చేయడానికి గంటన్నర సమయం పట్టిందని దార్ల రవి స్థానిక విలేకరులకు తెలిపారు.

## సిపిఎం అప్పలరాజుపై అక్రమంగా పిడి యాక్ట్

**యస్. రాయవరం ప్రభాతవార్త**



సిపిఎం అప్పలరాజుపై అక్రమంగా పిడి యాక్ట్ పెట్టీ అరెస్ట్ చేసి, అడవివరం సెంట్రల్ జైల్లో పెట్టడంతో సిపిఎం అప్పలరాజు కుటుంబాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం, జిల్లా కార్యదర్శి జీ. కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గణిశెట్టి సత్యనారాయణ తదితరులు వచ్చి కుటుంబాన్ని పరామర్శించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు అందజేసిన సంస్థ ప్రతినిధులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గోడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి క్రెడిట్ యాక్సెస్ సంస్థ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఆసుపత్రికి అవసరమైన కుర్చీలను బుధవారం ఆసుపత్రికి ఆ సంస్థ ప్రతినిధులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపరింటెండెంట్ డా. బి. శ్రావణ. ఉదయ్, ప్రసాంత్, కె. శ్రీకాంత్ తో పాటు క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ తరపు నవిశాఖపట్నం డివిజనల్ మేనేజర్ వెంకట రమణ, ఏరియా మేనేజర్ జి. రాంబాబు, ఇంటర్నల్ ఆడిటర్ షమ్మీమ్ బాషా, కె. ప్రేమ్ కుమార్, వై. నాగరాజు, బ్రాంచ్ మేనేజర్ పి.శ్రీనివాస్ రావు, స్థానిక బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రం కర్రీ వీధిలో పాస్టర్ శివ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు వస్త్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎంపీడీవో బీ. చైతన్య, సీనియర్ టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, టిడిపి నాయకులు నడిగట్ల వెంకటరమణ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్న దొడ్డి గళ్ళు విద్యార్థిని ప్రతిభ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన్నదొడ్డి గళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లో 9 వ తరగతి చదువుతున్న కట్టా హేమ జిల్లా స్థాయిలో విజయం సాధించింది .ఈ మేరకు అనకాపల్లి జిల్లా కశింకోటలో జరిగిన వినియోగదారుల క్లబ్ జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందుకుంది ప్రతిభ సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలాజీ, ఆంగ్ల ఉపాధ్యాయులు వై వి రమణ అభినందించారు.

## విశాఖ డైరీ చైర్మన్ ఆధ్వర్యంలో సాయిబాబా భక్తులకు భోజన ఏర్పాట్లు

**కసింకోట, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



కసింకోట మండలం ఏయస్‌పేట విశాఖ డెయిరీ బల్క్ కూలర్ వద్ద. కాకినాడ జిల్లా తుని మండలం మురువాడ గ్రామంలో నూతంగా నిర్మించిన అరవై అడుగులు ఎత్తుగల శ్రీ శిరిడి సాయి బాబా వారి మూడు విగ్రహాలతో కూడిన సాయికోటి మహాస్తుపము ఆవిష్కరణకు విశాఖపట్నం కొమ్మాది సాయిబాబా ఆశ్రమం నుండి సాయి భక్తులు పాదయాత్ర చేసుకొంటూ వెళ్తున్న సాయి భక్తులకు విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రామకుమారి ఆధ్వర్యంలో డైరీ మేనేజర్స్ రమణ.శ్రీనివాస్, సాయిబాబా భక్తులకు భోజనం ఎర్పాట్లు ఏర్పాటు చేశారు. తర్వాత మార్గ మధ్యలో తినుటకు తాగుటకు విశాఖ డెయిరీ బాదం మిల్క్ లు మజ్జిగ ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ పళ్ళు బిస్కెట్స్ కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ సూపర్వైజర్స్ కాయల సత్యనారాయణ, పివిడి ప్రసాద్, డైరీ సిబ్బంది గొంతున శ్రీనివాసరావు జెర్రి పోతుల నూకునాయుడు, రాము,సంతోష్ శ్రీను, మణికంఠ, సత్తిబాబు, భక్తులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలి

**రాంబిల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



సిఐటియు అఖిలభారత 18వ మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి జి దేవుడు నాయుడు కోరారు, మండలంలో రాంబిల్లి, లాలం కోడూరు, దిమిలి, కొప్పుగొండుపాలెం, మూలజంప, పెదకలవలపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ప్రచార జాత నిర్వహించారు, విశాఖలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలకు అన్ని రాష్ట్రాల నుంచి ముఖ్యమైన నాయకులు హాజరవుతున్నారని ఆయన చెప్పారు, ఐదు రోజులపాటు జరిగే ఈ సభల్లో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరుగుతాయి అన్నారు, భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన నుంచి కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్ అమల్లోకి తీసుకురావాలని కార్మికులను యాజమాన్యాలకు కట్టు బానిసలుగా చేయాలని చూస్తుందని ఆయన మండిపడ్డారు, కార్యక్రమంలో సిఐటియు నాయకులు చందక రామకృష్ణ, నారాయణరావు, ముఠా,ఆటో, కొబ్బరి ఒలుపు, ఎస్ఈజడ్, ఎన్ఏఓబి కార్మికులు పాల్గొన్నారు.

## ద్వారకా నగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చోడవరం, నవంబర్ 24, ప్రభాతవార్త**



చోడవరం మండలం చోడవరం గ్రామ పంచాయతీ ద్వారకా నగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు పాస్టర్ మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పంచాయతీ సీనియర్ మెంబర్ టి శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని అలాగే ఎంత ఎదిగిన ఒదుగుతూ ఉన్నట్లయితే అనుకున్నది సాధించవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు పాస్టర్ మోహన్ రావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ బాలిబోయిన పార్వతి దేవుడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఏ కొత్తపల్లి, బోయపాడు పాస్టర్లు, అధిక సంఖ్యలో ఆరాధికులు పాల్గొన్నారు.

## పార్టీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన భరత్

**రాంబిల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబును బుధవారం రాంబిల్లి తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు, విశాఖలో పార్టీ కార్యాలయంలో తాతయ్య బాబును పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువా కప్పి భరత్ మరియు మరికొందరు తేదేప నాయకులు అభినందనలు తెలిపారు, మండలంలో పార్టీ పరంగా కొన్ని సమస్యలు ఉన్నాయని ఒకసారి రాంబిల్లికి రావాలని భరత్ తాతయ్య బాబును కోరారు, వీలైనప్పుడు తప్పకుండా వస్తానని ఆయన చెప్పారని భరత్ తెలిపారు, ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లాలం అభిరామ్ లాలం బాచి పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్‌గా జి. అప్పలరాజు ఎన్నిక

**యస్. రాయవరం ప్రభాతవార్త**




అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అనకాపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం లో అనకాపల్లి సిపిఐ కార్యాలయం నందు బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అనేక తీర్మానాలతో పాటు ఎస్ రాయవరం ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్‌గా జి. అప్పలరాజు ఎన్నుకోవడం జరిగింది స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఎస్ రాయవరం మండలం కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన అప్పలరాజు మాట్లాడుతూ.. ఎస్ రాయవరం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు కోసం పోరాటాలు నిర్వహిస్తామని, సంక్షేమ వసతి గృహాల్లో సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రభుత్వ సంక్షేమ వసగృహాల్లో వార్డెన్ కుక్కు.కమాటి.వాచ్మెన్. పోస్టులు భర్తీ చేయడానికి మండల వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తానని ఏఐఎస్ఎఫ్ నాయకులుగా అవకాశం కల్పించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గోడిచర్ల గ్రామంలో బుధవారం ప్రాథమీక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా బ్యాంకు పరిధిలో ఉన్న రైతలు పండించిన ప్రతి వరి వడ్లను హోంమంత్రి అనితమ్మ ఆదేశాలు మేరకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒక క్వింటా ధాన్యంకు ధర 2369రూపాయలుగా నిర్ణయించారని 75 కేజీ ధాన్యం కు ధర 1777 రూపాయలు ఇవ్వడం జరిగిందని అధ్యక్షులు దార్ల కృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రగడ బుజ్జి, చిట్టూరి గోవిందు, బ్యాంకు సిబ్బంది, సీఈఓ సత్యనారాయణ, కార్యదర్శి కుర్రందాసు సూర్యనారాయణ రైతులు ఉన్నారు.

## భార్యను అతికిరాతకంగా చంపిన భర్త..

**- సెల్ఫోన్ సంభాషణ కారణమా.. మూడున్నర నెలల పసిపాప అనాధ...**

**- భార్యశవంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన భర్త**

**ఎలమంచిలి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



పట్టణంలోని భార్యను చంపిన భర్త సంఘటన సంచలనం సృష్టించింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని ధర్మవారం వీధిలో ఉత్తరప్రదేశ్ నుండి ఉపాధి కోసం పట్టణానికి వచ్చి స్క్రాప్ దుకాణం నడుపుతున్న రాకేష్ సింగ్ భార్యతో జీవనం గడుపుతున్నాడు. వీరికి మూడున్నర నెలల పసిపాప. బుధవారం మధ్యాహ్నం సమయంలో స్క్రాప్ దుకాణం దగ్గరే భార్యాభర్తల మధ్య సెల్ఫోన్ సంభాషణ గురించి గొడవ జరగడంతో భర్త క్షణకావేశంలో భార్యను అతికిరాతకంగా స్క్రూ డ్రైవర్ తో పొడిచి రక్తం కారుతున్న భార్యను తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మాయ (27) మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. స్థానిక ఆసుపత్రి వర్గాలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ ధనుంజయ్ రావు , ఇన్చార్జి ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ చల్లారావు సంఘటనా స్థలానికి చేరుకుని రాకేష్ సింగ్ ను అదుపులోకి తీసుకున్నారు. వీరికి మూడున్నర నెలల పసిపాప ఉండడంతో స్థానిక అంగనవాడి ఆయా ఆ పాపకు ప్రస్తుతానికి సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. క్లూస్ బృందం హత్య జరిగిన ప్రదేశం నుండి వివరాలు సేకరిస్తున్నారు.



## ద్విచక్ర వాహనం ఆటో ఢీ..

### ఆరుగురికి తీవ్ర గాయాలు..ఒకరి పరిస్థితి విషమం..

**ఎలమంచిలి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.. వివరాలు ప్రకారం ఎలమంచిలి పట్టణము నుండి తునువైపు వెళుతున్న ద్విచక్ర వాహనం తుని వైపు నుండి ఎలమంచిలి పట్టణంలోకి వస్తున్న ఆటోను బలంగా ఢీకొండంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురికి ఆటోలో వస్తున్న ముగ్గరుకి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న తేజ (22) తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి సకాలంలో అంబులెన్స్ రావడం లేదని ఎన్నిసార్లు ప్రయత్నించినా రాకపోవడంతో స్థానిక ఆటో బైక్ గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బైక్ పై వెళ్తున్న ముగ్గురు యువకులు ల లో ఇద్దరికీ తీవ్ర గాయాలు అవడంతో వారికి ఎలమంచిలిలో ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేటు అంబులెన్స్ లో వీరిని అనకాపల్లి తరలించారు. దీనిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యతో రాకుండా చూడడమే జనవాణి లక్ష్యం.. ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**




పట్టణములోని జడ్పీ సముదాయం ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గ స్థాయి జనవాని కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే సుందర్ విజయ కుమార్ స్వయంగా పాల్గొని ప్రజలు వద్దనుండి అర్జీలను స్వీకరించి పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపడుతున్నారు. అర్జీలను స్వీకరించే సమయంలోనే ఎక్కువ పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. ఒకసారి జనవాని కార్యక్రమంలో సమస్యపై వచ్చినవారు మరల అదే సమస్యపై జనవాని కార్యక్రమానికి అర్జీ పెట్టడానికి రాకుండా వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడానికి జనవాణి కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని నాలుగు మండలానికి చెందిన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన శివ తన కుమార్తె కనబడటం లేదంటూ నెల రోజుల క్రితం నుండి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం లేకపోవడంతో జనావాని కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు తన గోడును వినిపించగా ఎమ్మెల్యే తక్షణం స్పందించి పట్టణ పోలీసులతో చర్చించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు,జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు,కొటారు శ్రీనివాసరావు, కూటమి నాయకులు కొట్టారు సాంబ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి ,డిసెంబర్ 24, ప్రభాతవార్త:**



నియోజకవర్గ మునగపాక మండలం గొల్లల పాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణం 32 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా 25 లక్షలు, ఉపాధి హామీ పథకం నిధులు ఏడు లక్షలు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు పంచాయతీల్లో నూతన పంచాయతీ భవన నిర్మాణాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్...

**ఎలమంచిలి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్రిస్మస్ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, టిడిపి మండల అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గోపీనాథ్, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,సత్యనారాయణ, ఏపీ.వో రాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తిరుప్పావై

### 10వ పాశురము



నోత్తుచ్చువర్గ్గమ్ పుగుగిన
అమ్మనాయ్!
మాత్తముమ్ తారారో వాశల్
తిఱవాదార్,
నాత్త త్తుకాయుడి నారాయణన్,
నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్ పుణ్ణియనాల్,
పణ్డొరునాళ్,
కూత్తత్తిన్ వాయ్వ్వ్వ
కుమ్భకరణనుమ్.
తోత్తమునక్కే పెరున్దుయిల్ తాన్
తన్దానో,
ఆత్త అనన్తలుడై యాయ్ !
అరుంగలమే!
తేత్తమాయ్ వన్దు తిఱవేలో
రెమ్బావాయ్

ఇంకొక గోపిక ముందుగానే నోమునోచినది. సుఖానుభము పొందుచున్న. సుఖానుభవము పొందుచున్నది. తలుపులు తెరువకపోయినరో మాట్లాడ గాఢనిదురను నీకు కప్పంగా ఇకమైన నిదురమత్తును. వదులు, పైకము వీడు అని గోపికను మందలిస్తున్నారు. తులసీమాలల అలంకరణతో కిరీటముగల నారాయణుడు, పుణ్యస్వరూపుడు అయిన కృష్ణుణ్ణి మంగళా. శాసనములు పాడిన ఖిపరిఖి యను వాయిద్యమును మన కిచ్చును. మాకందరకు మణిరత్నంలాంటి దానిని పొగుడుతూ త్వరగా వచ్చి తలుపు తీయవమ్మా అని వేలు పలి గోపికలు లోపలి గోపికను కోరుతున్నారు. **ఫలం:** "అన్ని కష్టాలు తీరుటకొరకు"

# క్రీస్తు ఆరాధనే 'క్రిస్మస్'




'దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు. దానికిదే మీకానవాలు, ఒక శిశువు పొత్తిగుడ్డలతో చుట్టబడి యొకతొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరని వారితో చెప్పెను' (లూకా 2:11).

**ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధపడుతున్నారు.** కొత్తబట్టలు, పిండివంటలు, క్రిస్మస్ ట్రీ డెకరేషన్, ఇంటి డెకరేషన్, చర్చిల డెకరేషన్ వంటి హంగామాతో ఎక్కడ చూసినా క్రిస్మస్ సందడి కనిపిస్తున్నది. మనం ఏదో గొప్పగా ఉత్సవాలను జరుపు కునేందుకు యేసుక్రీస్తు ఈలోకానికి రాలేదు కాని, మనందరి 'రక్షణ' కోసం జన్మించాడు. సర్వమానవాళి పాపక్షమాపణ కోసం మరణించేందుకు పుట్టాడు. సిలువలో ఘోరమైన వేదనను అనుభవిస్తూ మరణించాడు. మనమందరం పాపం చేసినవారమే. మనలో ఏ మంచి లేదు, నీతి అసలే లేదు. చీకటిలో, మరణఛాయలో జీవిస్తున్న మనల్ని విడిపించే దుకు యేసుక్రీస్తు కన్యక అయిన మరియ పరిశుద్ధాత్మ ద్వారా గర్భం దాల్చడం బట్టి 'లోకరక్షణుడు' జన్మించాడు. ఆయన పుట్టుకే పరిశుద్ధ మైనది. ఆ పవిత్ర దేవాదిదేవుడు మనందరి కోసం మరణించాడు. ఈ సత్యాన్ని గ్రహించి, ఆయనను హృదయంలో రక్షకుడిగా అంగీకరిస్తే చాలు, 'రక్షణ' ఉచితంగా లభిస్తుంది. ఇలాంటివారికి 365రోజులూ క్రిస్మస్ ఆనందం వెల్లివిరుస్తుంది.

**మనకోసమే రక్షకుడిగా వచ్చాడు**

యేసుక్రీస్తు జన్మించిన తర్వాత దూత గొఱ్ఱెల కాపరులకు కనిపించి, 'నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు'





(లూకా 2:11). ప్రభువు మనకోసమే పుట్టాడు. ఈ సత్యాన్ని మొదటగా మనం గ్రహించాలి. మనం ఆర్భాటంగా ఉత్సవాలను జరుపుకునేందుకు ప్రభువు రాలేదు. పండుగలు అనేవి ప్రతి సంవత్సరం వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ఆ సంతోషం నిత్యం మనం అనుభవించాలి అంటే ప్రభువే నిజమైన దేవుడని గ్రహించాలి. మనసులోకి ఆహ్వానించాలి. ఇదే గొప్ప క్రిస్మస్ రక్షణ సువార్త. ప్రభువు చెంతకు చేర్చిన నక్షత్రం(స్టార్) 'ఇదిగో తూర్పుదేశమున వారు చూచిన నక్షత్రము ఆ శిశువు ఉండిన చోటికి మీదుగా వచ్చి నిలుచువరకు వారికి ముందుగా నడిచెను. వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోకి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించారు' (మత్తయి 2:9,10). జ్ఞానులను నక్షత్రం (స్టార్) వద్దకు నడిపించింది. యేసుక్రీస్తు చెంతకు చేరుకున్న జ్ఞానులు ఆయనను ఆరాధించారు, పూజించారు. క్రిస్మస్ అంటేనే ప్రభువును ఆరాధించడం. మనసులో ప్రభువును రక్షకుడిగా అంగీకరించకపోతే ఆయనను పూజించలేం. కాబట్టి ఈ క్రిస్మస్‌ను మనం అర్థసహితంగా జరుపుకుందాం. శాంట్లాకాజ్ హంగామాను తగ్గించి, ప్రభువును ఘనపరుద్దాం. ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ ఆరాధిద్దాం. □

## వ్యధ

**ప్రశ్న:** హైదరాబాద్‌లో లెక్చరర్ అశోక్‌ను భార్య ప్రియుడితో కలిసి గొంతునులిమి చంపేసింది. యూపీలో 38 ఏళ్ల రాహుల్‌ను భార్య రూబీ హత్య చేసి ముక్కలు చేసింది. ప్రియుడితో ఉన్న సమయంలో చూసి భర్త మందలించాడన్న కారణంతో ఈ దారుణానికి

## అతి వ్యామోహం ఉన్మాదానికి దారితీస్తుంది!




పాల్పడింది. ఇటీవలి కాలంలో ఇలాంటి సంఘటనలు తరచూ వార్తల్లోకి వస్తున్నాయి. ఇవన్నీ చూసినప్పుడు భయం, ఆందోళన కలుగుతున్నాయి. మా వదిన ప్రవర్తన కూడా ఇంచుమించు అలాగే ఉంది. ఆమె మరొక వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని మా అన్నతో తరచూ గొడవ పడుతోంది. పది రోజుల క్రితం మా అన్నను కత్తితో బెదిరించింది. ఇద్దరు పిల్లలు ఉన్నందున మా అన్న అన్నీ భరిస్తున్నారు. కుటుంబం కోసం రాత్రి పగలు కష్టపడుతున్న ఆయనకు 40 ఏళ్లకే బీపీ, మధుమేహం వచ్చాయి. మా వదిన కూడా ఒక సంస్థలో పని చేస్తోంది. అక్కడి ఒక వివాహితునితో సంబంధం కొనసాగిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆమెను మార్చుకోవడం సాధ్యమా? లేక విడాకులు తీసుకోవడమే మంచిదా? దయచేసి మార్గదర్శనం చేయగలరు. **- ఒక సోదరి, నెల్లూరు**

**జవాబు:** అమ్మా, అతి వ్యామోహం ఉన్మాదానికి దారితీస్తుంది. ప్రేమలో త్యాగం, సహనం, పరస్పర గౌరవం, సర్దుబాటు వంటి సద్గుణాలు ఉంటాయి. కానీ వ్యామోహంలో స్వార్థం, సుఖాన్వేషణ, ఈర్ష్య, ద్వేషం, అసూయ, పగ, ప్రతీకారం ప్రధానంగా పనిచేస్తాయి. తమలో రగిలే కోర్కెలను తీర్చుకోవాలనే ఆత్రుత పెరిగిపోతుంది. అడ్డు ఎదురైనప్పుడు వివేకం క్రమంగా నశించి, తీవ్రమైన భావోద్వేగ అస్థిరత చోటు చేసుకుంటుంది. అప్పుడు కొందరిలో కిరాతక ప్రవర్తన బయటపడే ప్రమాదం ఉంటుంది. ఈ తరహా ప్రవర్తనకు పలు మానసిక, సామాజిక కారణాలు ఉండవచ్చు. శృంగార పరమైన రుగ్మతలు, బైపోలార్ డిసార్డర్, వ్యక్తిత్వ లోపాలు, హార్మోన్ల అసమతుల్యత, దీర్ఘకాలిక నిరాశ, నిస్పృహ, మత్తు పదార్థాలు లేదా మద్యానికి అలవాటు వంటి అంశాలు దీనికి మూలాలుగా మారుతుంటాయి. అయితే ఇలాంటి తీవ్ర స్థితులు సమాజంలో అతి తక్కువ శాతంలోనే కనిపిస్తాయని గుర్తుంచుకోవాలి. మీరు చెప్పిన సందర్భంలో, అన్న, వదినల మధ్య దాంపత్య సంతృప్తి తీవ్రంగా దెబ్బ తిన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా కత్తితో బెదిరించడం వంటి ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ తేలికగా తీసుకోవద్దు. ఇది కేవలం కుటుంబ సమస్య కాదు. హింసకు సంబంధించిన తీవ్రమైన హెచ్చరిక. పిల్లల భద్రత, మీ అన్న శారీరక, మానసిక రక్షణ అత్యంత ముఖ్యం. ఇలాంటి సందర్భాల్లో మొదటి దశగా, మీరు కుటుంబ సభ్యులుగా చొరవ తీసుకుని అర్హత కలిగిన సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్ట్‌ను సంప్రదించి కౌన్సెలింగ్ ప్రారంభించాలి. ఆమెకు మానసిక సమస్య ఉంటే, సరైన చికిత్సతో మార్పు వచ్చే అవకాశాన్ని పూర్తిగా తోసిపుచ్చలేం. అయితే ఆమె కౌన్సెలింగ్‌కు నిరాకరించినా, లేదా ప్రయత్నాలన్నీ విఫలమైతే, దీర్ఘకాలికంగా అదే పరిస్థితిని భరించమని చెప్పడం సమంజసం కాదు. కాగా హింసను సహించడం త్యాగం కాదు. అది మరింత ప్రమాదానికి దారి తీస్తుంది. అందువల్ల అవసరమైతే చట్టపరమైన సలహా తీసుకుని, పిల్లలు మరియు మీ అన్న భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ నిర్ణయాలు తీసుకోవడం కూడా తప్పుకాదు. సమస్యను దాచిపెట్టడం కాదు, ధైర్యంగా ఎదుర్కొని సరైన దారిలో పరిష్కరించుకోవడమే నిజమైన పరిణతి. □



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

## రంగవల్లి





**- ఎ.హన్సిక**
బెంగళూర్

13 చుక్కలు, మధ్య చుక్క 7 వచ్చేవరకు

### ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా:** ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

**కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు**

## 'శంబాల' గ్రాండ్‌గా రిలీజ్



ఆది సాయికుమార్ హీరోగా తెరకెక్కిన 'శంబాల' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 25న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. డిసెంబర్ 23న ఆది సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో ముచ్చటిస్తూ 'శంబాల' గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు.

**'శంబాల'పై మంచి బజ్ ఏర్పడింది? ఈ చిత్రంపై పెరిగిన అంచనాల గురించి మీరేం చెబుతారు?..**

'శంబాల' చిత్రం బాగా వచ్చింది. ఆడియెన్స్‌కి మా సినిమా బాగా నచ్చు తుంది. అ ందరూ మా మూవీని ఎంజాయ్ చేస్తారని అనుకుంటు న్నాను.

**డిసెంబర్ 25న చాలా కాంపిటీషన్ ఉంది కదా? శ్రీకాంత్ గారితో మీకు మంచి ఫ్యామిలీ బాండింగ్ కూడా ఉంది. ఈ కాంపిటీషన్‌ను ఎలా చూస్తారు?..**

క్రిస్మస్, డిసెంబర్ 25 అనేది మంచి సీజన్. శ్రీకాంత్ గారి ఫ్యామిలీతో మాకు మంచి బాండింగ్ ఉంది. రోషన్‌తో నాకు మంచి పరిచయం ఉంది. మా క్రికెట్ టీంలో రోషన్ చురుకుగా ఉంటాడు. రోషన్ నటించిన 'ఛాంపియన్' సినిమా కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను.

**'శంబాల' మూవీలోని వీఎఫ్ఎక్స్ గురించి చెప్పండి?..**

'శంబాల' చిత్రంలో ఎక్కువ వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉండవు. కానీ ఉన్న వాటిని మాత్రం చాలా జాగ్రత్తగా చేసుకున్నాం. ఆ అవుట్ పుట్ చూసి మేం అంతా సంతృప్తి చెందాం. శ్రీ చరణ్ పాకాల ఆర్ఆర్ చూసి అందరం షాక్ అయ్యాం. ఆయన ఎక్కడా కూడా ఓ పట్టాన సంతృప్తి చెందరు.

**'శంబాల'మ్యూజిక్ గురించి చెప్పండి?..**

'శంబాల'లో సాంగ్స్ ఎక్కువగా ఉండవు. ప్రమోషనల్ సాంగ్ అని అనుకున్నాం. కానీ మాకు అంత టైం సరిపోలేదు. ..మన పురాణాల్లోని 'శంబాల' ఫీల్‌ను ఎంజాయ్ చిత్రం ఆది సాయి కుమార్ హీరోగా తెరకెక్కిన 'శంబాల' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

**'శంబాల'పై మంచి బజ్ ఏర్పడింది? ఈ చిత్రంపై పెరిగిన అంచనాల గురించి మీరేం చెబుతారు?..**

'శంబాల' చిత్రం బాగా వచ్చింది. ఆడియెన్స్‌కి మా సినిమా బాగా నచ్చుతుంది. 'శంబాల' ఫీల్‌ను ఎంజాయ్ చిత్రం ఆది సాయి కుమార్ హీరోగా తెరకెక్కిన 'శంబాల' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 25న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. డిసెంబర్ 23న ఆది సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో ముచ్చటిస్తూ 'శంబాల' గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు.

సుబాస్కరన్ లైకా ప్రొడక్షన్స్ మరో ప్రతిష్టాత్మక

## తెర

## 'మన శంకర వర ప్రసాద్ గారు' అదిరిపోయే స్టిల్ రిలీజ్



మెగాస్టార్ చిరంజీవి మాస్ అండ్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు' బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టి స్తోంది. విక్టరీ వెంకటేష్ కీలకమైన ప్రత్యేక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తుండగా, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా మేకర్స్ సినిమా నుంచి రిలీజ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి కొత్త స్టిల్ అదిరిపోయింది. బ్లాక్ సూట్, వైట్ షర్ట్, కళ్లకు డార్క్ గ్లాసెస్ తో ఒక చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్‌గా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న మెగాస్టార్ స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే మీసాల పిల్ల, శశిరేఖ పాటలు చార్ట్‌బస్టర్ హిట్స్‌గా సంచలనం సృష్టించాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న చిరంజీవి, వెంకటేష్ పై చిత్రీకరించిన పాటని రిలీజ్ చేయబోతున్నారు. దీనికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలోనే రాబోతోంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని, తమ్మిరాజు ఎడిటింగ్‌ను, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. కథను ఎస్. కృష్ణ, జి.ఆదినారాయణ సంయుక్తంగా రాశారు.

## 'మైసా' గూస్ బంప్స్ టీజర్ రిలీజ్



నేషనల్ క్రష్ రష్మిక లీడ్‌రోల్‌లో తెరకెక్కుతున్న ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మైసాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆకట్టుకున్న టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ల తర్వాత, తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. వణుకు పుట్టించే ఈ టీజర్, మైసా పాత్ర డార్క్ అండ్ ఇంటెన్స్ ప్రపంచాన్ని ప్రజెంట్ చేసింది. కథానాయిక తల్లి గొంతుతో వచ్చే నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింద్ధి అనే పవర్ ఫుల్ వాయిస్‌తో టీజర్ మొదలై యింది. ఈ పాత్ర కోసం రష్మిక మందన్న చేసిన ట్రాన్స్‌ఫర్మేషన్ చూస్తే షాకింగ్‌గా అనిపిస్తుంది. ఇది ఆమె కెరీర్‌లోనే అత్యంత రా అండ్ వైలెంట్ క్యారెక్టర్. రక్తం మరకలతో నిండిన రఫ్ లుక్‌లో మైసా పాత్రలో రష్మిక ఫైర్ లా కనిపించింది. టీజర్ చివర్లో ఆమె చేసే గర్జన, మైసా పాత్రలో దాగున్న ఆగ్రహాన్ని, ఆవేశాన్ని అద్భుతంగా చూపించింది. రవీంద్ర పుల్లే ఈ కథను ఎంతో డెప్త్ తో, అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. కథనం ఎక్కడా రాజీ పడకుండా, పూర్తిగా ఇంటెన్స్‌గా సాగుతుందని టీజర్ స్పష్టంగా చెబుతోంది.

## 'ఈషా' థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్



ఈషా చిత్రం ప్రీరిలీజ్ వేడుకలో భాగంగా ఈ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్ని డిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్ త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 25న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర హాంటెండ్ నైట్, ప్రీరిలీజ్‌వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ కథానాయకుడు శ్రీవిష్ణు బిగ్‌టికెట్‌ను లాంచ్‌చేస బిగ్ టికెట్‌ను లాంచ్ చేసి, ప్రేక్షకుని అంగీకార పత్రంపై శ్రీవిష్ణు సైన్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు మాట్లాడుతూ హారర్ సినిమాలు నాకు పర్సనల్‌గా ఇష్టం. హారర్ సినిమాలు థియేటర్‌లో ఫ్రెండ్స్‌తో చూసిన ప్పుడు థ్రిల్‌గా ఫీలవుతాను. హారర్ సినిమా ఎక్స్‌పీరియన్స్ చాలా రోజులు గుర్తుండిపోతుంది. ఈ ఈషా సినిమా థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కూడా చాలా రోజులు అందరిని వెంటాడుతుంది. సో.. అందరూ ఈ సినిమా చూసి అందరూ ఆ ఎక్స్‌పీరియన్స్ పొందగలరు. దర్శకుడు శ్రీనివాస్‌మన్నెగారి కథల్లో నావెల్టీ ఉంటుంది. ఆయన కలిసినప్పుడు చాలా కథలు చెబుతుండేవాడు. ఈ కథ కూడా తప్పనిసరిగా నావెల్టీతో పాటు సినిమాలో మంచి ట్విస్టులు ఉండబోతున్నాయి.

## 'జెన్‌జెడ్ విజిలెంట్ యాక్షనర్ సిగ్మా' టీజర్ రిలీజ్



వెంచర్ సిగ్మాతో రాబోతోంది. ఈ సినిమాతో కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. సందీప్ కిషన్ హీరో నటిస్తున్న ఈ చిత్రం యాక్షన్ అడ్వెంచర్ కామెడీగా రూపొందు తోంది. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ కు అద్భుతమై రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ అదిరిపోయే టీజర్ రిలీజ్ చేశారు. మంచోడు.. మహానుభావుడు.. చెడ్డోడు రాక్షసుడు.. చూసే నీ చూపుని బట్టి, ఇప్పుడు ఈ క్షణం నన్ను నేను కాపాడుకోవడానికి ఎలాగైనా మారుతాను అనే హీరో పవర్ ఫుల్ డైలాగ్ తో టీజర్ ప్రారంభమవుతుంది. ఈ లైన్ వెంటనే కనెక్ట్ అవుతూ విజిలెంట్ కథని సూచిస్తుంది.

## 'సుమతీ శతకం' చిత్రం టీజర్ లాంచ్



అంగరంగ వైభవంగా "సుమతీ శతకం" చిత్ర టీజర్ లాంఛ్ - 2026 ఫిబ్రవరి 6న విడుదల విషన్ మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాతగా ఎంఎం నాయుడు రచన దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సుమతీ శతకం. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో టేస్టీ తేజ, మహేష్ విట్ట, రిదీజు ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్పేట్ శైలజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించగా నహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేశారు. ఎస్ హలేష్ సినిమాటోగ్రాఫర్ గా చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర టీజర్ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ విప్ జివి ఆంజనేయులు గారి చేతుల మీదగా లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య అతిధి ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ విప్ జివి ఆంజనేయులు గారు మాట్లాడుతూ... "చిత్ర బృందం అందరికీ మంచి సినిమా తీసినందుకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు అందరికీ అభినందనలు సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అతిధి నిర్మాత, నటుడు అశోక్ కొల్ల మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. శ్రీధర్ గారు నాకు ఎంతోకాలం నుండి తెలుసు. ఈ చిత్ర టీజర్ చాలా బావుంది.

## పాచిపెంటలో రాష్ట్ర స్థాయి నెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక నేడు

గరివిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

ఈ నెల 27, 28 తేదీల్లో రావులపాలెంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ఈ నెల 25న పాచిపెంట పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, శివరాం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.కృష్ణమూర్తి తెలిపారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఔత్సాహిక క్రీడాకారులు 9441141122 నెంబర్‌కి సంప్రదించాలని ఆయన కోరారు.

## వీగిపోయిన కొర్లాం పంచాయతీ విభజన తీర్మానం



మెరకముడిదాం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

మెరకముడిదాం మండలంలో కొర్లాం పంచాయతీ విభజిం చాలని బుధవారం కొర్లాంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ బూర్లె పార్వతి అధ్యక్షతన కొర్లాం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న ప్రజలు 206 మంది హాజరు అవ్వగా ఇందులో 203 విభజనకు వ్యతిరేకంగా చేతులెత్తి వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. కేవలం 3 గురు మాత్రమే కొత్త పంచాయతీ కావాలి అని చేతుల ఎత్తి, వారి వారి పంచాయతీలో ఎటువంటి విభే దాలు లేవని అంతా కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని, ఈ పంచాయతీని విడదీయురాదని పంచాయతీ ప్రజలు తెలియజేశారు. ఈ సభకు సర్పంచ్ బుర్లె పార్వతి పంచాయతీ సెక్రెటరీ వెంకట రమణ, ఎంపిటిసి జె.శ్రీను రాజు, మాజీ సర్పంచ్ బూర్లె నరేష్, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## ఎముకుల దృఢత్వం కోసం కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి : డా.శివకుమార్

బొబ్బిలి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



చలి తీవ్రత వలన వృద్దులు, వయోవృద్దులు కొన్ని జాగర్త పరమైన నియమాలు పాటించాలని బొబ్బలి పట్టణానికి చెందిన యువ వైద్యులు డాక్టర్ శివకుమార్ తెలియజేసారు. ముఖ్యంగా పండగ వేళలు కావడం వలన వాహనాలపై వెల్లేటప్పుడు, మెట్లు పై వెల్ల వలిసినప్పుడు, రాత్రి వేళలో వాస్ రూమ్స్‌కి వెల్లన సమయాలలో కొంత నిదానం అవసరమని తెలియజేసారు. చలీ,మంచు తీవ్రత ఎక్కువైన సందర్భంలో వాకింగ్ సమయాలలో కొంత మార్పు చేసుకొని మంచి ఆహార నియమాలు పాటం చాలని ఆయన చూచించారు.

## గ్రామ ముస్తాబులో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

### సర్పంచ్ సింహాచలమమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం పరిశీలించిన ఈవోపిఆర్డి ఎల్.గోపాలరావు

గరుగుబిల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ"ముస్తాబు"కార్యక్రమం నిర్వహించాలని ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ, పార్వతీపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్య క్షులు ఆవాల రామకృష్ణ, గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఆవాల కన్నయ్య ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఇప్పటికే గ్రామ "ముస్తాబు" కార్యక్ర మంలో భాగంగా కార్యక్రమం విజయవంతంపై గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ, పార్వతీపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు ప్రజలతో కలిసి పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులతో పాటు గ్రామ పంచాయతీల శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధముగా గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో తొలగించిన పూడికలను గ్రామం శివారుకు ట్రాక్టర్‌తో తరలించడం జరుగుతోందని సర్పంచ్ సింహాచలమమ్మ, ఆవాల రామకృష్ణ, ఆవాల కన్నయ్యలు తెలియజేశారు.

## అవంతీస్ కళాశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

గరుగుబిల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాలభాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా రెవరన్ సువార్త రాజు పాల్గొని క్రిస్మస్ ప్రాధాన్యతను వివరించారు. ప్రేమ,శాంతి, కరుణ సోదర భావం విలువలు నేర్పే గొప్ప పండుగ క్రిస్మస్ అని సువార్తరాజు అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్‌కుమార్ విభాగాధిపతులు పాల్గొని క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు.

## రసాయన ఎరువులు వలన భూమి జీవం కోల్పోతుంది..




కురుపాం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

సాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడటం వలన భూమి జీవం కోల్పోతుందని ఉత్తర కోస్తా నాచురల్ ఫామింగ్ అగ్రికల్చరల్ డైరెక్టర్ కె.ప్రకాష్ అన్నారు. బుధవారం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకము ప్రత్యేక సేవ శిబిరం సీతంపేట జరిగింది. సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రైతులు అధిక దిగుబడి సాధించుటకు రసాయనికి ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం వల్ల భూమి జీవం కోల్పోతుందని అదేవిధంగా ఆ వ్యవసాయ పంటలను వినియోగించడం వలన క్యాన్సర్,షుగర్, ఒబిసిటీ, కిడ్నీ సంబంధి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. కావున వ్యవసాయదారులు సేంద్రియ వ్యవసాయం మరియు సేంద్రీయ ఎరువులపై అవగాహన కలిగి వ్యవసాయం చేయాలని కోరారు. అంతర పంటల వైవిధ్యము ఎర పంటలు మిత్ర కీటకాలు ప్రధాన పంటలు గూర్చి వివరించారు. అధిక దిగుబడి కోసం సీతాఫలము వెదురు వేప ఆకులతో కషాయము జీవామృతం తయారు చేయడం ఘనజీవామృతం, ద్రవ జీవామృతం తయారు విధానము, వినియోగము గూర్చి కూలంకుశంగా తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కుమారస్వామి మాట్లాడుతూ కట్టెలు, జీలుగు, పిల్లి పెసర, నవధాన్యాలు వంటివి సాగు చేసి పూత దశలో కలియదున్నడం వలన భూమి, నాణ్యత పెరిగి సూక్ష్మ స్థూల పోషకాలు అధికమవుతాయని దీని వలన భూమి సారవంతంగా తయారై అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం రమేష్ కుమార్ అధ్యాపకులు ఎన్ మురళీకృష్ణ గ్రామంలో రైతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త

ఈనెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గజపతినగరం సబ్ స్టేషన్ మరమ్మత్తు పనుల్లో భాగంగా పెయింటింగ్ వేయు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.రఘు బుధవారం తెలిపారు. మండలంలోని గంగచోళ్ల పెంట, పట్రువాడ, కొత్త బగ్గాము, పాత బగ్గాము, బంగారమ్మపేట, భూదేవి పేట, దావాలపేట, బూడిపేట,కొనిస, మెంటాడ, మర్రివలస, సాలిపేట, చిట్టియ్యవలస, మధుపాడ, మరుపల్లి, తమ్మరాయుడిపేట, గుడివాడ, ఎన్టీఆర్ పురం, శ్రీరంగరాజపురం, ఎం.వెంకటాపురం, గజపతి నగరం, పురిటిపెంట, సీతారాంపురం, పిడిసిల, గ్రామాలకు ఈ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

## 5 సెల్ ఫోన్ అందజేసిన ఎమ్మెల్యే

బొబ్బిలి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారిని తమ పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు 5జి సెల్ఫోన్లు అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఎమ్మెల్యే ఆర్ వియస్ కే రంగారావు ఐసిడిఎస్ కార్యాలయం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు అధునాతన టెక్నాలజీ కోసం 5జి సెల్ఫోన్లు అందజేసిందని వాటిని కార్యకర్తలకు ప్రాజెక్ట్ అధికారిని ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తలకు ఈ సెల్ ఫోన్ ద్వారా డేటా ఎంట్రీ సక్రమంగా నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పిఒ విజయలక్ష్మి మ్మ సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొన్నారు. అక్కడ కుర్చీలు లేక కార్యకర్తలు నేలపై కూర్చున్నారని ఎమ్మెల్యే తదితర కార్యకర్తలు నేలపైనే కూర్చోవడం విశేషం.

## వేడుకగా పెద్దవీధి చెర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సాలూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో 4,5 వార్డులలో నిర్మల మైన మాత దళ సభ్యులు నిమ్మకాయల విజయ కుమార్, గొల్లపల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో 5 వార్డు మాజీ కౌన్సలర్ గుమ్మ నాగార్జున స్పాన్సర్ చేసిన 15 కేజీల కేకును ఫాదర్ ఆర్.ఇ. థామస్ ఇలవంకల్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వాదాలు అందించారు.అంతే కాకుండా ఫాదర్ మాట్లాడుతూ ముందుస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా కేకును అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా అర్ధరాత్రి పూజలలో ప్రార్ధన చేసేమని స్పష్టం చేశారు. ముగడ, ప్రసాద్, మణి,వికాస్,దళ సభ్యులు సరోజిని,లక్ష్మీ మ్మ, సుగుణ, మేరమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ..



చీపురుపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త

మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక బాలురు ఉన్నత పాఠశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ పోటీలలో చీపురుపల్లి పట్టణంలో గల శ్రీ వెంకట రమణ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పతకాలు సాధించారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థులను బుధవారం అభినందించారు. 200 మీటర్స్ పరుగు పందెంలో పి.వేణుగోపాల్ 3వ స్థానం, వాలీబాల్‌లో 2వ స్థానంలో ఎన్.చక్రి, బి.రిషివర్ధన్, ఎస్.సాయి, జి.దిలీప్, పి.వేణు గోపాల్, డి.వాసు ప్రతిభను కనబరిచి బహుమతులు దక్కించుకున్నారు. ఈ మేరకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.బంగారునాయుడు, ఏవో జి.రామ్‌నాయుడు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని గెలుపొందిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించాలి.. జీవితాలను కాపాడుకోవాలి... డి.ఎస్.పి.రాఘవులు



చీపురుపల్లి,డిసెంబర్ 25, ప్రభాతవార్త

వాహన చోదకులు వాహనాలను నిబంధనలు పాటిస్తూ నడపాలని, ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా జీవితాలను రక్షించుకోవాలని చీపురుపల్లి డిఎస్పి ఎస్.రాఘవులు వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాకాబంది కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి రాజాం సర్కిల్ పరిధిలోని 9 పోలీస్ బృందాలతో చీపురుపల్లి పట్టణంలో ముమ్మరంగా బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. చీపురుపల్లి టౌన్, గరివిడిలో చీపురుపల్లి, రాజాం సర్కిల్ పోలీసులు సుమారు 70 మందితో 9 పాయింట్స్‌లో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శీ.రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.శంకరరావు ఆధ్వర్యంలో నాకాబందీ కార్యక్రమం చేపట్టారు. ప్రతి వెహికల్‌ను చెక్ చేసి హెల్మెట్ లేని వారు హెల్మెట్ పెట్టుకోవాలని, మైనార్ డ్రైవర్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ చేయటం జరిపారు. రికార్డులు లేని వెహికల్‌ను సీజ్ చేసి అనంతరం రికార్డులు వెరిఫై చేసి వాహనాలను యజమానులకు అప్పగించారు. చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు, ఎస్సై ఎల్.దామోదర్ రావు, గరివిడి మేరకు ముడుదాం గొర్ల రాజాం పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించండి : ఏడి మధుసూదనరావు

రామభద్రాపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

రైతులు తమ పంటల సాగులో సేంద్రియ ఎరువులు వాడాలని నానో యూరియా నానో డిఏపి వాడడం వలన పంటల దిగుబడి పెరుగుతుందని వ్యవసాయశాఖ బొబ్బిలి సహాయ సంచాలకుడు యమ్ మధుసూదనరావు అన్నారు. బుధవారం ఉదయం మండల కేంద్రంలోని సచివాలయం 3 రైతు సేవా కేంద్రం వద్ద పియమ్ ఆర్కేవివై డిపిఆర్ 202526 పథకంలో భాగంగా రబీ పంటల్లో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై స్థానిక రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కలుపు నివారణ, సమగ్ర పంట సాగం సస్యరక్షణ నానో యూరియా నానో డిఏపి ఆవశ్యకత గురించి వివరించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామక్రిష్ణ మాట్లాడుతూ వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యం, రైతుల భాగస్వామ్యం ఉంటేనే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండల వ్యవసాయాధికారి అమర శివ మాట్లాడుతూ ప్రతీ రైతు తమ పంటలను నమోదు చేసుకోవాలని, రసాయనాలు ఎరువులు ఎక్కువగా వాడడం వలన భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందని, ఎరువుల యాజమాన్యంపై వివరించారు. స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దగెడ్డ ఛానల్ ఛైర్మన్ పూడి రామినాయుడు, బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె లీలావతి, డైరెక్టర్ మూడడ్ల క్రిష్ణ, పంచాయతీ వార్డు మెంబర్ తూముల గోపాల క్రిష్ణ, ఆదర్శ రైతు సురేష్ రాజు, ఏఈఓలు వేంకటరమణ, శరత్, విఏఏ జ్యోత్స్న, విహెచ్ఏ వరలక్ష్మి మ్మ, కనిమెరక వెంకటి, కనిమెరక నాగేశ్వరరావు, నల్ల భాస్కరరావు, గొర్లె రామారావు, రైతులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందచేసారు.

## యమ్ కాడ్ పథకం ద్వారా సాగునీరు అందించే పథకం మంజూరు



రామభద్రపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండల రైతులకు యమ్ కాడ్ పథకం ద్వారా సాగునీరు చింతల మండల పరిధిలోని సుమారు ఏడు పంచాయతీల పరిధిలోని 12,221 ఎకరాల భూములకు పెద్దగెడ్డ రిజర్వాయర్ నుండి యమ్ కాడ్ పథకం ద్వారా సాగునీరు అందించే పథకం మంజూరు అయ్యిందని ఈ పథకం మంజూరుకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యుడు ఆర్‌వియస్ యస్ కే.రంగారావు బేబీనాయనకు రైతులందరి తరపున క్రుతజ్ఞతలు తెలుపుతున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ చింతల రామక్రిష్ణ స్థానిక విలేఖర్లకు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద పెద్దగెడ్డ రిజర్వాయర్ ఛానల్ ఛైర్మన్ పూడి రామినాయుడుతో కలిసి స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ మండల పరిధిలోని కొట్టక్కి, జన్నివలస, మిర్తివలస, తారాపురం, రామభద్రపురం, బూశాయవలస, నాయుడువలస గ్రామాల వ్యవసాయ భూములు సుమారు 12221 ఎకరాలకు సాగునీరు అందించే పథకానికి కేంద్ర ప్రభుత్వం 66కోట్లు మంజూరు చేసిందని అన్నారు. స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎస్పి బలిజిపేట పోలీస్ స్టేషన్ తనిఖీ

బలిజిపేట డిసెంబర్ 24 ప్రభాతవార్త



బలిజిపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా ఏఎస్పి వి.మనీషా రెడ్డి తనిఖీలు చేశారు వివిధ రకాల ఫైల్స్ 30 112025 తేదీ వరకు ఉన్న ఫైల్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తదనంతరం పోలీస్ స్టేషన్ హౌస్‌ను పరిశీలించి శిథిలావస్థకు చేరుకుంటుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి, బలిజిపేట స్థానిక ఎస్సై వై సింహాసనం సింహాచలం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కౌముదీ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు




శృంగవరపుకోట,డిసెంబర్24,ప్రభాతవార్త

ఎస్.కోటలోని మోహంతీస్ కౌముది గ్లోబల్ స్కూల్‌లో ప్రీ-క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ అధినేత శాంతి మోహంతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నర్సరీ నుంచి ప్రైమరీ తరగతుల వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందమైన క్రిస్మస్ సందేశాలు, నృత్య ప్రదర్శనలు, క్యారోల్స్ ద్వారా ప్రేక్షకులను అలరించారు. చిన్నారులకు షేరింగ్ అండ్ కేరింగ్ (పంచుకోవడం-పరస్పరం చూసుకోవడం) విలువలను ఉపాధ్యాయులు సులభమైన మాటల్లో వివరించారు. ప్రేమ,దయ,ఐక్యత వంటి గుణాల ప్రాముఖ్యతను పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. విద్యార్థుల చురుకైన ప్రదర్శనలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో ఈ ప్రీ-క్రిస్మస్ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.ఈసందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఆనందం,ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది.


## పంట కుంటలతో భూగర్భ జలాలు పెరుగుతాయి: ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ

వేపాడ, డిసెంబరు 24, ప్రభాతవార్త



పంట కుంటలతో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులంతా వాటి నిర్మాణాలను చేపట్టాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ కోరారు. బుధవారం మండలంలోని కొండగంగుబూడిగ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న ఫారం పాండ్ (పంటకుంట) పనులను ఆయన పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడంలో పంటకుంటలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి రైతు తమపొలంలో పంటకుంటను నిర్మించుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకోవచ్చని సూచించారు. మెట్ట ప్రాంత రైతులకు ఇవి వరప్రసాదమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

## సువిధ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి



బొండపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

సువిధ సర్వేను గ్రామాలలో సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి సాల్మన్ రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం గ్రామ కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సాల్మన్ రాజు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమగ్ర సర్వే వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీవో గిరి బాల, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

### రామతీర్థం సబ్ పోస్ట్ మాస్టర్



నెల్లిమర్ల, డిసెంబర్ 24, ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం రామతీర్థం సబ్ పోస్టాఫీస్‌లో ఆధార్ అప్డేట్ కార్యక్రమం కొనసాగుతున్నట్లు సబ్ పోస్ట్ మాస్టర్ కే.జగదీశ్వర రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులో పేరు, చిరునామా, జన్మతేది, మొబైల్ నంబర్, ఫోటో వంటి వివరాల సవరణలు రామతీర్థం సబ్ పోస్టాఫీస్‌లోనే చేయించుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ సేవలు అందిస్తున్నామని, ఆధార్ అప్డేట్ అవసరం ఉన్న ప్రజలు సరైన ధ్రువపత్రాలతో పోస్టాఫీస్‌ను సంప్రదించాలని సూచించారు. పోస్టాఫీస్ ద్వారా ఆధార్ అప్డేట్ చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని, నమ్మకమైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని ఎస్పీఎం కోరారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## ఐడీబీఐ బ్యాంకు సీఎస్ఆర్ నిధులతో లక్కవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.3 లక్షల పరికరాల వితరణ




లక్కవరపుకోట, డిసెంబర్ 24, ప్రభాతవార్త

లక్కవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)కి ఐడీబీఐ బ్యాంకు సీఎస్ఆర్ (సామాజిక బాధ్యత) నిధులతో ఉన్నత పరికరాలను సమకూర్చుకుంది. వీటిని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేతులపై బుధవారం నూతన పరికరాలు వినయోగంలోకి తీసుకురాబడ్డాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా విచ్చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని ఆరోగ్య కేంద్ర సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతించారు. ఎమ్మెల్యే ఐడిబిఐ అందించిన పరికరాలను పరిశీలించారు. పెందుర్తి ఐడీబీఐ బ్రాంచ్ సీనియర్ రీజినల్ హెడ్ మరియు జనరల్ మేనేజర్ శ్రీ కన్యాధీబ్ సహకారంతో స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ ఎండీ సురేష్ వారి సూచనల మేరకు, సుమారు 3 లక్షల రూపాయల విలువ గల వివిధ పరికరాలు ఈ కేంద్రానికి అందజేశారు అని డా.అనిల్ కుమార్ తెలిపారు. స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ ప్రతి నిధులు ద్వారా ఈ ప్రాంతంలో అవసరమైన సేవా విషయాలు తెలుసుకున్నామని అన్నారు. కొత్తవలస మండలం, మంగళపాలెం గ్రామంలోని శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ డా.విజయ శ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రికి కూడా ఐడీబీఐ బ్యాంకు ద్వారా 75 లక్షల రూపాయల నిధులు అందించినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రీజినల్ హెడ్ !! జనరల్ మేనేజర్ కన్యాధీబ్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఫిరోజ్, పవన్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి బా పూలే స్కూల్‌లో మినీ క్రిస్మస్ వేడుకలు

లక్క వరపు కోట డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని జమ్మదేవి పేట గ్రామం కేంద్రం గా నడుప బడుతున్న మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలలో బుధవారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు క్రిస్మస్ తాత వేసాధారణలో ఈ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యత క్రీస్తు గొప్ప ధనాన్ని విద్యార్థులకు తెలిపారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## మాతుమూరు జంక్షన్ నుండి వేటగాని వలస రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి



పాచిపెంట, డిసెంబర్ 24, ప్రభాతవార్త

మాతుమూరు జంక్షన్ నుండి వేటగానివలస గిరిజన గ్రామాని కి వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాదచారు లతోపాటు ద్విచక్ర వాహనదారులు ఆటో నడుపు తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ నరకం చూస్తు న్నామని పలువురు తెలిపారు. ఏజెన్సీ పంచాయతీలు ముఖ ద్వారమైన వేటగాని వలస నుండి అనేక గిరిజన పంచాయతీలకు ఈ రహదారి గుండా ఉద్యోగులు నిత్యము ద్విచక్ర వాహనాలతో రాకపోకలు సాగిస్తుంటారు. బీటీ రోడ్డు గోతులు గుమ్ములు కావడంతో, ద్విచక్ర వాహనాలు ఆటోలు మరమ్మతుల అవుతున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి మత్తుమూరు జంక్షన్ నుండి వేటగాని వలస వరకు బీటీ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని లేదా నూతన బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గిరిజనులు వాపోయారు.

## బిగ్ బాస్ విన్నర్ కళ్యాణ్ పడాలకి ఘనంగా స్వాగతం పలికిన సుందరపేట గ్రామస్తులు..

భోగాపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఇటీవల కాలంలో బిగ్ బాస్ 9 సీజన్లో భోగాపురం మండలం సుందరపేట గ్రామానికి చెందిన కళ్యాణ్ పడాల ప్రథమ స్థానంలో నిలిచాడు. అందుకుగాను తొందరపేట గ్రామంలో పండగ వాతావరణం బుధవారం నెలకొంది. బిగ్‌బాస్‌లో గెలిచి కళ్యాణ్ తన స్వగ్రామమైన సుందర పేటకు బుధవారం రావడంతో గ్రామంలో పండగ వాతావరణంతో భాజపాతిలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సభను ఏర్పాటు చేసి అభినందనలు తెలియజేశారు.

## రక్తదానం మరొకరి ప్రాణానికి జీవం : కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి

కొమరాడ, డిసెంబర్ 24 ప్రభాతవార్త



రక్తదానం చేయడం వల్ల మరొక ప్రాణాన్ని రక్షి ంచగలుగుతామని కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు. బుధవారం కొమరాడ మండలం తెదేపా కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు పుట్టినరోజు సందర్భంగా మాధలంగి గ్రామంలో అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన మెగా మెడికల్ క్యాంపు రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఆపదలో ఉన్నవారికి సకాలంలో వినియోగించడానికి ఉపయోగ పడుతుందన్నారు. అవకాశం ఉన్న వారంతా రక్తదానం చేసి మరొక ప్రాణానికి జీవం పోసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నిమ్స్ కళాశాల వైద్యులు, ఏఎంసీ చైర్మన్ కళావతి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, తెదేపా సీనియర్ నాయకులు రామచంద్ర పాత్రుడు, కురుపాం నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు పావని, ఉపాధ్యక్షులు లావణ్యలత, కార్యదర్శి భారతమ్మతో పాటు పలువురు తెదేపా జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కేజిబివిని సందర్శించిన ఆర్‌జెడి

గరివిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



స్థానిక కస్తూరి భాయి గాంధీ బాలికల విద్యాల యాన్ని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు విజయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికకు సంబంధించిన ప్రశ్న పత్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మధ్యాహ్న బోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టెన్త్, ఇంటర్ విద్యార్థినుల స్టడీ అవర్స్‌కి ఉపయోగిస్తున్న కుర్చీలు, ప్లాంక్స్ పరిశీలించి అభినందించారు. పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్‌జెడి సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 డి.అప్పన్న, కెజిబివి ఇంచార్జి ఈ.ధనలక్ష్మి మ్మ పాల్గొన్నారు.

## వినియోగదారులకు చట్టాలపై అవగాహన అవసరం

గజపతినగరం, డిసెంబర్ 24,ప్రభాతవార్త




వినియోగదారులు తమకు కల్పించిన చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ అన్నారు. వినియోగదారుల వారోత్స వాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, విధానాలు గురించి తెలుపుతూ, చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల ప్రాధాన్యతను వివరించారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఎస్.ఈశ్వర్ రావు వినియోగదారుల హక్కులపై పవర్ పాయింట్ ప్రదర్శన నిర్వహించి, వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, విధానాలు, వివిధ సెక్షన్ల పై మాట్లాడారు.ఈ కార్యక్రమానికి వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు సి.హెచ్. అచ్యుతరావు, వి.భాను ప్రసాదరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి.ఎస్. మాధవరావు, సుగుణ కుమారి, జె.షర్మిలా రాణి, డాక్టర్ శాంతి ప్రియ, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాసరావు, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐతం కళాశాలలో క్రిస్మస్ వేడుకలు



టెక్కలి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

టెక్కలి సమీపంలోని ఐతం కళాశాలలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, త్యాగం మరియు మానవ సేవా భావానికి ప్రతీక అని, విద్యార్థులు యేసుక్రీస్తు బోధనలను అనుసరించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. అంతేకాక పండుగలు సాంస్కృతిక విలువలను పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో ఐక్యతను బలపరుస్తాయని తెలిపారు. ఈ వేడుకలో డైరెక్టర్‌తో పాటు అసోసియేట్ డీన్ డా యుగంధర్, డా ప్రసన్నలక్ష్మి, శాఖ కోఆర్డినేటర్ సురేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రిస్మస్ క్యారల్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసి కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దకొజ్జిరియాలో ఆరోగ్య శిబిరం



కంచిలి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

కంచిలి మండలం పెద్దకొజ్జిరియా గ్రామంలో శ్రీకాకుళం జేమ్స్ రాగోలు వారు బుధవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది వరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొందల ఢిల్లీరావు, మాజీ సర్పంచ్ బొడ్డ రాంకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పెద్దలు బొడ్డ జానకిరామ్, బాలక శంకరరావు, బొడ్డ పృథ్వి, బొడ్డ వసంత్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## చిన్నకొజ్జిరియాలో ఉజ్వల గ్యాస్ పంపిణీ



కంచిలి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

కంచిలి మండలం చిన్న కొజ్జిరియా పంచాయతీలో బుధవారం జరిగిన ఉజ్వల గ్యాస్ పంపిణీలో గోనప కృష్ణమూర్తి, టిడిపి మండల అధ్యక్షులు మాదిన రామారావు, ముద్దపు రమణమూర్తి. ముద్దపు ధర్మారావు, యర్ర భీమరావు బెండి రమేష్, బొడ్డ రాంకుమార్, బొడ్డ హరిబాబు, టీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక సహాయం



కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

స్థానిక మేజరు పంచాయతీ హడ్కోకాలనీకి చెందిన దేవాది మహేశ్వరరావు పక్షవాతంలో బాధపడుతుండటంతో ఆయనకు వైద్య ఖర్చులు నిమిత్తం సంతబొమ్మాళి మండలం వల్లేవలసకు చెందిన మాబడి స్వచ్ఛందసేవా సంస్థ సభ్యులు రూ.8వేలు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామానికి చెందిన జీరు చిన్నారావుకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోవడంతో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మాబడి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి టిడిపి సీనియర్ నాయకులు నౌగాపు నాగరాజు, సేవా సంస్థ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, విష్ణు, వందన తదితరులు ఉన్నారు.


## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..



కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని తెలిపారు. సంతబొమ్మాళి మండలం కొత్తపల్లి గ్రామానికి భూసర్వే చేపట్టాలని వినతి పత్రం అందించారు. అలాగే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో అలసత్వం లేకుండా, బాధ్యతాయుతంగా పని చేయాలని స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## బాల బాలికల రక్షణకే శక్తి యాప్ : మహిళా ఏఎస్ఐ ఝాన్సీభాయ్



వీరఘట్టం, డిసెంబరు 24 ప్రభాతవార్త

బాల, బాలికల రక్షణకే శక్తి యాప్ అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని మహిళ ఏఎస్ఐ జి.ఝాన్సీ భాయ్ అన్నారు. బుధవారం శక్తి టీం ఆధ్వర్యంలో పాలకొండలోని సిరి స్కూల్‌ను, సీతంపేట మండలంలో జగ్గగూడ, మండల కేంద్రంలోనూ ఆయా పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్‌కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని ఆమె అన్నారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. బాలబాలికల రక్షణ కోసం 181, సైబర్ క్రైమ్ కొరకు 1930, మాదకద్రవ్యాలు 1972 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, ప్రకృతాంబ, కానిస్టేబుల్స్ గిరి, శోభారాణి, గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందెంలో సంజనకు తృతీయ స్థానం



వీరఘట్టం, డిసెంబరు 24 ప్రభాతవార్త

వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న పెద్దింటి సంజనకు నాలుగు కిలోమీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించింది. కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ క్రాస్ కంట్రీ అండర్ 18 ఇయర్స్ విభాగంలో విజయ పతాకం ఎగురవేసింది. సంజన ప్రస్తుతం బిటివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సిర్లాపు ఉమామహేశ్వరరావు వద్ద శిక్షణ తీసుకుంటుంది. ఇంతటి ఘన విజయం సాధించిన సంజనకు కళాశాల ప్రిన్సిపాల్ త్రినాథ్, అధ్యాపకులు, వీరఘట్టం గ్రామ పెద్దలతో పాటు క్రీడాభిమానులు పాలకొండ నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్నిపెంపొందించుకోవాలి


### -ముగింపు కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జి.చినబాబు



సీతంపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులు శాస్త్ర సాంకేతికపై విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా సీతంపేట గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన అన్వేష సైన్స్ ఫెస్ట్ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో అన్వేష సైన్స్ ఫెస్ట్ విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఉద్దేశించి ఏపీవో మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని 53 పాఠశాలల నుంచి 290 ప్రాజెక్టులు రావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అదే విధంగా ఇటువంటి సైన్స్ ఫెస్ట్ నిర్వహించడం వలన విద్యార్థుల్లో సాంకేతిక అంశాలపై జ్ఞానం పెరుగుతుందని ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల మధ్య స్నేహ బంధంతో పాటు విజ్ఞానం విస్తరణ జరుగుతుందని అన్నారు. సైన్స్ ఫెస్ట్ కార్యక్రమాలను ఐటీడీఏలో ప్రతి ఏటా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. 7 అంశాల్లో నిర్వహించిన సైన్స్ ఫెస్ట్ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అదే విధంగా క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. టీచర్స్ విభాగాల్లో నిర్వహించిన ప్రాజెక్టులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఐటిడిఏ డీడీ అన్నదొర, డిప్యూటీ డిఈవో గున్ను రామ్మోహనరావు, ఏటిడబ్ల్యువోలు మందస. మెలియాపుట్టి ఏటిడబ్ల్యువో మల్లికార్జునరావు, సూర్యం, ప్రధానోపాధ్యాయులు, కోటి బాబు టి.చంద్రరావు. నల్లయ్య. రాములమ్మ. చిరంజీవిలు మూటక రవి. ఆర్ సి రెడ్డి. పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం



ఆమదాలవలస, డిసెంబర్ 24 (ప్రభాతవార్త)

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని బ్రదర్ బి.ఎస్ రావు అన్నారు. బుధవారం గాజుల కొల్లివలసలో ఉన్న ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో రాడా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ రావు మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒకటేనని, ఇతరులకు సహాయం కావడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. యేసు సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం వంటి క్రిస్మస్ సందేశాలను అందరికీ చేరవేసేలా పనిచేయాలని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో క్రైస్తవ సంఘం పాత్ర విశేషమని, అందరి మద్దతుతో ప్రాంత అభివృద్ధి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. క్రిస్మస్ వేడుకల కేక్‌ను కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లోపింటి నారాయణరావు, లోపింటి తేజేశ్వరరావు, నవీరి గణేష్, రామారావు, చిరు, ఉదయ్ కుమార్, ప్రసాద్, శ్రీను, రాధావిశ్వాసులు, సంఘ పెద్దలు, పాస్టర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో వార్షిక నివేదికలు అందించండి : ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆమదాలవలస, డిసెంబర్ 24 (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులతో వార్షిక నివేదికలు మరియు జనరల్ ఆక్టివిటీస్‌పై ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా కార్పొరేషన్ల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు. పారదర్శకత, బాధ్యతాయుత పాలనతో పాటు నిర్ణీత లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే రవికుమార్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత కార్పొరేషన్ల ఉన్నతాధికారులు పాల్గొని తమ శాఖల వార్షిక నివేదికలను సమర్పించి, భవిష్యత్తు కార్యాచరణపై వివరణ ఇచ్చారు.

## రవీంద్రభారతిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



పాతపట్నం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం ముందస్తు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంతా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అందులో క్రిస్మస్ హట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు చిన్నారులు శాంతాక్లాస్, పరి ఇలా వివిధ రకాల వేషధారణలో అత్యంత ముచ్చటగా కనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల డీన్ పద్మజ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం వలన మత సామరస్యాన్ని చాటి చెబుతున్నట్లుంటుందని తెలియజేస్తూ విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ప్రభాకర్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ఉంటూ మానవులంతా సమానమేనని, కనుక అందరిని గౌరవించాలని తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి

### విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం నింపిన బ్రహ్మశ్రీ చాగంటి దివ్య వచనాలు

### -విద్యా ముఖాముఖికి హాజరైన వేలాది మంది విద్యార్థులు



రణస్థలం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ప్రతీ విద్యార్థి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని బ్రహ్మశ్రీ ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ విద్యా నైతిక విలువల సలహాదారులు చాగంటి కోటేశ్వరరావు సూచించారు. మండలంలోని బంటుపల్లి పంచాయతీ పరిధిలో గల నడుకుదిటిపాలెం గ్రామంలో బుధవారం ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవరణలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో చాగంటితో విద్యా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో కష్టపడే తత్వం, జీవన విలువలు, నైతికత, సంస్కారం, ధర్మబద్ధమైన ఆలోచనలతో కూడిన విద్యయే విద్యార్థి జీవితానికి నిజమైన పునాది లాంటిదని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలనే ఉన్నత సంకల్పంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు, ప్రజలు తరలివచ్చారు. దైవయజ్ఞంగా సాగిన ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఇటువంటి మహోత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ, స్కూల్ డైరెక్టర్ ఎన్.తేజ, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి : టెక్కలి సిఐ శ్రీనివాసరావు

### నౌపడలో డ్రగ్స్ వ్యతిరేకంగా ర్యాలీ



సంతబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని టెక్కలి సీఐ శ్రీనివాసరావు అన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో బుధవారం నౌపడ పోలీస్ స్టేషన్ పరిధిలో అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జీవితం చాలా విలువైనది, డ్రగ్స్ బారిన పడకండి అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, పోలీస్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సైకిల్ యాత్రలో భాగంగా నౌపడ పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ కూడలి వరకు భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అవగాహన కల్పించేందుకు టెక్కలి సిఐ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిని మాత్రమే కాదు, కుటుంబాన్ని సమాజాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో యువత, విద్యార్థులు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూ, ప్రజలు ఎక్కడైనా డ్రగ్స్ అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని కోరారు. తహసిల్దార్ హేమసుందరరావు, నౌపడ సంతబొమ్మాళి ఎస్సైలు నారాయణ స్వామి, సింహాచలం, నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, కూటమి నాయకులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


## కొరసవాడ ఆంధ్రాబాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



పాతపట్నం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

కొరసవాడ ఆంధ్రాబాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో పాతపట్నం సబ్ జైలులో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించి సూపరిండెంట్ సన్యాసిరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. పాస్టర్ ఫిలిప్ యేసు క్రీస్తు జనన ప్రాముఖ్యాన్ని అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, లారెన్స్, మీనా కుమారి, రాజారావు, లక్ష్మణరావు, ధనుంజయ, సాగర్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, కేక్‌లను పంపిణీ చేసి, సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్, రవి, సిమ్మన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు తప్పనిసరి



పాతపట్నం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో మండల వ్యవసాయ అధికారి కె.సింహాచలం మరియు అనుబంధ అధికారులు పాల్గొని పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు రబీలో వేసిన పంటలను పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. తదుపరి పెసర, మినుము, మొక్కజొన్న పొలాలను క్షేత్ర పరిశీలన జరిపి సస్యరక్షణ చర్యలు సూచించారు. మొక్కజొన్న వేసిన రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శాస్త్రీయ సిఫార్సు మేరకు ఎరువులు అందిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎఎ చాందిని, రైతులు అప్పలనాయుడు, లక్ష్మినారాయణ, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## కేరీర్ ఎగ్జిబిషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



రణస్థలం, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

మండలంలోని కొండములగాం మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థులు సుఫియా షాహీన్, జి. మోహిని, వి.దుర్గాప్రసాద్‌లు ప్రధమ స్థానంలో నిలిచారు. వీరిని రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల ఎంపికపట్ల ప్రిన్సిపాల్ పొట్నూరు. శ్రీధర్ ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానం రావాలని ఆశీర్వదించారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు అభినందించారు.


## ఎంఈఓలను మర్యాదపూర్వకంగా కలిసిన యుటిఎఫ్ శాఖ కార్యవర్గ సభ్యులు



కంచిలి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశంలో నూతనంగా ఎన్నుకోబడిన కంచిలి మండల కార్యవర్గం మండల విద్యాశాఖ అధికారులు ఎస్. శివరాం ప్రసాద్, కె చిట్టిబాబులను గౌరవ ప్రదంగా బుధవారం కలవడం జరిగింది. కంచిలి మండల యుటిఎఫ్ శాఖ నూతన అధ్యక్షుడు మురళి నాయకో మరియు ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మణరావు ప్రస్తుత మండల పరిధిలో ఉన్న పలు రకాలైన సమస్యలలో భాగంగా మెగా డిఎస్సీ 2025లో జాయిన్ అయిన ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ ప్రారంభించుట మరియు విద్యార్థుల నమోదు పెరిగిన పాఠశాలల్లో అదనపు ఉపాధ్యాయుల కేటాయింపు కొరకు ప్రాతినిధ్యం వహించడం జరిగింది. పై సమస్యలపై మండల విద్యాశాఖ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు, జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ నల్లాన రవి, గౌరవ అధ్యక్షులు త్రినాధ సాహూ, సహాధ్యక్షులు హేమ సుందర్, కోశాధికారి కృష్ణ కుమార్, జిల్లా కౌన్సిలర్లు పురుషోత్తమ రెడ్డి, చంద్రమౌళి, మండల కార్యవర్గ సభ్యులు బుల్లు బెహరా మరియు సీనియర్ కామ్రేడ్స్ ఎస్.వెంకటరావు, జె.భగవతిరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ వేషధారణలో ఆకట్టుకున్నారు. కోఆర్డినేటర్ చాట్ల మహేశ్వరిరెడ్డి యేసుక్రీస్తు జీవితచరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో లీలాలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రవీంద్రభారతి స్కూల్‌లో ప్రిన్సిపాల్ జీకే నాయుడు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు విచిత్ర వేషధారణలో ఆకట్టుకున్నారు. కవిటి బెహరా వీధిలో సంతోష్ బెహరా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ బిమ్మో బెహరా తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ అద్వర్యంలో ఘనంగా క్రిస్మస్ కానుకల పంపిణీ



కొత్తూరు, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) :

క్రిస్మస్ పండుగ సందేశమైన ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం ప్రజల్లో వ్యాప్తి చేయడమే లక్ష్యంగా శ్రీకాకుళం జిల్లా సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, కొరికాన భవాని ఆధ్వర్యంలో కొత్తూరు మండల జనసేన పార్టీ నాయకులు ఘనమైన క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గానికి చెందిన 100 చర్చిల పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు అందజేయడం ద్వారా సర్వమత సమభావాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమం కొత్తూరు బోర శ్రీరాములు కళ్యాణ మండపంలో విశేషంగా జరిగింది. కొత్తూరు మండలంలోని అన్ని చర్చిల పాస్టర్లు పాల్గొని కానుకలు స్వీకరించారు.పాస్టర్లు ఈ ఆత్మీయ కానుకలపై ఆనందం వ్యక్తం చేస్తూ జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల జనసేన అధ్యక్షుడు దొంపాక జయరాజు, అధపక అశోక్, ఈసాఇ వెంకటేష్, తలచంద్రి శివ, లోతుగెడ్డ తిరుపతి, బోర శ్రీరాములు, గొర్రెల చంటి, మీసాల రాజు, దారపు వినయ్, తల చంద్ర బాలు, రవి, విజయ్, రాజు, తిరునగరి తిరుమల, సునీల్ కుమార్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఓంద్రుజోలలో బామిడి సుశీల మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కొత్తూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

మండలంలోని ఓంద్రుజోల గ్రామనికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, ఎం.పి.హెచ్ డెవలపర్స్ అధినేత బామిడి రాజు మాతృమూర్తి క్రీ.శే. బామిడి సుశీల జ్ఞాపకార్థం ఓంద్రుజోల గ్రామంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ భారీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించింది. సుమారు 90 జట్లు ఈ పోటీల్లో తమ పేర్లను నమోదు చేసుకున్నాయి. ఈ మెగా టోర్నమెంట్‌కి మొదటి బహుమతిగా రూ.30 వేలు, రెండో బహుమతి రూ.20 వేలు,మూడవ బహుమతి రూ.10 వేలు చొప్పున ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం బామిడి రాజు ఆదేశాల మేరకు, గ్రామ పెద్దలు మరియు మాజీ ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణమూర్తి చేతుల మీదుగా పోటీలకు సంబంధించిన జట్ల డ్రా తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ ఈ నెల 25వ తేదీ నుండి ప్రారంభం కానుంది. క్రీడాకారులు క్రమశిక్షణతో మెలిగి, ఎటువంటి విభేదాలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని నిమ్మగడ్డ కృష్ణమూర్తి కోరారు. ఆటగాళ్లందరూ సమన్వయంతో ఆడి మన గ్రామానికి, అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు బామిడి రాజుకి మంచి పేరు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ టోర్నమెంట్ గ్రామంలో క్రీడా ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, యువతలో ఐక్యతను పెంపొందిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు

## డిజిపురంలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం



సంతబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల వినియోగదారుల క్లబ్‌లను ఏర్పరిచారు. పాఠశాలలో 315 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో వినియోగదారుల ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో వినియోగదారుల హక్కులపై ప్రజలలో అవగాహన కలిగంచడానికి 'మేలుకో మేలుకో వినియోగదారుడా మేలుకో', 'అరికడదాం అరికడదాం ఆన్లైన్ మోసాలను అరికడదాం' 'వినియోగదారుడా మేలుకో నీ హక్కులను తెలుసుకో' అనే నినాదాలు చేస్తూ దండుగోపాలపురము వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశమునుద్దేశించి ప్రధానోపాధ్యాయులు పి.గంగన్న, గైడ్ టీచర్ టి.భాస్కరరావు మాట్లాడుతూ మనమంతా వినియోగదారులమని అందుకుగాను మనం ఒక వినియోగదారుడుగా మన బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాలని విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులలోను, ప్రజలలోను చైతన్యం కలిగించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం, విధ్యార్థుల వినియోగదారుల క్లబ్ ప్రతీ పాఠశాలలోనూ ఏర్పాటు చేశారని, మోసపూరిత ప్రకటనలు, ఆన్లైన్ మోసాలు, కల్తీ సరుకుల గూర్చి వివరిస్తూ ఓటిపిల పట్ల అప్రమత్తతతో ఉండాలని తెలిపారు. మోసపోయిన వినియోగదారులు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్) మొబైల్ యాప్‌లో కూడా బాధితులు ఫిర్యాదు చేయవచ్చని, ఫోన్ ద్వారా 1915, 1800114000 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సమస్య చెబితే వారు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, బి.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధర్, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల వారోత్సవ పోటీలో మోడల్ స్కూల్ విద్యార్థుల హవా



రణస్థలం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

జిల్లాలో వినియోదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా జరిగిన పలు పోటీల్లో స్థానిక రణస్థలం మండలంలోని కొండములగాం మోడల్ స్కూల్ విద్యార్థులు వక్తృత్వ పోటీ విభాగంలో 9వ తరగతి విద్యార్థిని ఎం.హిమజారెడ్డి తృతీయ స్థానం కైవసం చేసుకుంది. అలాగే గణిత దినోత్సవం సందర్భంగా గణితం ఫోరం వారు నిర్వహించిన జిల్లా టాలెంట్ టెస్టులో 8వ తరగతి విభాగంలో టి.చైతన్య తృతీయ స్థానం, కే.కుమార్ రాజా 7వ స్థానంలో 9వ తరగతి విభాగంలో జి.తేజస్విని 8వ స్థానం విజేతగా నిలిచింది. అంతేకాకుండా జిల్లా స్థాయిలో కెరేర్ ఎగ్జిబిషన్ ఇంటర్ విద్యార్థులైన సుఫియా సాహిన్, దుర్గాప్రసాద్, జి.మోహినిలు జిల్లా ప్రథమంగా నిలిచి రాష్ట్ర స్థాయి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ పొట్నూరు. శ్రీధర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తోంది



కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:

పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల పార్టీ అధిష్టానం పార్వతీపురం మన్యం జిల్లా, అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలిగా మోజూరు తేజోవతిని నియమించిన నేపథ్యంలో, బుధవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆమె మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలందరిదని తెలిపారు. ఈ దిశగా అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

### క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు

క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా క్రైస్తవ సోదరసోదరీమణులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, త్యాగం, క్షమ వంటి విలువలు సమాజానికి శాశ్వత మార్గదర్శకాలని పేర్కొన్నారు. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన క్రీస్తు జీవితం, ప్రతి ఒక్కరిలో సేవాభావాన్ని, సహనం మరియు శాంతిని పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. క్రిస్మస్ పండుగ ప్రపంచానికి శాంతి, సౌహార్దం, సోదరభావం అనే సందేశాన్ని అందిస్తుందని, ఈ పవిత్ర సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. మతభేదాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా జీవిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రిస్మస్ పండుగ రాష్ట్రానికి సుఖశాంతులు, సమృద్ధి తీసుకు రావాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

# మహిళా సాధికారతకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే



## బాల్కొండలో ఇంటిగ్రేటెడ్ కళాశాల మంజూరుకు కృషి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మహిళలకు చదువుతోపాటు సాధికారత ఉంటేనే సమాజ అభ్యున్నతి జరుగుతోందని సావిత్రిబాయి పూలే జీవితాంతం కృషి చేసిన వ్యక్తి అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాదులో బుధవారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణకు టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌తోపాటు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, పలువురు బిసి సంఘాల నేతలుహాజరైనారు. బొమ్మ మహేష్‌కుమార్ మాట్లాడుతూ కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ, మహిళల విద్య హక్కు కోసం ఆమె చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. మహిళల హక్కుల సాధన కోసం సావిత్రిబాయి పూలే ఎనలేని పోరాటం చేశారని కొనియాడారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణించడానికి సావిత్రిబాయి పూలే వేసిన బలమైన పునాదే కారణమని తెలిపారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల సిద్ధాంతంతో ప్రజాపాలన కొనసాగుతోందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని, గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. ఫోర్త్ సిటీ ప్రణాళికతో హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడే స్థాయికి ఎదుగుతుందని తెలిపారు. పదేళ్ల విధ్వంస పాలన నుంచి రాష్ట్రం ఇప్పుడు వికాసం వైపు పయనిస్తోందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్ కళాశాలలు, టెంపుల్ కారిడార్ రోడ్ వంటి అభివృద్ధి పనులతో జిల్లా పరిశ్రమలపరంగా, వ్యవసాయపరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. త్వరలో నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ కళాశాల మంజూరు కోసం కృషి చేయనున్నట్లు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని అన్నారు... పంచాయతీ 2025 ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో 90 శాతం పైగా స్థానాల్లో విజయం సాధించామని గుర్తుచేశారు. కులాలుగా సంఘటిత మవుతూనే బిసిలుగా ఏకం కావాలి బిసిలు చైతన్యమైతేనే ఏదైనా సాధించగలం అని నిరూపించాలని పిలుపు నిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి కట్టుబడి ఉందని 42 శాతం బిసి రిజర్వేషన్లను సాధించి తీరుతామని తెలిపారు. బిసి రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి బిజెపి అడ్డుకుంటుందనీ,వెనకబడిన తరగతుల ప్రధాని ఉన్న బిసి బిల్లుకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు పార్టీ పరంగా బిసిలకు నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

**మహిళాసాధికారత కాంగ్రెస్ లక్ష్యం**

**పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్**

తెలంగాణలో మహిళా సాధికారత ప్రధానలక్ష్యంగా పాలన సాగుతోందని నవవధువు అత్తారింటికి పోయినప్పుడు ఎంతోకొంత బాసటగా నవవధువుకు బాసటగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్‌తో పెద్దఅన్నగా ముఖ్యమంత్రి సహాయంఅందిస్తున్నారని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం నిజామాబాద్‌లో కళ్యాణ లక్ష్మీ ్మ, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, స్థానిక ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, నుడా చైర్మెన్ కేశ వేణు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**క్రిస్మస్ శుభాకాంక్షలు**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి క్రైస్తవ సోదర సోదరీమణులకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, త్యాగం, మానవతా విలువలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ ద్వారా సోదరభావం, సామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందం, ఆరోగ్యం, శాంతితో జీవించాలని కోరుకున్నారు.



# గ్రామీణులకు సైతం సత్వర వైద్యానికి చర్యలు

### మచ్చుపేటలో 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**ముత్తారం, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సత్వర వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో 108 అంబులెన్స్‌ను బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో కూడిన అంబులెన్స్‌లు, శిక్షణ పొందిన సిబ్బందితో 108 సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత అత్యవసర సేవలు అందించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగంలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర వేణు, ఆర్డీఓ సురేష్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, 2డెరెక్టర్లు బుచ్చం రావు, సర్పంచ్ సిలివేరు జ్యోతి లక్ష ్మణ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, నాయకులు గోవిందుల ఆనంద్, దుండె రాజేందర్, దుండె రాజయ్య, దుండె మహేష్ తదితరులున్నారు.



బండారు దత్తాత్రేయను సన్మానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

# ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

### అవినీతి, అక్రమాలకు తావులేకుండా మోడీ పాలన

### హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**గజ్వేల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** దేశంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రధాని నరేంద్రమోడి పాలన కొనసాగిస్తున్నారని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ పరిధిలోని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఫాంహౌజ్‌లో కురుమ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కురుమ ఉద్యమానికి సేవలు అందించిన కురుమ సంఘ నేతలకు, నూతనంగా గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో జాతీయ నినాదం తెలంగాణ రాష్ట్రంలో మూలమూలనా పాకిందన్నారు. పార్లమెంట్‌లో కొత్త చట్టం తీసుకువచ్చి ఉపాధిహామీ పథకానికి పేరుమార్చి రామ్‌జీరాం అనే పేరుతో 105 రోజుల పాటు పని దినాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి కేంద్రం నిధులు ఇస్తుందని, గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటుచేసి కేంద్రం అందిస్తున్న నిధులను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఉపాధిహామీ పథకం అంటే మట్టి ఎత్తడం, మట్టి తీయడం కాదు, సంపదను కూడా క్రియేట్ చేస్తుందన్నారు. రైతు వేరు, రైతు కూలీ వేరు కాదని, ఒకే కుటుంబానికి చెందిన వారు అన్నారు. 2047లో ప్రపంచంలోనే భారతదేశం అగ్ర దేశంగా చెందాలంటే దేశంలో ఉన్న అన్ని గ్రామాలు అభివృద్ధి జరిగితేనే వికసిత్ భారత్ వస్తుందని తెలిపారు. గతంలో సిద్దిపేట జిల్లాలో బిజెపి పార్టీ మనుగడ కష్టంగా ఉండేదని, ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో బిజెపి పార్టీ బలపర్చిన 55 మంది సర్పంచ్ అభ్యర్థులు గెలువడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సింది డబ్బు ప్రధానం కాదని, మానవ సత్సంబంధాలే ప్రధానమని గుర్తుచేశారు. పేద వారిని నావాళ్లు అనే భావనతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం బిజెపి పార్టీ బలపర్చి గెలిచిన సర్పంచ్‌లు దివ్య రాజ్‌కుమార్, శ్యామల, మల్లేశంలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్‌రావు, యెల్లు రాంరెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు బింగి స్వామి, బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల దేవదాస్, పద్మశాలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు గాడిపల్లి అనూఫ్, బిజెపి నాయకులు బారు అరవింద్, వెంకట్‌రెడ్డి, కుడిక్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.




ధర్నాలో ప్రసంగిస్తున్న జెఎసి ఛైర్మన్ కె.లక్ష్మయ్య

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### జెఎసి నేతల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పదవీ విరమణ ప్రయోజనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షాకార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి డి.సుధాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి టి.సుభాకర్‌రావు, ఆర్థిక కార్యదర్శి బి.ఎస్.వి.వి.కృష్ణప్రసాద్, ఇతర నాయకులు ఏ.రాజేంద్రబాబు, ఎస్.నర్సరాజు, ఎం.వి.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీని వడ్డీతో సహా చెల్లించాలని, ఈ కుబేర్‌లో ఉన్న పెన్షన్ బకాయిలను వడ్డీతో సహ ప్రత్యేకంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గత 20 నెలలుగా పదవీవిరమణ ప్రయోజనాలు చెల్లించకపోవటంతో పెన్షనర్స్ ఈఎంఐలు కట్టలేక, పిల్లల పెళ్లిళ్లు, చదువులు ఆగిపోయి, మనోవేదనతో కొందరు వ్యాధుల బారిన పడుతూఉంటే మరికొందరు అవమాన భారంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఈహెచ్ఎస్ (నగదు రహిత చికిత్స) పద్ధతి అమలుచేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలుచేయకపోవటంతో, అనేక మంది ఆసుపత్రుల బిల్లులు కట్టలేక, ఆసుపత్రుల బిల్లులు చూసి, గుండెపోటుతో మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలు పెరగముందే 2024 ఏప్రిల్ నుంచి నేటి వరకు రిటైరైన పెన్షనర్లందరికీ వెంటనే వారికి రావల్సిన బెనిఫిట్స్ జి.పి.ఎఫ్, జి.ఎల్.ఐ., లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కమ్యుటేషన్ అండ్ గ్రాడ్యూటీ తదితర బకాయిలు చెల్లించి, పెన్షనర్లను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన జేఏసీ నేతలు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాళేశ్వరం మరమ్మతుకు ఆర్వీ అసోసియేట్ ఖరారు!

### గోదావరి ప్రవాహం తగ్గడంతో బ్యారేజీల మరమ్మతులకు పెంచిన వేగం

**హైదరాబాద్, డిసెంబరు 24,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎగువ నుంచి ప్రవాహం తగ్గుతుండటంతో నీటిపారుదలశాఖ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు అవసరమైన పునరావాస డిజైన్లు అందించేందుకు మరమ్మత్తుల పనులను ఆర్వీ అసోసియేట్స్ కు అప్పగిస్తున్నట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఏర్పడిన పగుళ్లు, ఇతర లోపాల మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. మరమ్మతులకోసం మూడుబ్యారేజిలకుగాను డిపిఆర్‌లను ప్రత్యేకంగా ఎన్‌డిఎస్‌ఏ సూచనలకు అనుగుణంగా తెలంగాణ లను సిద్ధం చేయిస్తోంది. కాళేశ్వరం బ్యారేజీలకు శుక్రవారం నుంచి పరీక్షలు నిర్వహించడానికి నీటిపారుదల శాఖ సాంకేతిక నిపుణుల బృందంతో కసరత్తును చేయబోతున్నది. గోదావరిలో నీటి ప్రవాహం తగ్గ డంతో డిసెంబరు జనవరి ఫిబ్రవరినెలలో బ్యారేజి పునరుద్ధరణకు పరీక్షలు పూర్తి చేయాలని భావి స్తున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు అవసరమైన పునరావాస డిజైన్లు అందించే సంస్థ ఎంపికపై స్పష్టత రావడంతో టెక్నికల్, ప్రైస్ బిడ్లకు సంబంధించిన సమాచారాన్ని ఆయా సంస్థలు సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్(సీడీవో)కు అందజేసినట్లు తెలిసింది. డిజైన్ల సంస్థ ఎంపిక ఒక కొలిక్కి వచ్చిన నేపథ్యంలో ఆ సంస్థకు సంస్థకు అవసరమైన పరీక్షల ఫలితాలను అందజేసేందుకు వీలుగా నీటిపారు దలశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పుణెకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిపుణుల బృందం బ్యారేజీల ఎగువ, దిగువ పరీక్షలు చేస్తోంది. మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ 19, 20, 21 పియర్స్‌తో పాటు సమీపంలో ఉండే పియర్స్, బ్లాకుల సమీపంలో వరదల కారణంగా టెస్టులు చేయడం కొంత ఇబ్బందిగా మారింది. పెద్దఎత్తున పోగుపడిన ఇసుక పై వెళ్ళే తేలిక వాహనాలను వినియోగించి బోర్ రంధ్రాలు తవ్వడం, ఇసుకలో దిగబడే చోట తాత్కాలిక మట్టి రోడ్డునుఏర్పాటు చేసి పరీక్షలు చేయబోతున్నారు. మహారాష్ట్ర వైపు మేడిగడ్డ బ్యారేజీకి పునరావాస డిజైన్లు సిద్ధం చేయబోతున్నట్లు తెలిసింది. మరోవైపు తుమ్మిడిహట్టి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక ను కూడా రూపొద్దింస్తుండగా.. వచ్చే 3 నెలల్లో రిపోర్ట్ అందించాలని సదరు సంస్థ గడువు విధించింది. రిపోర్ట్ ప్రబుభుత్వానికి అందగానే ఆయా పనులకు టెండర్లు పిలిచే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

# పబ్లిసిటీ కోసం ఫ్లాప్ యాక్టర్ శివాజీ వ్యాఖ్యలు

### తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త :** టాలీవుడ్ నటుడు శివాజీ ఫ్లాప్ యాక్టర్ అని పబ్లిసిటీ కోసమే ఇలాంవి చేస్తున్నాడని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలిసునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ తల్లి కన్నదో ఆ తల్లిని ఇనుపసామాన్ల డబ్బాతో శివాజీ పోల్చడం పాలు తాగి రొమ్ముగుద్దే రకంగా ఉందని కాంగ్రెస్ మహిళా నేత సునితా రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శివాజీ ఆర్‌ఎస్ఎస్ సిద్ధాంతాలు కలిగిన బీజేపీతో ఉన్నాడన్నారుమొన్న నితీష్ కుమార్ కూడా ఓ మహిళ హిజాబ్ గుంజారన్నారు. ఆయన గురించి మాట్లాడడం కూడా అనవసం అని అసహనం వ్యక్తం చేశారు. మహిళల బట్టల గురించి మాట్లాడే హక్కు శివాజీకి ఎక్కడిది అనే ప్రశ్నించారు.

ఇద్దరు కొడుకులే ఉన్నారని ఒక కూతురు ఉంటే శివాజీకి మహిళల విలువ తెలిసేదన్నారు. మహిళా కమిషన్ ఇప్పటికే సుమోటాగా కేసును స్వీకరించిందని చర్యలు కూడా తప్పవన్నారు. ఎలాంటి స్టేజిపై శివాజీ మాట్లాడాడో అలాంటి వేదికపైనే మహిళలందరికీ క్షమాపణ చెప్పించాలని అన్నారు. నువ్వో ఫ్లాప్‌యాక్టర్ చెప్పుదెబ్బలు తింటావ్ అంటూ శివాజీకి ఘాటుగా సునీత హెచ్చరికలు జారీచేశారు

# సమస్యల సుడిగుండంలోకి ప్రజలు

### కాంగ్రెస్ వచ్చింది, సమస్యలు తీసుకొచ్చింది

### సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల కోసం పాదయాత్ర

### జహీరాబాద్‌లో మాజీమంత్రి హరీశ్‌రావు




సర్పంచ్‌ల సన్మాన సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** గత శాసన సభ ఎన్నికల్లో అడ్డగోలుగా హామీలు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో అమలయిన సంక్షేమ పథకాలను బంద్ చేసి ప్రజలను సమస్యల సుడిగుండంలో నెట్టేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గమైన జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిఎం రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీని అడ్రస్ లేకుండా చేస్తానని బీరాలు కలికి చివరకు ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ 4వేల పంచాయితీలను కైవశం చేసుకుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో అమలైన రైతు బంధు, దళిత బంధు, బిసి బంధు, మమిళలకు పెన్షన్లు, బతుకమ్మ చీరల పంపిని తదితర పథకాలన్నింటిని బంద్ చేసి ప్రజలు ఇబ్బందులకు గరయ్యేలా చేశారని మండిపడ్డారు. జహీరాబాద్ నియోజకవర్గంలో విద్యుత్ కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.మిషన్ కాకతీయ ద్వార పూడిక తీసిన ప్రాజెక్టుకు మరమ్మతులు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును నిర్లక్ష్యం వహిస్తుండటంతో నీరంతా కిందకు వృధాగా పోతోందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి మాజీ సిఎం కేసిఆర్ 50 కోట్లను మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి 50 కోట్లను వాపస్ తీసుకుందని విమర్శించారు. జహీరా బాద్‌లో బిఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యను అందుకున్న 19 మంది విద్యార్థులు డాక్టర్ సీట్లను సాధించారని ఆనందం వ్యక్తం చేశారు.

**సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల కొరకు పాదయాత్ర**

బిఆర్ఎస్ హయాంలో జహీరాబాద్, నారాయణ ఖేడ్ ప్రాంతాలకు సాగు నీటి కొరకు మంజూరు చేసిన సంగమేశ్వర, బసవేశ్వరర ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని, ప్రాజెక్టుల సాధనకు త్వరలోనే జహీరాబాద్ నుంచి నారాయణఖేడ్ వరకుఉ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. రానున్న మున్సిపల్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అధిక సీట్లను సాధించుకోనుందని జ్యోషం చెప్పారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో కేసిఆర్ ముఖ్యమంత్రి కావడ తధ్యమన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎం శివకుమార్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, మున్నూర్ రవీందర్, సంజీవరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు ఎంఐ తంజీత్, నామ రవికిరణ్, బండి మోహన్, సరస్వతిరెడ్డి, మంజుల, నియోజవర్గం లోని ఆయా గ్రామ పంచాయిల నుంచి బిఆర్ఎస్ మద్దతుతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తమ కథానిక, సాహిత్య, నవలకు కొలకలూరి సాహిత్య పురస్కారాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 24. ప్రభాతవార్త:** ఉత్తమ కథానిక, ఉత్తమ సాహిత్య ఉత్తమ నవలకు కొలకలూరి సాహిత్య పురస్కారాలను ప్రధానం చేయబోతున్నట్లు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమ కిరణ్ ప్రకటించారు. ఈ పురస్కారాలు గత పద్దెనిమిది సంవత్సరాలుగా వివిధ ప్రక్రియలకు ప్రధానం చేస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా మూడు ప్రక్రియ గంథాలకు మూడు పురస్కారాలను అందచేస్తామని, రూ.20 వేల చొప్పున కొలకలూరి భగీరథీ కథానిక పురస్కారం, కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారం, కొలకలూరి రామయ్య విమర్శన పురస్కారం అందిస్తామన్నారు. ఆయా ప్రక్రియల్లో ప్రచురితమైన గ్రంథాలు నాలుగేసి ప్రతులు పంపాలి. ముగ్గురు సాహితి స్రష్టలు, వేత్త, న్యాయమూర్తుల సంఘాలు మూడు వీటిని పరిశీలించి, పురస్కార గ్రంథాలను నిర్ణయిస్తాయి. ఈ గ్రంథాలు 2024 జనవరి 1 తరువాత ముద్రితమై ఉండాలని, రచయితలు, రచయిత్రులైనా తమ గ్రంథాలు 2026 జనవరి 15 లోగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి తెలుగు శాకాధ్యక్షులు, పరీక్షల విభాగం డీన్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం , తిరుపతి .517502 ఆంధ్ర ప్రదేశ్ కు పంపాలని కోరారు. కథానిక, నవల, విమర్శన ప్రక్రియలలో ఒక్కో రచయిత, రచయిత్రులు ఒక్క కథానిక సంకలనం, వ్రాసిన నవల, విమర్శన సంకలనం పంపాలని, 2026 ఫిబ్రవరి 26 న నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఎంపిక చేసిన రచయితలు, రచయిత్రులకు పురస్కారాలు అందజేస్తారు. ఇతర వివరాలకు 99635 64664 సంప్రదించవచ్చు.

# యూరియాకు యాప్ కష్టాలు

### స్మార్ట్‌ఫోన్ల కోసం అప్పులు.. సాంకేతిక పరిజ్ఞానం లేక ఇబ్బందులు

### గ్రామీణ ప్రాంతాల్లో వేధిస్తున్న నెట్‌వర్క్ సమస్య

### యూరియా లబ్యం కాక రైతుల ఆందోళన

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** యూరియా పంపిణీలో అతివినియోగానికి అడ్డుకట్ట వేయడంతో పాటు, పారదర్శకత, సౌలభ్యం కోసం రాష్ట్ర సర్కార్ ప్రవేశపెట్టిన యూరియా యాప్ ఒక ప్రహసనంలా తయారైంది. దీంతో రబీ సీజను ఆరంభంలోనే రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. యూరియా కొరతను అధిగమించేందుకు తీసుకొచ్చిన కొత్త నిబంధనలు రైతులను అవస్థలపాలు చేస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత రబీ సీజనులో రాష్ట్రంలోని ఆదిలాబాద్, జనగామ, మహబూబ్‌నగర్, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో ప్రయోగాత్మకంగా వ్యవసాయ శాఖ అమలు చేస్తోంది. ఈ యాప్ ప్రారంభమైన రెండు రోజుల్లోనే 19 వేల 695 మంది రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

తద్వారా మొత్తం 60 వేల 510 యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. ఇందులో 217 మంది కౌలు రైతులు 678 బస్తాల యూరియాను బుక్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. ఈ యాప్ ద్వారా డీలర్ వారీగా యూరియా స్టాక్ వివరాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ఓటీపీ విధానంతో రైతులు తమకు నచ్చిన సమయంలో యూరి యాను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారు.

యూరియా నిల్వలను యాప్‌లో నమోదు చేయాలని డీలర్లను అధికారులు ఆదేశించారు. దీంతో వారు స్టాకు నమోదు చేసి పాత పద్ధతిలో విక్రయాలను నిలిపివేశారు. యూరియా కోసం వెళ్లిన రైతులకు కాళ్లరిగేలా తిరిగినా యాప్‌లో బుక్ చేసుకుంటేనే ఇస్తామని చెబుతుండటంతో అవాక్కవుతున్నారు. కొత్తగా తెచ్చిన యాప్‌లో బుకింగ్ చేసుకుని రావాలని స్పష్టం చేస్తున్నారు. దీంతో ఈ యాప్‌పై అవగాహన లేని అన్నదాతలు ఇళ్లకు తిరుగుముఖం పడుతున్నారు. ఈ యాప్ విధానంతో లాభం కంటే నష్టమే ఎక్కువగా ఎదుర్కోవాల్సి ఉంటుందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ తీసుకొచ్చిన యాప్ ఇక్కట్ల పాల్చేస్తోందని వాపోతున్నారు. నిరక్షరాశ్యులు, స్మాట్ ఫోన్ లేని వారు, అవగాహన లేని పలువురు రైతులు యూరియా యాప్ తెలియక యూరియా ఇవ్వక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

యూరియా కోసం అప్పులు చేసి కొందరు స్మార్ట్ ఫోన్ కొంటున్నా, దాన్ని వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం రెతులకు ఉండటం లేదు. కొందరి వద్ద స్మాట్ ఫోన్ ఉన్నా రీచార్జి సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ లేకపోవడం, ప్రతీ బస్తా నమోదుకు ఇతరుల మీద ఆధారపడటం వంటి సమస్యలను చవిచూస్తున్నారు.

అలాగే స్మాట్ ఫోన్ వినియోగం తెలియక యూరియా బుక్ చేయమని ఇతరుల చేతికిస్తే అందులోని మొత్తం సమాచారం ఇతరులకు తెలుస్తుండటంతో ఎక్కడ అక్రమాలు జరుగుతాయనేది సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. అంతేకాకుండా తరచూ వచ్చే సందేశాలకు ఎలా స్పందించాలో తెలియకపోవడం, ఓటీపీలు చెబితో డబ్బు పోతుందనే భయపడటం, ఫోన్ పే, గూగుల్ పే లాంటి వాటిని పిన్ నెంబరు ఇతరులకు ఎలా చెప్పగలమని అంటున్నారు. కాగా యాప్ ప్రారంభ దశలో ఎదురైన ప్రాథమిక సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించినట్టు అధికారులు తెలిపారు. యాప్ అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోందని వెల్లడించారు.

ఇక త్వరలో తెలంగాణ వ్యాప్తంగా యూరియా యాప్‌ను అమలు చేసేందుకు సన్నాహాలు జరుగుతు న్నాయని చెబుతున్నారు.

తెలంగాణలోని రబీ సీజన్ అవసరాల కోసం ఇప్పటికే 5 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధంగా ఉందని వ్యవసాయ వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు, వచ్చే జనవరి, ఫిబ్రవరి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు.

# గొత్తికోయ ఆదివాసీలకు తొలి సర్పంచ్

### ఎస్టీ సర్టిఫికెట్లపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తా:

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**చర్ల, డిసెంబరు 24, ప్రభాతవార్త:** అనాదికాలంగా బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటు అడవినే నమ్ముకొని జీవిస్తున్న గొత్తికోయ ఆదివాసీలు ఇప్పుడిప్పుడే ప్రజాజీవనంలో కలుస్తున్నారు అనడానికి నిదర్శనమే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు వారిలో చైతన్యాన్ని నింపాయి.గొత్తికోయ గిరిజనం ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చర్ల మండలంలో తిప్పాపురం పులిగుండాల బోదనెల్లి పంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థులు ముగ్గురు బరిలో నిలుచున్నాయి.అయితే రెండు పంచాయతీలలో స్వల్ప ఓట్లతో ఓటమిపాలైనా బోదనెల్లి పంచాయితీలో విజయం సాదించి రాష్ట్రంలో తొలి కొత్తికోయ ఆదివాసీ పంచాయతిని కైవశం చేసుకొని వార్తల్లో నిలిచారు. సర్పంచిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడి గెలిచి తమ సత్తా చాటటమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు నిచ్చి కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీ లంకరాజు కొటేరు శ్రీనివాసరెడ్డి బ్రహ్మానందరెడ్డి ఇర్పా వసంత్ రాంపండు ముమ్మనేని అరవింద్ పాపిన గంగాధర్ గుండేపూడి సతీష్ నేతృత్వంలో ఎంఎల్ఏ సమక్షంలో ఇటీవల ఆపార్టీలో చేరారు.కాగా భుదవారం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావుని తమ గ్రామానికి అహ్వానించి పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.తమ స్వగ్రామం అయిన బూరుగుపాడు నుండి ఆర్.కొత్తగూడెం సత్యనారాయణ గ్రామాలలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో అబ్బుర పరిచారు. ఎంఎల్ఏని అగ్రబాగాన నిలబెట్టి ర్యాలీతో ముందుకుసాగారు.

**ఆదివాసీ సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే వెంకట్రావు**

గొత్తికోయ ఆదివాసీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా అన్నారు.ఇటివల జరిగిన పంచాయతి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన వంజం సింగయ్యను ఆయన మొదట అభినందించారు.ఆదివాసీలు మరింత చైతన్యలు కావాలని వారి ప్రధాన సమస్య అయిన ఎస్టీ కులధృవీకరణ పత్రాల మంజూరు కోసం మంత్రి పొంగులేటి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెత్తానని అన్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ఆదివాసీ యువత మహిళలు పిల్లలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

vsp - 12_vsp - 12.qxd 12/24/2025 11:34 PM Page 1






## ఆదివాసి హక్కుల పోరాటమే ఫలితమే పెసాచట్టం

**- టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం దారేల పంచాయతీ డింబుగుడ గ్రామంలో పెసా దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి పోరాట ఫలితంగా పెసా చట్టం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 1993 సంవత్సరంలో బుర్య కమిటీని వేసిందని అయితే ఒకపక్క కమిటీ అధ్యయనం చేస్తుండగానే 1994లో పంచాయతీరాజ్ చట్టం వచ్చిందని 1995లో బుర్య కమిటీ నివేదిక కేంద్ర ప్రభుత్వం నికి ఇచ్చిందని 1996 డిసెంబర్ 24నా పిసాచట్టం ఏర్పడిందని 1992-73వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243 ప్రకారం పంచాయతీ పరిపాలన ఎలా ఉండాలన్నది దానిపై చర్చించారని 1996 తర్వాత పెసా యాక్ట్‌లో భారత 73 రాజ్యాంగం సవరణ ద్వారా ఆర్టికల్ 243 ద్వారా అనేక అంశాలు జనాభా పరిపాలన విధానం రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదన నిధులు ఎస్టి ఎస్సీ ఓబీసీ రిజర్వేషన్లు సెడ్యూల్ ఏరియాల్లో ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే విధంగా గ్రామ సభలకు అధికారాలు గ్రామ సభ ఆమోదం లేనిదే ఏమి చేయరాదని, ఉమ్మడి విశాఖ ఏజెన్సీ పాడేరు ప్రాంతంలో వేల మంది తో దిలీప్ సింగ్ భూర్య భారీ బహిరంగ సభ నాడు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు అలాగే భారత దేశ రాజధాని న్యూఢిల్లీ లో జాతీయ స్థాయి పిసా సదస్సు జరిగినప్పుడు పిసా ఎన్నికలు నిర్వహించారని ఈ సందర్భంగా టిడిపి నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ ఉపాధ్యక్షులు పాలసీ సిద్ధూ, కార్యదర్శి కింద్రాయి సాధురం, సెక్రటరీ భాస్కర్, టిడిపి పంచాయతీ అధ్యక్షులు చవిటియ గోపాల్, టిడిపి యువ నాయకులు కర్జా అచ్చిబాబు, రాము, తంగుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రపాలెం కేజీబీవీలో బాల్యవివాహ్ ముక్త్ భారత్

**కొయ్యూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త**

బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజేంద్రపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో బాలికలకు బాల్యవాహాలు, వాటి చట్టాలు, బాల్య వివాహం జరిగితే ఏర్పడే పర్యావసనాలు గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా నిర్మాణం చేయాలని బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. అలాగే బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వాటిని నిరోధించేలా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్, బిపిసి, మహిళా సంరక్షకులు, కెజిబివి సిబ్బంది,వెలుగు సిసిలు పాల్గొన్నారు.



## పాడేరు మెడికల్ కాలేజీ నియామకాలు పూర్తిగా పారదర్శకం

**- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా డి. హేమలతా దేవి..**

**పాడేరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**


ప్రభుత్వ వైద్య కళాశాల, పాడేరులో ఇటీవల చేపట్టిన ఉద్యోగ నియామకాలన్నీ అత్యంత పారదర్శకంగా జరిగాయని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా డి. హేమ లతా దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నియామక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావులేదని ఆమె పేర్కొన్నారు. ఈ నియామకాలు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్, అభ్యర్థుల మెరిట్ ప్రాతిపదికన మాత్రమే జరిగాయని వివరించారు. అర్హత గల అభ్యర్థులకు మాత్రమే అవకాశం కల్పించామని, ఇందులో ఎటువంటి బాహ్య సిఫార్సులు లేదా ఒత్తిళ్లను అనుమతించలేదని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో ఈ నియామకాలపై వస్తున్న వార్తలు కేవలం అవాస్తవాలని, అభ్యర్థులు, ప్రజలు ఎటువంటి వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని కోరారు. ఎవరికైనా ఈ ప్రక్రియపై ఫిర్యాదులు ఉంటే, వారు నేరుగా పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలకు వచ్చి సంబంధిత అధికారులను కలిసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. నియామక ప్రక్రియపై కావాలని అసత్య ప్రచారాలు చేస్తూ, సంస్థ పరువుకు భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ హెచ్చరించారు. అబద్ధపు వార్తలు వ్యాప్తి చేసే వారిపై పరువు నష్టం దావా వేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.



## కేజీహెచ్‌లో కిడ్నీ బాధితులను పరామర్శించిన చైర్మన్ దొన్నుదొర

**అరకు రూరల్, డిసెంబర్ 24: ప్రభాతవార్త**

విశాఖ కేజీహెచ్ లో కిడ్నీ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్న హుకుంపేట మండలం గన్నేరుపుట్టు మాజీ సర్పంచ్ కొండబాబు, అలాగే లోతేరు పంచాయతీ సిరిసగూడ గ్రామానికి చెందిన పాంగి అప్పన్న, హుకుంపేట గడుగుపల్లి గ్రామానికి చెందిన సునీల్ లను బుధవారం ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సియారి దొన్నుదొర పరామర్శించారు. కిడ్నీ సమస్యతో విశాఖ కేజీహెచ్ లో గిరిజనులు చికిత్స పొందుతున్నారు అన్న విషయాన్ని తెలుసుకున్న చైర్మన్ దొన్నుదొర స్వయంగా బాధితులను కలుసుకొని పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేజీహెచ్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షులు శెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షులు మజ్జి భీమరాజు, మాడగడ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రామచందర్ టి ఎన్ ఎస్ ఎఫ్ అరకు లోయ నియోజకవర్గ అధ్యక్షులు పెట్టెలి బాలుదొర పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి పర్వదినం గోడ పత్రికల ఆవిష్కరణ

**వి.ఆర్.పురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

మండల కేంద్రం రేఖపల్లి లోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం గోడపత్రికల పోస్టర్ ను శ్రీరామగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ పులి. సంతోష్ కుమార్, ఆలయ పాలక మండలి చైర్మన్ పెండ్ర.సుదర్శన్ రావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 29 సోమవారం సాయంత్రం 6 గంటలకు స్వామి వారి, అమ్మవార్ల తెప్పోత్సవం, 30వ తేదీ మంగళవారం ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వైభవంగా జరుగనున్నాయి. ఈ వేడుక పాలకమండలి వారు ఏర్పాట్లు చేస్తున్నారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్.ఐ మడకం.రామకృష్ణ, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు ఆనంద.శ్రీను, ఆ పార్టీ నాయకులు ముత్యాల చంద్రశేఖర్ రావు, ముటలాల సాయికృష్ణ, బాగల.ఆంజి, సిపిఎం నాయకులు పంకు.సత్తిబాబు, గండిపుడి.లక్ష్మణ్‌రావు, పొడియం.శ్రీరామూర్తి, బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల.రాంబాబు పాల్గొన్నారు.



## రూ.5.16 కోట్లు అటవీ ఫలసాయ కొనుగోలు లక్ష్యం: డి.యం. విజయలక్ష్మీ

**రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త**


రంపచోడవరం డివిజన్ ఐదు గిరిజన సహకార సొసైటీల పరిధిలో రూ. 5 కోట్ల 16 లక్షల 13 వేలు విలువైన అటవీ ఫలసాయ కొనుగోలు లక్ష్యంగా పూర్తి చేయాల్సి ఉందని రంపచోడవరం జి. సి. సి. డివిజనల్ మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. ఇప్పటి వరకూ రూ.1 కోటి 20 లక్షల కొనుగోలు జరిగిందన్నారు. రూ. 22.47 లక్షల విలువైన అటవీ ఫలసాయం కొనుగోలు లక్ష్యంను పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకూ రూ. 4.60 లక్షల అటవీ ఫలసాయం కొనుగోలు జరిగిందని మేనేజర్ గౌరమ్మ అన్నారు. డి.యం విజయలక్ష్మి ప్రభాతవార్తతో మాట్లాడుతూ రంపచోడవరం సొసైటీ రూ. 75.86 లక్షలు, అడ్డతీగల రూ. 45.13 లక్షలు, రాజవొమ్మంగి రూ. 22.47 లక్షలు, మారేడుమిల్లి రూ. 49.76 లక్షలు, కె. ఆర్. పురం రూ. 3 కోట్ల 25 లక్షల 93 వేలు ఫలసాయాన్ని కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. రూ. 1 కోటి 20 లక్షలు ఫలసాయం ఇప్పటివరకూ కొనుగోలు జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డి. యం. యం.విజయలక్ష్మి, మేనేజర్ గౌరమ్మ, అకౌంటెంట్ ధరే మాతయ్యమ్మ, జూనియర్ అసిస్టెంట్ ఎల్. ప్రమీలాదేవి, గోడౌన్ అసిస్టెంట్ ఆర్ శ్రీనివాసరావు, సేల్స్ మెన్లు కె.వి. రమణ, ఎల్ లక్ష్మీ, ఎల్. చిన్నయ్య, యం. సత్యవతి, సీత, రమణారెడ్డి, సత్యవేణి, మంగారావు, గంగ, డి. ఇ. ఓ. శ్రీహరి పాల్గొన్నారు.



## అంగన్వాడీ, పాఠశాలల్లో భోజన నాణ్యతపై రాజీ పడొద్దు..

**పాడేరు,డిసెంబర్24, ప్రభాతవార్త**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐ టి డి ఏ ప్రాజెక్టర్ అధికారి తిరుమణి శ్రీపూజ ఐటిడిఏ కార్యాలయం నుండి డీఎస్ఓ, డిఎం సివిల్ సప్లై, పిడి ఐసిడిఎస్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీలు, జీసీజీ మేనేజర్లు, సిడిపిఓస్ సంబంధిత అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇటీవల స్కూల్స్ అంగన్వాడి సెంటర్స్ లలో భోజనం నాణ్యతపై వస్తున్న ఫిర్యాదులపై ఆమే స్పందించారు. నాణ్యమైన ఆహారం విద్యార్థులకు, చిన్నారులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు తెలిపారు. భోజనం సరిగా లేదని ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీలు లేదా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఏం ఎల్ స్ పాయింట్ నుండి స్టాకు సరిగా ఇవ్వని డీలర్లకు షోకాస్ నోటీస్ ఇవ్వాలని, అలాంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో డి ఎం సివిల్ సప్లై మోహన్ బాబు, డీటీ ప్రశాంత్,జిల్లా విద్యాశాఖాధికారి, గిరిజన సంక్షేమ డిప్ డైరెక్టర్లు, గిరిజన కార్పొరేషన్ మేనేజర్లు,రంప, చింతూరు,ఏం ఇ ఓస్, ఏటి డబ్ల్యుఓస్, ఎంఈఓలు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సీడీపీఓలు, ఎంఎల్ఎస్ పాయింట్స్ ఇన్చార్జిలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కొత్తపాడేరు గ్రామంలో పేసా చట్టం గ్రామసభ విజయవంతం

**పాడేరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

పాడేరు పంచాయతీ, పాడేరు పేసా చట్టం గ్రామ సభ కొత్తపాడేరు గ్రామంలో పేసా చట్టం అధ్యక్షులు సల్ల రామకృష్ణ, కార్య దర్శి కిల్లు రాధాకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామ సభలో చర్చించిన అంశాలు గ్రామంలో నీటి సమస్య, గ్రామం లో భూమి సమస్య, వారసత్వ భూమి పట్టా కోసం చర్చించి, ప్రభుత్వ కార్యక్రమ లో ప్రజలు, భాగస్వామ్యం,ప్లాస్టిక్ వాడకం నిషేధంపై చర్చించి ముఖ్యంగా గ్రామంలో మద్యం, మదకద్రవ్యాలు నిషేధంపై గ్రామసభలో చర్చించి గ్రామంలో నిషేధనికి ప్రత్యేక చొరవ గ్రామస్తులు తీసుకుంటామని గ్రామ సభ ద్వారా తెలిజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ రమేష్,వార్డ్ మెంబర్స్ దుర్గపూజారి రంజిత్ కుమార్, దుర్గ శాంతి, సెక్రెటరీ వెంకట్ లక్ష్మి, సచివాలయం పోలీస్ సత్యవతి, డిజిటల్ అసిస్టెన్స్,సచివాలయం ఇంజనిర్ రంజిత్, గ్రామస్థులు కురుస రాజారావు,రమేష్ నాయుడు గ్రామ యువకులు గ్రామ మహిళాలు పాల్గొని గ్రామ సభ దిగ్విజేయంగా విజయవంతం చేసారు.



## పెసా చట్టం అమలుకు దేశవ్యాప్తంగా ఆదివాసులు ఏకం కావాలి

**- ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి**

**పాడేరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

పెసాచట్టం అమలులో అమలు కోసం దేశంలో ఆదివాసులంతా ఏకం కావాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి పిలుపునిచ్చింది. ఈ నెల 20వ తేదీ నుండి ఐదు రోజుల పాటు ఛత్తిష్ గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా కాహండి గొంది గ్రామంలో "కోయ భూంకాల్ క్రాంతి క్రాంతి సేన నిర్వహించిన పీసా దే 2025 దినోత్సవం సదస్సులో జాతీయ సమన్వయకర్త నెహ్రూ మడివి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర, స్టేట్ వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబులు పాల్గొన్నారు. ఈ దినోత్సవం సందర్భంగా మనం ఏమి గుర్తు చేసుకోవాలి? 1996లో ఆటోనమస్ డిస్ట్రిక్ట్స్ యాక్ట్ ద్వారా మన ఆదివాసీ ప్రజలకు ఇచ్చిన అధికారాలు వచ్చింది. గ్రామ సభలకు మాట్లాడే హక్కు, తమ భూమిజల (నీరు)వనరులను కాపాడే శక్తి ఉందని, కానీ, ఈ అధికారాలు మన చేతిలో ఉన్నాయా? లేక కాగితాల్లో మాత్రమే బంధిలై ఉన్నాయా? అన్న విషయం తీవ్రంగా ఆలోసించ్చాలన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలను బలోపేతం చేసి పీసా చట్టం అమలుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకోవాలని, దేశ భవిష్యత్తుకు పునాదులుగా ఉన్న యువతను ఈ ఉద్యమంలో చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భానుప్రతాప్ పూర్ ఎల్ ఏ సావిత్రి మండవి, బింద్ర నవరంగడ్ ఎం ఎల్ ఏ జనక్ రామ్ దుర్వ్, కాంకేర్ ఎల్ ఏ ఆశరాం నేతం తోపాటు ఆంధ్రా తెలంగాణ నుండి శివ రాజ్ కుమార్ వేట్ల, పార్ధసారధి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కరాటే పోటీల్లో రాజేంద్రపాలెం విద్యార్థినుల సత్తా..!

**కొయ్యూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త**

ఈనెల 21న సామర్లకోట డిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన నాలుగోవ ఓపెన్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన ముర్ల ఈశ్వరి, కిముడు నందిని, పొత్తూరు లోవదుర్గ, శోభ స్వప్న మాధురి, బోనంగి గీత ఉత్తమ సత్తా చాటి బంగారు పతకాలు సాధించారు. అలాగే జెర్సంగి నాగమణి, కొప్పుల భవాని, మఠం కారుణ్య సిల్వర్ పథకాలు సాధించారు. డి శంకర్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగిన ఈ కరాటే పోటీల విజేతలను శిక్షణ నిచ్చిన అకాడమీ జనరల్ సెక్రెటరీ మర్రి శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.



## వనకరాయిలో సంచార వైద్యశిబిరం

**రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త**

అమినాబాద్ పంచాయితీ వనకరాయి గ్రామంలో బుధవారం 104 సంచార వైద్య శిభిరాన్ని నిర్వహించారు. యం. ఎల్. హెచ్.పి. కుమారి 30 మంది రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. చలి తీవ్రత పెరుగుతున్న రీత్యా మంచు కురిసే సమయంలో బయటకు రావాల్సి వస్తే జాగ్రత్తలను పాటించాలని కుమారి ప్రజలకు అవగాహనను కల్పించారు. ఈకార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి. కుమారి, హెచ్. వి. నీలాద్రి లక్ష్మీ, ఏ. ఎన్. యం శేషారత్నం, ఆశ వర్కర్ ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు పాల్గొన్నారు.



## మొర్రిగూడలో పెసా మహోత్సవం


**డుంబ్రిగుడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



మండలంలోని పలు పంచాయతీ గ్రామాల్లో పెసా మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గసబ గ్రామ పంచాయతీ గ్రామాల్లో సిపిఎం సర్పంచ్ పాంగి సునీత ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లా డూతూ పెసా చట్టాన్ని మరింతగా బలోపేతం చేయాలనీ పిలుపునిచ్చారు.గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, వనరులు కాపాడాలని ఆమె కోరారు. గిరిజన భూములు అన్యాక్రాంతం కాకుండా బాద్యతగా వ్యవహరించాలనీ పైసా కమిటీ సూచించారు. చెప్పారు. షెడ్యూల్ ఏరియాలో ప్రాజెక్టులు నిర్మాణం చేయాలన్న,ఖనిజాలు తవ్వాలన్న పెసా అనుమతి, గ్రామసభ తప్పనిసరిగా ఉండాలని ఆమె చెప్పారు. చట్టవ్యతిరేక పనులు గంజాయి, నాటుసారా తయారీ, అమ్మకాలు నిషేదించాలనీ ఆమె సూచించారు. గ్రామ సమస్యలు పెసా గ్రామసభలో చర్చించి పరిష్కరించాలని కోరారు. 1/70భూ బదాలయింపు చట్టాన్ని మరింత పటిష్టం చేయడానికి మీ వంతు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గసబ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, పంచాయతీ సెక్రటరీ కె గురుమూర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర, పెసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పి కొత్తుపి క్రిష్ణ మూర్తి, పి ప్రదీప్, వి చంపాస్ కుమార్, రమేష్,సోమేశ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మాపురం గార్డెన్‌లో ఏడాదిగా మూలకు చేరిన టాయ్ ట్రైన్ నిరాశ చెందుతున్న పర్యాటకులు

**అరకు రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయలో ప్రముఖ సందర్శిత ప్రాంతంగా పేరు పొందిన పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో పర్యాటకుల ప్రశంసలు అందుకున్న టాయ్ ట్రైన్ గత ఏడాదిగా మూలకు చేరింది. ఉద్యాన వన కేంద్రంలో అందాలను తిలకించేందుకు 2002 లో అప్పటి పిఓ వెంకటరామిరెడ్డి ప్రత్యేకంగా ఆరు భోగిలతో కూడిన టాయ్ ట్రైన్ ను ఏర్పాటు చేశారు. అప్పటి నుండి 2024 వరకు పర్యాటకుల ప్రశంసలు, నీరాజనాలు అందుకున్న ట్రాయ్ ట్రైన్ గత ఏడాదిగా మూలకు చేరింది. దీంతో పద్మాపురం గార్డెన్ వీక్షణకు విచ్చేస్తున్న సందర్శకులు మూలన పడి ఉన్న టాయ్ ట్రైన్ ను చూసి అసంతృప్తి, నిరాశనం వ్యక్తం చేస్తున్నారు. గార్డెన్‌లో టాయ్ ట్రైన్ అందు బాటులో లేకపోవడం విచారకరమని, గార్డెన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్న అధికారులు, మూలకు చేరిన టాయ్ ట్రైన్లు మాత్రం ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. కాగా టాయ్ ట్రైన్ కారణంగా గతంలో సీజన్ సమయంలో నెలకి లక్ష నుండి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చేది. ప్రస్తుతం తాగి ట్రైన్ మూలకు చేరడంతో గార్డెన్ ఆదాయంకు గండి పడినట్లు అయ్యింది. ఇప్పటి కైనా అధికారులు స్పందించి మూలకు చేరిన టాయ్ ట్రైన్ ను అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 26న ప్రజా వేదిక. టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద్

**డుంబ్రిగుడ: డిసెంబర్ 24, ప్రభాతవార్త**

గిరిజన సమస్యల పరిష్కార వేదికగా నిలుస్తున్న ప్రజా వేదికను మండల కేంద్రం డుంబ్రిగుడలో ఈనెల 26న నిర్వహించనున్నామని టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద్ తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే ప్రజా వేదిక(గ్రీవెన్స్)కు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దొన్నుదొర హాజరవుతున్నారని చెప్పారు. ప్రజా వేదికలో సమ స్యలు విన్నవించేందుకు వచ్చే ప్రజానికం ఆధార్‌కార్డు నకలుతో హాజరు కావాలని ఆయన కోరారు.

## కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన సర్పంచ్

**రంపచోడవరం, ప్రభాతవార్త**



రంపచోడవరం మండలం వేములకొండ పంచాయితీ దెబ్బవలస గ్రామంలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన సర్పంచ్ పండు దొర. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ నరిపాపారావు పాల్గొని రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమరం పండు దొర మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు ఆరు లక్షల హెచ్చించి కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ మంజూరు చేసిన మూడు కోట్ల రూపాయలు గ్రావెల్, సిసి రోడ్లు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని తెలిపారు మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు.

## అక్షరమాలలో పీసా

**రంపచోడవరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



పంచాయతీ ఎక్స టన్షన్ టు షెడ్యూల్ ఏరియా యాక్ట్ (పీసా యాక్ట్) అమలు లోకి వచ్చి 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం ఐటిడిఏ పరిధిలోని బి. వెలమలకోట గ్రామానికి చెందిన ఉపాధిహామీ పథకం శ్రామికులు పీసా అక్షరమాలలో శుభాకాంక్షలు తెలిపారు. రంపచోడవరం డ్వామా, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ సారథ్యంలో జరిగిన ఈ పీసా అక్షరమాల కార్యక్రమానికి ఉపాధి శ్రామికుల నుంచి విశేష స్పందన రాగా 1996 సంవత్సరంలో ఏర్పడిన పీసా చట్టం ద్వారా ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో స్థానిక సుపరిపాలనకు, గిరిజన ప్రాంతం అభివృద్ధిపై స్వీయ నిర్ణయాలు తీసుకునే హక్కు ఆదివాసీలకు ఉంటుందని ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. అనంతరం ఉపాధిహామీ పథకం పనులు పరిశీలించి, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీ రామ్ జీ విధానాన్ని వివరించి గ్రామీణ శ్రామికులతో ముచ్చటించారు.

## విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు: ఎస్ఐ

**అరకులోయ, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

అరకులోయ మండల పరిధిలో ఉన్నటువంటి కానిస్టేబుల్, ఎస్ఐ మరియు డిఎస్సీ అభ్యర్థుల కోసం అరకులోయ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడుతున్నా యని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్ రావు తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అరకులోయ మండలంలోని విద్యార్థుల కొరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆసక్తి గల విద్యార్థులు ఆదివారం లోగా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన అభ్యర్థులకు సోమవారం ఒక పరీక్ష నిర్వహించబడుతుందని, ఆ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు, ప్రఖ్యాత కోచింగ్ సంస్థ కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్స్టిట్యూట్, వారితో ఒప్పందం కుదుర్చుకొని ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సబ్‌ఇన్స్పెక్టర్ గోపాలరావు కోరారు.